తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం

epaper.vaartha.com WWW.VAARTHA.COM : fb.com/vaartha Digital

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

14-12-2025 ఆదివారం సంపుటి: 31
సంచిక: 313 పేజీలు: 8+4 వెల: 8.00


## క్వాంటం వ్యాలీకి
# అడ్రస్ ఏపి



నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి కేంద్రంగా విశాఖ

అమరావతి, విశాఖతో అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధే లక్ష్యం

రైతుల సమస్యలు నేనే పరిష్కరిస్తా: సీఎం చంద్రబాబు

**విజయవాడ, డిసెంబరు 13, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో అమరావతి,విశాఖలతో పాటు అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు.ఏ రంగంలోనైనా ఏపీనే ముందంజన ఉంచుతామన్నారు.రాజధాని పరిధిలో నిర్మాణాల పూర్తికి సమయాన్ని నిర్ధేశించుకుని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సీఆర్డీఏ పనులు పనుల పురోగతిపై ఆయన అధికారిక అప్డేట్ నివేదికలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సంబంధిత నివేదికలపై అధికారులకు పలు సూచనలు చేస్తూ మార్గదర్శనం చేశారు. సీఎంఓ కార్యాలయం ద్వారా అందిన సమాచారాన్ని అనుసరించి రాజధాని నిర్మాణ పనులు ప్రారంభించిన చోట కన్స్ట్రక్షన్ కోసం మౌలిక సదుపాయాల కల్పన, ఇతర అంశాలపై సీఎం తెలుసుకున్నారు. పనులకు ఎలాంటి ఇబ్బంది కలగని విధంగా నిర్మాణాల వద్ద మౌలిక సదుపాయాలను కల్పించామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాల కారణంగా నిర్మాణ పనులకు ఏమైనా ఇబ్బందులు వచ్చినా వర్షాకాలం పూర్తి

>>2



2లో

## హైదరాబాద్‌లో మెస్సీ హోరు

ఫైబర్‌నెట్ వ్యవహారం

## సిఎం చంద్రబాబుపై సిఐడి కేసు కొట్టివేత

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** వైసీపీ అధికారంలో ఉండగా ఫైబర్‌నెట్ కార్పొరేషన్‌లో అవినీతి జరిగిందంటూ అప్పటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడుపై నమోదు చేసిన సీఐడీ కేసును విజయవాడ ఏసీబీ కోర్టు కొట్టివేసింది. ఈ కేసులో ఆయనతోపాటు మిగిలిన నిందితులకు క్లీన్‌చిట్ ఇచ్చింది. 2014-19 నడుమ ఫైబర్‌నెట్ కార్పొరేషన్‌లో నిబంధనలను ఉల్లంఘించి వివిధ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు టెండర్లను కట్టబెట్టారని, దానివల్ల కార్పొరేషన్‌కు రూ.114 కోట్ల వరకు ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లిందని అప్పటి ఎండీ మధుసూదన్‌రెడ్డి ఫిర్యాదుతో సీఐడీ కేసు నమోదు చేసింది. నాటి ఫైబర్‌నెట్ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి హరికృష్ణ, ఎండీ కె.సాంబశివరావు, టెర్రాసాఫ్ట్ డైరెక్టర్ తుమ్మల గోపాలకృష్ణ, చంద్ర బాబు (ఏ25), ముంబై, ఢిల్లీకి చెందిన

>>2









శనివారం కడప యరముక్కపల్లి కూడలిలో వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

# కడపలో వాజ్‌పేయి విగ్రహావిష్కరణ

## పాల్గొన్న కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ రాష్ట్రమంత్రులు సత్యకుమార్, సవిత

**కడప కార్పొరేషన్, డిసెంబరు 13 ప్రభాతవార్త:** మాజీ ప్రధాని, భారతరత్న వాజపేయి హయాంలో వచ్చిన స్వర్ణ చతుర్భుజి హైవే ప్రాజెక్టు దేశం దశదిశ మార్చిందని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రులు సత్యకుమార్, సవిత, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిన్.మాధవ్‌లు గుర్తుచేశారు. వాజపేయి స్ఫూర్తిని యువతలో నింపేలా అటల్ సందేశ్ మోదీ సుపరిపాలన యాత్ర తలపెట్టిన భాజపా కార్యవవర్గం తలపెట్టిందన్నారు. వాజపేయి శత జయంతి సందర్భంగా ఈ నెల 11నుంచి 25 వరకు అటల్ సందేశ్ మోదీ సుపరిపాలన యాత్రలో భాగంగా కడప యరముక్కపల్లి కూడలిలో బిజెపి, టిడిపి, జనసేన మూడు పార్టీల నేతలూ కలిసి భారతరత్న వాజపేయి విగ్రహం ఆవిష్కరణ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు మాట్లాడారు. దేశంలో సుపరిపాలనకు వాజపేయి నాంది పలికారని, ఆయన తీసుకొచ్చిన పాలసీలు దేశాభివృద్ధికి మంచి పునాది వేశాయని గుర్తుచేశారు. అజాత శత్రువు, ప్రతి భారతీయుడు గర్వపడే నాయకత్వాన్ని దేశానికి ఇచ్చారని కొనియాడారు. ఒక సాధారణ కుటుంబలో జన్మించిన ఆయన స్వశక్తతో పదిగి దేశానికి నాయకత్వం వహించారన్నారు. 9సార్లు లోక్‌సభకు, రెండుసార్లు రాజ్యసభకు ఎన్నికయ్యారంటేనే ఆయన గొప్పతనం తెలుస్తోం దన్నారు. పద్దెనిమిదేళ్ల వయసలో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారని, 1998లో పోఖ్రాన్ 2 అణు పరీక్షలు జరిపి భారతదేశ శక్తి చాటారన్నారు. కార్గిల్ యుద్ధంలో శత్రువులకు తిరుగులేని సమా ధానం ఇచ్చారని గుర్తు చేశారు. నాడు అణు పరీక్షలైనా, నేడు సింధూర్ అయినా, నాడు చతుర్భుజి అయినా నేడు సాగరమాల అయినా అవి వస్డీయే పాలనలో విజయవంతమైన కార్యక్రమాలని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా దేశాన్ని 2047నాటిక నంబర్ వన్ చేసేందుకు పని చేస్తున్నారన్నారు. యువతరానికి మోదీ స్ఫూర్తిని స్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఆదినారాయణ రెడ్డి, మాధవి రెడ్డి, వరదల్ రెడ్డి, కృష్ణ చైతన్య రెడ్డి, ఎమ్మెల్సీ బీటెక్ రవి, బిజెపి జిల్లా అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి, టిడిపి నాయకులు శ్రీనివాసులు రెడ్డి, రితేష్ రెడ్డి, హరి ప్రసాద్, బిజెపి నాయకులు శశిభూషణ్ రెడ్డి, బాలకృష్ణ యాదవ్, నాగోతు రమేష్ నాయుడు, వేణు వర్ధన్ రెడ్డి, దయాకర్ రెడ్డి, ప్రవీణ్ నాయుడు, చలపతి, బొమ్మన విజయ్, భాను ప్రకాష్, మనసుల సురేష్, లక్ష్మీ నారా యణ రెడ్డి, దేవానంద్, సతీష్ చంద్ర, జనసేన నేత సుంకర శ్రీనివాస్, కూటమి నేతలు బిజెపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఎం చంద్రబాబుపై సిఐడి కేసు కొట్టివేత

>> సాఫ్ట్‌వేర్ కంపెనీలు, వాటి ఉన్నతాధి కారులను నిందితుల జాబితాలో చేర్చారు. మొత్తం 99 మందిని సాక్షులుగా పేర్కొన్నారు. కేసులో దర్యాప్తు పూర్తయినట్లు కొద్దిరోజుల క్రితం సీఐడీ అధికారులు విజయవాడ ఏసీబీ కోర్టుకు నివేదిక ఇచ్చారు. ఖజానాకు ఎలాంటి నష్టమూ వాటిల్లలేదని కేసును ఉపసంహరిం చుకుంటున్నట్లు అప్పటి ఎండీ మధుసూదన్‌రెడ్డి గత నెల 24న కోర్టులో అఫిడవిట్ దాఖలుచేశారు. ఇందుకు అభ్యంతరం లేదని ప్రస్తుత ఎండీ గీతాంజలి శర్మ కూడా అఫిడవిట్ ఇచ్చారు. కోర్టు తీర్పు వెలువడుతుందనే సమయానికి ఆ కార్పొరేషన్ మాజీ చైర్మన్, వైసీపీ నేత గౌతంరెడ్డి రంగప్రవేశం చేశారు. తీర్పు ఇచ్చే ముందు తన వాదనలను వినాలని ప్రొటెస్ట్ పిటిషన్ దాఖలు చేశారు. దీనికి విచార ణార్హత లేదంటూ న్యాయాధికారి పి.భాస్కరరావు పిటిషన్‌ను గురువారం కొట్టివేశారు. ఆ క్రమంలోనే ఫైబర్ నెట్ కేసును కూడా కొట్టి వేస్తూ తీర్పు వెలువరించారు. రాజకీయ కుట్రతోనే ఫైబర్‌నెట్ కేసులో చంద్రబాబుపై దర్యాప్తు చేపట్టిన సీబీఐ అభియోగాలను నిరూపించలేకపోయింది. అక్రమాలు జరిగలేదని స్పష్టం చేసింది. ఆయనపై అవినీతి ముద్ర వేసి గత ఎన్నికల్లో లబ్ధి పొందాలన్న రాజకీయ కుట్రతోనే ఈ కేసు పెట్టారని తేలిపోయింది.



పుస్తక ప్రదర్శనకు సంబంధించిన వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

# జనవరి 2 నుండి విజయవాడలో పుస్తకాల పండుగ

**విజయవాడ, డిసెంబరు 13, ప్రభాతవార్త:** జనవరి 2నుండి 12వరకు విజయవాడ ఇంధిరాగాంధి స్టేడి యంలో జరిగే పుస్తకాల పండుగలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజయవాడ బుక్‌ఫెస్టివల్‌సొసైటీ అధ్యక్షుడు టి. మనోహర్ నాయుడు కోరారు. శనివారం విజయవాడలో మీడి యాతో మాట్లాడుతూ 36వ పుస్తక ప్రాంగణానికి వడ్లమూడి విమలాదేవి పేరు, ప్రధాన వేదికకు డా బివి పట్టాభిరాం పేరు, విద్యార్థుల కార్యక్రమాల వేదికకు జయంత్ వాగ్లేకర్ పేరు పెడుతున్నామన్నారు. 2వ తేదీ సాయంత్రం 5 గంటలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లను ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తున్నామని, 5వ తేదీ సిద్దార్ధ కాలేజ్ నుండి పుస్తకమ హోత్సవంవరకు పాదయాత్ర నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి కె లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు జె ప్రసాద్, సహాయ కార్యదర్శి ఎబిఎస్ సాయిరాం, ట్రెజరర్ కె రవి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# 21న రాష్ట్రమంతా పల్స్ పోలియో

## మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 21న పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకమార్ యాదవ్ నేడొక ప్రకటనలో తెలిపారు. 5 ఏళ్లలోపు పిల్లల్లందరికీ పోలియో చుక్కల్ని తప్పకుండా వేయించాలని, కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని రాష్ట్రాల్లో నిర్వహిస్తారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 54,07,663 మంది 5ఏళ్ల లోపు పిల్లలకు 38,267 బూత్ లలో పోలియో చుక్కలు వేసేందుకు ఇప్పటికే జిల్లాలకు 61,26,120 డోస్‌లను రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు పంపించారని తెలిపారు. డిసెంబరు 21 పోలియో దినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా బూత్ స్థాయిలో పిల్లలకు పోలియో చుక్కల్ని వేస్తారని, ఆరోజు పలు కారణాలవల్ల పోలియో చుక్కలు వేసుకోలేకపోయిన పిల్లలకు తిరిగి ఈనెల 22, 23 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి 76,534 బృందాలు పరిశీలిస్తాయని మంత్రి పేర్కొన్నారు. 1704 మెడికల్ అధికారులు, 39,494 ఇతరులు (ఫార్మసిస్టులు, నర్సింగ్ విద్యార్థులు, ఇతర సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు), 4206 మంది పర్యవేక్షకులు నేషనల్ ఇమ్యునైజేషన్ డే కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఏర్పాట్ల గురించి ఆయా జిల్లాల కలెక్టర్లకు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ లేఖలు రాశారని మంత్రి పేర్కొన్నారు.

# క్వాంటం వ్యాలీకి అడ్రస్ ఎపి

>> అయిన తర్వాత పూర్తిస్థాయిలో పనులు పరుగులు పెట్టించాలి. ఆర్థిక పరమైన ఇబ్బందులు లేవు. ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని ఆర్థిక శాఖకు కూడా చెబుతాను." అని ముఖ్యమంత్రి చెప్పారు. రాజధాని అభివృద్ధి యాత్ర ఆరంభమైందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విభజన తర్వాత రాజధాని లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. రాజధాని ఎక్కడ పెట్టాలనే అంశాన్ని కూడా చెప్పకుండా విభజన చేశారు. రాజధాని కోసం జాగా కూడా లేని పరిస్థితుల్లో రాష్ట్ర విభజన చేశారు. రాజధాని విషయంలో నాటి యూపీఏ ప్రభుత్వం లేనిపోని పంచాయితీ పెట్టింది. రాష్ట్రం మధ్యలో రాజధాని పెడితే అందరికీ బాగుంటుందని అమరావతిలో ఏర్పాటు చేశాం. రాజధాని నిర్మాణానికి భూమి కావాలి అన్నారు.ప్రణాళికలకు అనుగుణంగా రాజధాని నిర్మించగలరా అని అనుమానపడ్డారు. రెండవ విడుత ల్యాండ్ పూలింగ్‌కు రైతుల అండగా నిలిచారు.ఇప్పుడు ఆ పనిలో ఉన్నామన్నారు.రైతులు స్వచ్ఛంధంగా తమ సమ్మతి పత్రాలు అందిస్తున్నారు.సైబరాబాద్ నిర్మించిన అనుభవంతో అమరావతి నిర్మాణం ప్రారంభించాం. భూమి కోసం ఎదురుచూస్తున్న సమయంలో అమరావతి రైతులు నాకు దారి చూపారు. రాజధాని నిర్మాణానికి భూ సమీకరణ అనే కొత్త విధానాన్ని తెచ్చాం. సమీకరణ విధానాన్ని విజయవంతం చేసిన చరిత్ర అమరావతి రైతులదే. ప్రపంచంలో ఎక్కడా ల్యాండ్ పూలింగ్ విధానం లేదు...మనమే ఈ విధానాన్ని తెచ్చాం... సక్సెస్ చేశాం. అమరావతి పనుల రీస్టార్ట్ తర్వాత మొదటిగా సీఆర్డీఏ బిల్డింగ్ ప్రారంభమైంది.. నాకు సంతోషంగా ఉంది. సీఆర్డీఏ భవన ప్రారంభం రాజధాని అభివృద్ధి యాత్రకు ఆరంభం."అని ముఖ్యమంత్రి వివరించారు."రాజధాని కోసం అమరావతి మహిళా రైతులు రోడ్డెక్కి పోరాడారు...గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేశారు. రైతుల ఉద్యమానికి మద్ధతుగా నేను కూడా జోలె పట్టాను...ఉద్యమానికి అండగా నిలిచాను. కష్టాలు మరిచిపోవద్దు... రైతులు చేసిన త్యాగాల ఫలితాలను రైతులే అనుభవించాలి.. నేను దానికి పూర్తిగా కట్టుబడి ఉన్నాను. ఫేజ్1లో ల్యాండ్ పూలింగ్ కింద భూములిచ్చారు. భూములిచ్చినందుకు గత పాలకులు మిమ్మల్ని నానా హింసలు పెట్టారు. రాజధాని ఎడారి అన్నారు.అమరవాతినివేశ్యల రాజధాని అన్నారు. ఎంతో అపహాస్యం చేశారు. రైతులకు రెట్టింపు గౌరవం దక్కేలా... రెట్టింపు ఫలాలు అనుభవించేలా చేస్తాం. అమరావతి ఓ మునిసిపాలిటీగా మిగిలిపోకూడదంటే అందుకు తగ్గ మౌలిక సదుపాయాలు అవసరం. అమరావతి పరిపాలనకు కేంద్ర బిందువుగా ఉంటుంది. రైతులు వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంటే అనుకున్న లక్ష్యాలు సాధిస్తారు. ఇంటికో పారిశ్రామికవేత్త విధానం అమరావతి నుంచే ప్రారంభం కావాలి. అమరావతి అభివృద్ధికి ఆటంకాలు లేవు. అమరావతిని క్వాంటం వ్యాలీ చేస్తున్నాం...

**ఎకనమిక్ రీజియన్ కింద విశాఖను అభివృద్ధి చేస్తున్నాం:** ఒకప్పుడు ఐటీ.. ఇప్పుడు క్వాంటం, డేటా సెంటర్, ఏఐ వంటి టెక్నో రంగాలదే హవా. అమరావతి రైతుల అభివృద్ధికి అండగా ఉంటాం... చేయూతనిస్తాం. రాజధాని అమరావతి పునాదులు చాలా బలంగా ఉన్నాయి. పవన్ కళ్యాణ్, బీజేపీలతో కలిసి ముందుకెళ్తున్నాం. విశాఖ కూడా అద్భుతంగా అభివృద్ధి అవుతోంది. దేశానికి వచ్చిన అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి విశాఖకు వస్తోంది. నా ఆలోచన ఎప్పుడూ ప్రజల కోసమే... వారి భవిష్యత్ కోసమ్మే అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. నెట్ జీరో కాన్సెప్ట్ తీసుకొచ్చి విశాఖను కాలుష్యరహిత నగరంగా తీర్చిదిద్దుతాం. ఇటీవల విశాఖ పెట్టుబడుల సదస్సులో 613 ఎంవోయూలు జరిగాయి. ఏడాదిలో ఇన్ని సంస్థలు పెట్టుబడులకు వచ్చాయంటే గేమ్ ఛేంజర్‌గా మారింది. ఇవన్నీ పూర్తయితే 23 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. నాలెడ్జ్ ఎకానమీకి విశాఖ చిరునామాగా తయారవుతుంది. అమెరికాకు సిలికాన్ వ్యాలీ ఉంది, భారత్‌కు క్వాంటం వ్యాలీ ప్రారంభమైంది. క్వాంటం వ్యాలీకి చిరునామాగా ఆంధ్రప్రదేశ్ కాబోతోంది. ప్రశాంతమైన, అందమైన ప్రాంతం విశాఖ. నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి కేంద్రంగా విశాఖ మారబోతోంది. త్వరలోనే విశాఖలో మెట్రో వస్తుంది. టెక్ తమ్మిన, నాన్‌రెల్ టెక్నాలజీస్, ఏసీఎన్ ఇన్ఫోటెక్‌కు భూమిపూజ చేసుకున్నాం. ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్, ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్‌కు శంకుస్థాపన చేసుకున్నాం. మదర్సన్ టెక్నాలజీ, క్వార్ట్జ్ టెక్నోసాఫ్ట్ సంస్థలకు భూమిపూజ చేసుకున్నామన్నారు.

# మాట నిలుపుకున్న డిసిఎం పవన్

## ఉపముఖ్యమంత్రికి దీపిక కృతజ్ఞతలు

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** అడిగిన వెంటనే తమ ఊరికి రహదారి మంజూరు చేసిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు భారత మహిళా అంధుల క్రికెట్ జట్టు కెప్టెన్ దీపిక కృతజ్ఞతలు తెలిపారు. అంధుల క్రికెట్ జట్టు ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ని కలిశారు. ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారతమహిళల అంధుల క్రికెట్ జట్టును డిసెంబర్ 12వ తేదీ ఉదయం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభినందిం చారు. ఈ సందర్భంగా శ్రీసత్యసాయి జిల్లా అమరాపురం మండలంలోని మారుమూల గ్రామం తంబాళ హట్టికిచెందిన జట్టు కెప్టెన్ దీపిక తన గ్రామం రోడ్ల పరిస్థితి వివరించి, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పవన్ కళ్యాణ్‌కు తెలిపారు. గ్రామానికి రోడ్డు వేయాలని వినతి చేశారు. అయితే, తాను వెంటనే చర్యలు తీసుకుంటానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దీపిక తమ గ్రామానికి రోడ్డు లేదని మట్టిరోడ్డే దిక్కని, రహదారి సౌకర్యం కల్పించాలని కోరారు. సరైన రోడ్డు లేని కారణంగా సత్యసాయి జిల్లాలోని తమ తాండా వాసులు పడుతున్న ఇబ్బందుల్ని దీపిక పవన్ దృష్టికి తెచ్చారు. స్పందించిన పవన్‌కల్యాణ్ రోడ్డు



డిసిఎం పవన్, అంధుల క్రికెటర్ దీపిక

వేయిస్తానని హామీ ఇచ్చారు. ఉప ముఖ్యమంత్రి ఆదేశాలతో సత్యసాయి జిల్లా అధికారులు దీపిక స్వగ్రామమైన మడకశిర నియోజకవర్గంలోని అమరాపురం మండలం హేమవతి పంచాయతీ పరిధిలోని తంబాల హట్టి తండా రోడ్డును పరిశీలించారు. హేమావతి నుంచి తంబలహెట్టి వరకూ రోడ్డు నిర్మాణానికి రూ.3.2 కోట్లు, గున్నేహళ్లి నుంచి తంబలహెట్టి వరకూ 5కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.3కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారు. తర్వాత కలెక్టర్ శుక్రవారం సాయంత్రానికల్లాపరిపాలనాపరమైన ఆదేశాలు జారీ చేశారు. పవన్‌కల్యాణ్ సత్వర స్పందనపై దీపిక సంతోషం వ్యక్తం అంధుల క్రికెట్ జట్టు కెప్టెన్ దీపిక ఓ వీడియో విడుదల చేశారు.

# 70 అడుగుల మెస్సీ విగ్రహం ఆవిష్కరణ

**కోల్‌కత్తా, డిసెంబరు 13:** ప్రపంచ దిగ్గజ ఆటగాడు లియోనెల్ మెస్సీ 70 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని కోల్‌కత్తా సాల్ట్‌లేక్ స్టేడియంవద్ద ఆవిష్కరించారు. భారీ భద్రత కారణంగా విగ్రహాన్ని మెస్సీ వర్చువల్‌గా ప్రారంభించారు. అర్జెంటీనా ఫుట్‌బాల్ స్టార్ ప్లేయర్ భారత్ చేరుకున్నారు. శనివారం తెల్లవారుజామున పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో ల్యాండ్ అయ్యారు. గోట్ ఇండియా టూరులో భాగంగా మెస్సి భారత్‌కు వచ్చాడు. కోల్‌కతా ఎయిర్‌పోర్టులో స్టార్ ప్లేయర్‌కి ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా సాల్ట్ లేక్ స్టేడియంలో ఏర్పాటు చేసిన70 అడుగుల ఎత్తైన తన విగ్రహాన్ని మెస్సీ ప్రారంభించారు. బాలీవుడ్ స్టార్ షారుఖ్ ఖాన్, పశ్చిమబెంగాల్ మంత్రి సుజిత్ బోస్‌తో కలిసి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షారుఖ్ తనయుడు అబ్రామ్ కూడా పాల్గొన్నాడు. ఈ



పర్యటనలో భాగంగా దాదాపు 72 గంటల పాటు మెస్సి ఇండియాలోనే గడపనున్నారు. కోల్‌కతాతో పాటు హైదరాబాద్, ముంబై, ఢిల్లీల్లోనూ మెస్సి టూర్ చేయనున్నాడు. సోమవారం రోజు ప్రధాని నరేంద్ర మోదీని అర్జెంటీనా ప్లేయర్ మెస్సి కలవనున్నారు.

# చింతూరు- మారేడుమిల్లి ఘాట్ రోడ్డుపై ప్రభుత్వం ఆంక్షలు

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** చింతూరు టూ మారేడుమిల్లి ఘాట్ రోడ్డు ప్రయాణంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు విధించింది. రాత్రి వేళ ఘాట్ రోడ్డుపై ప్రయాణం చేయకుండా ఆంక్షల ఉత్తర్వులు జారీ చేశారు చింతూరు ఐటీడీఏపీవో శుభం నోక్‌వాల్. భద్రాచలం నుంచి రాత్రి వేళ ఆంధ్రప్రదేశ్ వెళ్లే వాహనదారులకు ఆంక్షలపై ప్రభుత్వం ఈ విజ్ఞప్తి చేసింది. ప్రజా భద్రత కోసం ఆంక్షలు శనివారం నుంచి అమల్లోకి రానున్నాయని ఏపీ ప్రభుత్వం తెలిపింది. అల్లూరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం నేపథ్యలో ప్రభుత్వం ఈ ఆంక్షలు విధించింది. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ఈ ప్రయాణంపై ఆంక్షలు ఉండనున్నాయి. వాహనదారులు ఈ విషయాన్ని గమనించాలని ఏపీ సర్కార్ సూచించింది. కాగా, అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసి పాకలు ఘాట్ రోడ్‌లో నిన్న(శుక్రవారం) తెల్లవారు జామున బస్సు ప్రమాదం జరిగిందిజఈ ప్రమాదంలో 10 మంది మృతిచెందగా, 20మందికి తీవ్ర గాయాలయ్యాయి.

# విద్యతోపాటు విలువలూ ముఖ్యమే

## మంగళగిరి డాన్‌బోస్కో ఉన్నత పాఠశాల స్వర్ణోత్సవంలో మంత్రి లోకేష్

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్త ప్రతినిధి:** జీవితంలో విద్య కంటే విలువలు ఎంతో ముఖ్యమని, వాటిని విద్యార్థులు ఆచరించాలని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఎర్రపాలెం గ్రామంలో ఉన్న డాన్ బాస్కో పాఠశాల స్వర్ణోత్సవాలకు ఆయన హాజరయ్యారు. పాఠశాలను స్థాపించి 50 ఏళ్ల పూర్తయిన సందర్భంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. నూతనంగా ఏర్పాటు చేసిన సైన్స్ ప్రయోగ శాలను ప్రారంభించారు. డాన్ బాస్కో పాఠశాల వ్యవస్థాపక ఛైర్మన్ చిన్నప్ప విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం లోకేశ్ మాట్లాడుతూ, తాను ఈ స్థాయిలో ఉండటానికి ఉపాధ్యాయురాలు మంజుల, అధ్యాపకులు, మంత్రి నారాయణ, ప్రొఫెసర్ రాజిరెడ్డి కారణమన్నారు. విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నా తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను ఎప్పటికీ మరువకూడదని సూచించారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన ఫాదర్లను సత్కరించారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలల్లో విద్యార్థులకు నైపుణ్యాన్ని పెంపొందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులోభాగంగా ఒకటి నుంచి



పదో తరగతి చదివే విద్యార్థులకు 202627 విద్యా సంవత్సరంలో కిట్లను పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. రూ. 830.04 కోట్ల నిధుల విడుదలకు ప్రభుత్వం అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సర్వేపల్లి రాధా కృష్ణన్ విద్యార్థి మిత్ర పేరిట రాష్ట్ర ప్రభుత్వం కిట్లను పంపిణీ చేస్తోంది. నోట్ బుక్‌లు, బెల్ట్, షూలు, బ్యాగ్, డిక్షనరీలు, పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్‌లు, 3 జతల యూనిఫాం క్లాత్‌లను ఇవ్వనుంది. కిట్ల సేకరణ, పంపిణీ కోసం రూ. 157.20 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం ఇవ్వనుంది. టెండర్ల ప్రక్రియ ద్వారా కిట్ల సరఫరా, పంపిణీ దారులను నిర్ణయించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రకాశం జిల్లా కొండపి మండలం జార్లపాలెం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో బయాలజీ స్కూల్ అసిస్టెంట్, ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్న మంచికంటి వెంకటేష్‌ను మంత్రి లోకేశ్ అభినందించారు.

ఆ మాస్టారు పిల్లల వికాసానికి బడినే కేంద్రంగా చేసుకొని అమలు చేస్తున్న బోధనా పద్ధతి స్ఫూర్తిదాయకమన్నారు. పాఠశాల విరామ సమయంలో విద్యార్థులతో పుస్తకాలు చదివించడం, తెలుగులో కథలు, కవితలు, వ్యాసాలు రాయించేలా తీర్చిదిద్దడం ప్రశంసనీయమని తెలిపారు. సెలవు రోజుల్లో విద్యార్థులను సమీప ప్రాంతాలలో విజ్ఞాన యాత్రలకు తీసుకెళ్తూ ప్రకృతి, పర్యావరణం, చరిత్రపై అవగాహన కల్పించడం విద్యా వికాసానికి ఎంతో దోహదం చేస్తుందన్నారు. విద్యాలయాల్లో గ్రంథాలయాల ఆవశ్యకత వివరిస్తూ సెలవు రోజుల్లో మంచికంటి మాస్టారు చేపట్టిన ప్రచారం చాలా మంచి కార్యక్రమమని మంత్రి అభినందించారు.

## వారం - వర్జ్యం

14-12-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం
దశమి సా.6.52
హస్త ఉ.8.18, జ్యేష్ఠ కార్తె
వర్జ్యం : సా.5.15-రా.7.09
దు.సా.4.04-4.49
శుభసమయం : ఉ.6.30-7.15
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:** సంతానము మీ అభిప్రాయము లలో ఏకీభవించడం మానసిక ప్రశాంతతను కలిగిస్తుంది.వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**వృషభం:**టెండర్స్ అతి కష్టము మీద మీకు అనుకూలముగా వస్తాయి. వివాదాస్పద వ్యవహారములు పరిష్కారమౌతాయి.

**మిథునం:**పెట్టుబడి పెట్టిన వారికి ఏకకాలంలో భాగములను ఇవ్వవలసి వస్తుంది. ప్రయాణాలు లభిస్తాయి.

**కర్కాటకం :**వ్యాపారములో అధునాతన సాంప్రదాయములను, సంస్కరణలము ప్రవేశపెడతారు. మిత్రుల కలయిక.

**సింహం:** అనేక నూతన కార్యక్రమములకు శ్రీకారం చుడతారు. ఆర్థికాభివృద్ధిని సాధిస్తారు.వస్తువులను కొనుగోలుచేస్తారు.

**కన్య :**సకుటుంబ సమేతముగా విహార యాత్రలు చేస్తారు. సంఘసేవా కార్య క్రమాలలో పాల్గొంటారు.మిత్రుల కలయిక.

**తుల :** ఆరోగ్యమును గురించి వైద్యుని సంప్రదించవలసి వస్తుంది. బదిలీకి చేసే ప్రయత్నములు ఫలిస్తాయి. వస్త్రలాభం.

**వృశ్చికం:** మీరు చేయని పొరపాటుకు మిమ్ములను దోషులుగా నిర్ణయించే విషయములో తగు జాగ్రత్తలను పాటించండి.

**ధనుస్సు:** ఆధాత్మిక కార్యక్రమములకు, శుభకార్యములకు, ధనమును బాగా ఖర్చుచేస్తారు. వస్తు కొనుగోలు.

**మకరం:**నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. నూతన భాషలను అభ్యసించే ప్రయత్నాలు చేస్తారు. బంధువుల కలయిక.

**కుంభం:** వృత్తియందు బాధ్యతలు పెరగుటంలో సమయమునకు విశ్రాంతిని తీసు కోలేరు. చర్చాగోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు.

**మీనం :** వ్యాపారములో చేసిన మార్పులు, ప్రచారము సత్ఫలితములనిస్తాయి. వాహన యోగం. స్వల్ప ధనలాభం పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



శనివారం ఉప్పల్ స్టేడియంలో ఫుట్‌బాల్ ఆడుతున్న తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, మెస్సీతో రాహుల్ తదితరులు

# హైదరాబాద్‌లో మెస్సీ హోరు

## మెస్సీ జట్టుపై తెలంగాణ సిఎం రేవంత్ జట్టు విజయం

## మ్యాచ్‌ను తిలకించిన రాహుల్ గాంధీ

## అసంఖ్యాకంగా హాజరైన అభిమానులతో ఉర్రూతలూగిన ఉప్పల్ స్టేడియం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్13:** కోట్లాది అభిమానులను సొంతం చేసుకున్న ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సికి హైదరాబాద్‌లో ఘనస్వాగతం లభించింది. హైదరాబాద్ రావడంతో అభిమానులు ఉర్రూతలూగారు. అర్జెంటీనా దిగ్గజాన్ని ప్రత్యక్షంగా చూసేందుకు ఉప్పల్ స్టేడియానికి అభిమానులు భారీగా తరలివచ్చారు. మెస్సి మెస్సి అనే నినాదాలతో ఉప్పల్ మైదానం మారుమోగింది. సాయంత్రం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న మెస్సి బృందానికి ఘనస్వాగతం లభించింది. క్రీడాభిమానులు పలువురు కాంగ్రెస్ నేతలు అయనకు అడుగడున స్వాగతం పలికారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాభిమానులు బ్యానర్లు పట్టుకొని ఫుట్ బాల్ దిగ్గజానికి స్వాగతం పలికారు.శంషాబాద్ విమానాశ్రయం నుంచి నేరుగా మెస్సి బృందం ఫలక్‌నుమా ప్యాలెస్‌కు వెళ్లింది. అక్కడ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మెస్సికి స్వాగతం పలికారు. అనంతరం ఫలక్‌నుమా ప్యాలెస్‌లో 100 మందితో ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో మెస్సి పాల్గొన్నారు. ఇందుకు ఒక్కొక్కరు పది లక్షల వెచ్చించి మెస్సి అభిమానులు టికెట్లు బుక్ చేసుకున్నారు. అనంతరం ఫలక్‌నుమా ప్యాలెస్ నుంచి మెస్సి ఉప్పల్ స్టేడియానికి చేరుకున్నారు. తొలుత 30 మంది చిన్నారులకు మెస్సి ఫుట్‌బాల్‌ట్రైనింగ్ ఇచ్చారు. అనంతరం అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి గోట్ టూర్ ఆఫ్ ఇండియా కొనసాగింది. గోట్ కప్ పేరుతో ఉప్పల్ స్టేడియంలో ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ మ్యాచ్ జరిగింది. ఈ సందర్భంగా మెస్సి, సీఎం రేవంత్ రెడ్డి జట్ల మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగింది. సింగరేణి ఆర్ఆర్ టీమ్ తరఫున మైదానంలో దిగిన రేవంత్ రెడ్డి గోల్ కొట్టారు. మెస్సి రెండో గోల్స్ రాబట్టారు. మెస్సీ జట్టుపై 3-0 గోల్స్‌తో సింగరేణి ఆర్ఆర్ జట్టు విజయం సాధించింది. సింగరేణి ఆర్ఆర్ జట్టు తరఫున సీఎం రేవంత్‌రెడ్డి ఆడారు. విన్నర్, రన్నరప్ జట్ల సభ్యులకు మెస్సీ, రేవంత్‌రెడ్డి ట్రోఫీలు అందించారు. అనంతరం మెస్సి మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి వచ్చి తెలుగు ప్రజలను కలవడం సంతోషంగా ఉంది, తెలుగు ప్రజలు చూపించిన అభిమానం నాకు ఎంతో శక్తిని ఇచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు అని పేర్కొన్నారు.ఫ్రెండ్లీ మ్యాచ్ ప్రారంభానికి ముందు ఇరు జట్లతో కలిసి మెస్సి, రేవంత్ ఫొటోలు దిగారు. గ్యాలరీలో ఉన్న అభిమానులకు మెస్సి ఫుట్‌బాల్ కిక్ చేసి గిఫ్ట్‌గా ఇచ్చారు. రాహుల్ గాంధీతో పాటు ప్రియాంకగాంధీ కుమారుడు, కుమార్తె ఫుట్‌బాల్ మ్యాచ్‌ను వీక్షించారు. మ్యాచ్ టైమ్‌లో చివరి 5 నిమిషాలు రేవంత్‌రెడ్డి మెస్సితో కలిసి ఫుట్‌బాల్ ఆడారు. మ్యాచ్ పూర్తయిన తర్వాత మెస్సి ఆల్ టైమ్ గ్రేటెస్ట్ అయిన పెనాల్టీ షూట్ అవుట్ చేశారు. మెస్సి ఉప్పల్ స్టేడియానికి రాకముందు అక్కడ ఏర్పాటు చేసిన లేజర్ షో అలరించింది. రాహుల్ సిప్లిగంజ్ మ్యూజికల్ ఈవెంట్, సింగర్ మంగ్లి బృందం పాటలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి.

**సిఎం రేవంత్ మనుమడితో మెస్సీ ఫుట్‌బాల్:** ఉప్పల్ స్టేడియంలో ఫుట్‌బాల్ స్టార్ మెస్సీ మేనియా కొనసాగింది. ఆయన మైదానం అంతా తిరిగి పిల్లతో ఫుట్‌బాల్ ఆడారు. రేవంత్ తన మనవడిని పరిచయం చేసి ఫుట్‌బాల్ ఆడించారు.అనంతరం ముగ్గురూ కలిసి ఫోటో దిగారు. ఉప్పల్ స్టేడియం అంతా మెస్సీ... మెస్సీ నినాదాలతో మారుమోగింది. మెస్సీ... మెస్సీ అంటూ సిఎం రేవంత్ నినాదాలు ఉప్పల్ స్టేడియంలో మ్యాచ్ ముగిసిన అనంతరం ప్రభుత్వం తరఫున మెస్సీకి సిఎం రేవంత్‌రెడ్డి మెమొంటోను అందజేశారు. తర్వాత మైక్ అందుకున్న సిఎం రేవంత్‌రెడ్డి మెస్సీకి తెలంగాణ స్వాగతం తెలుపుతోంది. ఇప్పుడు తెలంగాణ వృద్ధి చెందుతోంది రండి, ఇందులో భాగస్వాములు కండి అని సిఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం సిఎం స్వయంగా మెస్సీ,మెస్సీ అంటూ నినాదాలు చేసి ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. దీంతో మెస్సీ చిరునవ్వులు చిందించారు.

**మెస్సీ కిక్... స్టేడియంపై పడ్డ బాల్:** మెస్సీ అంటే మామూలుగా ఉండదు మరి. ఉప్పల్ స్టేడియంలో సరాదాగా ఫుట్‌బాల్ ఆడి సందడి చేశారు. ఈ సందర్భంగా అభిమానుల్లోకి బంతులను పంపించారు.మెస్సీ కిక్‌కు ఓ బంతి ఏకంగా స్టేడియం రూఫ్‌పై పడి మళ్లీ అభిమానుల్లోకి చేరింది. దీంతో ఫ్యాన్స్ కేరింతలతో స్టేడియం దద్దరిల్లింది.

**మెస్సీ ఈవెంట్ గ్రాండ్ సక్సెస్**

హైదరాబాద్‌లో మెస్సీ ఈవెంట్ గ్రాండ్ సక్సెస్ అయింది. మధ్యాహ్నం కోల్‌కత్తాలో అభిమానులు స్టేడియంలో రచ్చ చేయడంతో హైదరాబాద్ పోలీసులు అలర్ట్ అయ్యారు. అధికారిక కార్యక్రమం కాకపోయినప్పటికీ ఈవెంట్ తీవ్రత దృష్ట్యా ప్రభుత్వం కూడా పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. మెస్సీ హైదరాబాద్‌లో ల్యాండ్ అయినప్పటి నుంచి ఉప్పల్ స్టేడియంలో మ్యాచ్ ముగిసేవరకు ఎలాంటి ఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం చూసుకుంది. మెస్సీని తనివితీరా చూసిన అభిమానులు హ్యాపీగా ఫీలయ్యారు. ఉప్పల్ స్టేడియంలో ఫుట్‌బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ ముగిసిన అనంతరం మెస్సీ తన నంబర్ 10 జెర్సీలపై సంతకం చేసి రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డికి అందించారు.

# తిరుపతి సమాచారం

# రాష్ట్రంలో దేవాలయాలకు పూర్వ వైభవం

## 1058 ఆలయాల పునర్నిర్మాణానికి రూ.846 కోట్లు మంజూరు

## - కర్నూలు జోన్ పరిపాలనా కార్యాలయ భవన సముదాయాన్ని ప్రారంభించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**కర్నూలు, డిసెంబర్ 13 ప్రభాతవార్త ప్రతినిధి :** అభివృద్ధి, సంక్షేమం, పారిశ్రామికం, ఆధ్యాత్మికం అన్నింటిలో రాష్ట్రాన్ని అగ్రగామి గా ఉంచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర దేవాదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం కర్నూలు నగరంలో రూ. 4.25 కోట్ల వ్యయంతో నిర్మించిన దేవాదాయ శాఖ కర్నూలు జోన్ పరిపాలనా కార్యాలయ భవన సముదాయాన్ని ప్రారంభించిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టి.జి భరత్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర దేవాదాయ శాఖామాత్యులు మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ శాఖ హెడ్ ఆఫీస్ విజయవాడలో గొల్లపూడిలో ఉన్నట్లు గానే, రాయలసీమకు కర్నూలులో ఈ ఆధ్యాత్మిక భవనం ఏర్పాటు చేయడం అత్యంత సంతోషదాయకం అని పేర్కొన్నారు. ఈ కార్యాలయ సముదాయంలో డిప్యూటీ కమిషనర్ కార్యాలయం తో పాటు ఇంజినీరింగ్, తదితర కార్యాలయాలు సముదాయాలు కూడా ఉన్నాయని, నూతన కార్యాలయ కర్నూలు నుండి కాణిపాకం పనిచేస్తుందన్నారు..ఆలయాల్లో పూజా కైంకర్యాలు, ఉత్సవాలు ఆగమ శాస్త్రం ప్రకారం పూజారులు, వేద పండితుల నిర్ణయాల మేరకే జరుగుతాయన్నారు.. పురాతన ఆలయాలు, వాటి కట్టడాలను సంరక్షించే విధంగా ఈ శాఖ పని చేస్తుందని మంత్రి తెలిపారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ప్రకటించిన హామీల్లో దేవాదాయ శాఖలో 98 శాతం నెరవేర్చాం అని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు 2372 మంది అర్చకులకు కనీస వేతనం కింద ప్రతి నెల రూ.15వేలు ఇస్తున్నామన్నారు. వేద విద్య నేర్చుకున్న 599 మంది అర్హులైన వేద పండితులకు సంభావన కింద నెలకు రూ.3 వేలు ఇవ్వడం జరుగుతోందన్నారు..ఆలయాల్లో పని చేస్తున్న నాయీ బ్రాహ్మణులకు రూ. 25 వేల చొప్పున వేతనం ఇస్తున్న ప్రభుత్వం తమది అని మంత్రి పేర్కొన్నారు. ఆలయాల ట్రస్ట్ బోర్డులో పాలకవర్గంలో బ్రాహ్మణుల్లో ఒకరిని, నాయీ బ్రాహ్మణుల్లో ఒకరిని సభ్యులుగా చేర్చేందుకు చట్టం తెచ్చామన్నారు. రాష్ట్రంలో ఉన్న పెద్ద పెద్ద ఆలయాలన్నింటిని టూరిజం సర్క్యూట్ కింద చేర్చి, టెంపుల్ టూరిజం ను రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు.. డిప్యూటీ సీఎం, టూరిజం శాఖామంత్రి, దేవాదాయ శాఖ మంత్రుల ఆధ్వర్యంలో టెంపుల్ టూరిజం ను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.. దేవాదాయ ఆస్తులను, ఆలయ భూములను పరిరక్షించేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయిలో కమిటీలు ఏర్పాటుచేసి ఆస్తులను అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు రాష్ట్రంలో 21 ఆలయాల్లో ప్రతినిత్యం అన్నప్రసాద వితరణ జరుగుతోందని, 74 ఆలయాల్లో వారానికి ఒకరోజు, రెండు రోజులు అన్నప్రసాద వితరణ చేస్తున్నామని మంత్రి తెలిపారు. 11 ఆలయాల్లో రాష్ట్ర పండుగలు నిర్వహిస్తున్నామని, ఇందులో వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయాన్ని చేర్చి రాష్ట్ర పండుగలు నిర్వహిస్తున్నామన్నారు. 20 ఆలయాల్లో 3700 గోవులను సంరక్షిస్తున్నామని, మూడు వేద పాఠశాలలు, ఏడు ఆగమ పాఠశాలల్లో 400 మంది విద్యార్థులకు వేదం నేర్పిస్తున్నామని మంత్రి తెలిపారు. ధూపదీప నైవేద్యం కింద 2021 నుండి రూ.5వేల నుండి 10 వేలకు పెంచి రూ.70 కోట్లు ఖర్చు చేస్తున్నామని, 5821 ఆలయాల్లో ప్రతినెల రూ.10 వేల చొప్పున పూజారి అకౌంట్లో ఈ మొత్తాన్ని జమ చేస్తున్నామని మంత్రి వివరించారు.

# తిరుమల మ్యూజియంలో మోగిన అలారం

## - అప్రమత్తమైన సిబ్బంది

**తిరుమల,డిసెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం భక్తుల సందడిగా ఉండే తిరుమలలోని ఎస్వీమ్యూజియంలో శనివారం ఉదయం ఉన్నఫళంగా అలారం మోగడంతో ఒక్కసారిగా కలకలం రేగింది. అక్కడే ఉన్న భక్తులు పరుగులుతీయగా స్థానికులు తిరుమల పోలీసులకు సమాచారం అందించారు. టిటిడి విజిలెన్స్ సిబ్బంది, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని హుటాహుటిన మ్యూజియంలోకి వెళ్లారు. తీరా లోపల గమనించగా సాంకేతిక లోపంతో అలారం మోగినట్లు తెలుసుకున్నారు. మ్యూజియంలో అభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో ఇలా అలారం మోగడం, సాంకేతిక లోపం గుర్తించడంతో మ్యూజియం సిబ్బంది, భక్తులు అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

# మాజీ ఎంపి కుసుమ కృష్ణమూర్తి మృతి



**అమలాపురం, డిసెంబర్ 13 ,ప్రభాతవార్త.** అమలాపురం మాజీ ఎంపీ కుసుమ కృష్ణమూర్తి శనివారం కన్ను మూశారు. ఢీల్లీ నుంచి స్వగ్రా మం విలస గ్రామంలో భౌతిక కాయాన్ని సదర్శనం నిమిత్తం తీసుకువస్తున్నారు. మూడు సార్లు అమలాపురం పార్లమెంట్ సభ్యులుగా పని చేశారు. కుసుమ కృష్ణమూర్తి 1940 సెప్టెంబర్ 11న విలస గ్రామంలో జన్మించారు. ఆంధ్రా, నాగ్‌పూర్ యూనివర్సిటీలలో ఉన్నత చదువులు చదివారు. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున కీలక నేతగా వ్యవహరించారు. అమలాపురం లోక్‌సభ నియోజకవర్గం నుండి మూడుసార్లు ఎంపీగా గెలుపొందారు. 6వ లోక్‌సభ (1977 1980), 7వ లోక్‌సభ (1980 1984), 9వ లోక్‌సభ (1989 1991) సభ్యులుగా ప్రాతినిధ్యం వహించారు. షెడ్యూల్డ్ కులాలు,తెగల సంక్షేమ కమిటీ కన్వీనర్‌గా సేవలు అందించారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) జాయింట్ సెక్రటరీగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. కాంగ్రెస్ అధిష్టానంతో సన్నిహితంగా మెలిగారు.

# 16నుండి శ్రీవారికి తిరుప్పావై ప్రవచనాలు



**తిరుమల,డిసెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా పూజలందు కుంటున్న తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి వేకువజామున నిర్వహించే సుప్రభాతసేవ ఈనెల 16వతేదీ నుండి రద్దుచేశారు. ఆ స్థానంలో ధనుర్మాసం సందర్భంగా నెలరోజులపాటు గోదాదేవి తిరుప్పావై పాశురాలను వేదపండితులు ,ఆలయ అర్చకులు పారాయణం చేసి శ్రీవారిని మేల్కొలుపుతారు. ప్రతి ఏడాది ధనుర్మాసంలో సుప్రభాతసేవ స్థానంలో తిరుప్పావై పాశురాలు పఠించడం ఆనవాయితీ. తిరుమల, తిరుపతితో పాటు దేశవ్యాప్తంగా 233 కేంద్రాలలో తిరుప్పావై పారాయణం జరుగుతుంది. ఈనెల 16 నుండి 2026 జనవరి 14వ తేదీ వరకు పండితులు తిరుప్పావై ప్రవచనాలు చేయనున్నారు. టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా తిరుపతితో పాటు ఆంధ్రప్రదేశ్ 76 కేంద్రాలు, తెలంగాణ 57కేంద్రాలు, తమిళనాడు 73, కర్ణాటక 21, పాండిచ్చేరి 4, న్యూఢిల్లీ, ఒడిశాలో ఒక్కో కేంద్రంలో తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించనున్నారు. తిరుమల శ్రీవారి ఆలయంలోనూ ధనుర్మాసంలో సుప్రభాతం బదులు తిరుప్పావై నివేదించడం విశేషం. తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరం, కెటి రోడ్డులోని శ్రీ వరదరాజస్వామివారి ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలు పారాయణం చేస్తారు. 12 మంది ఆళ్వారులలో ఒకరైన గోదాదేవి ధనుర్మాసం వ్రతం చేశారు. ఈ వ్రతం చేయడం వల్ల దేశ సమృద్ధిగా, సుభిక్షంగా ఉంటుంది. ద్వాపరయుగంలో గోపికలు ఈ వ్రతాన్ని ఆచరించి శ్రీకృష్ణుని కృపకు పాత్రులయ్యారని భాగవతం దశమ స్కంధంలో పేర్కొనబడింది. ఈ తిరుప్పావై సారాంశం భగవంతునికి కైంకర్యం చేయడమే. దేశవ్యాప్తంగా గల అన్ని వైష్ణవ దేవాలయాలలో తిరుప్పావై శాత్తుమొర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

# ఆ మూడురోజులు టోకెన్లు ఉంటేనే వైకుంఠ దర్శనం!

## -జనవరి 2నుండి టిక్కెట్ లేకున్నా తిరుమలకు వస్తే సర్వదర్శనం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి ఈనెల 30,31తేదీలతోబాటు 2026 జనవరి 1వతేదీకి ఆన్‌లైన్‌లో దర్శన టోకెన్లు 1+3 విధానంలో కలిగిన భక్తులను మాత్రమే ఆలయంలోనికి అనుమతించేలా టిటిడి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే రోజుకు 70వేలమంది భక్తులు లెక్కన మూడురోజులకు 1.75లక్షల వరకు ఇ డిప్‌లో వైకుంఠ దర్శన టోకెన్లు జారీచేసిన విషయం తెలిసిందే. ఆ మూడురోజులు ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులు స్వయంగా వస్తేనే తిరుమలలో వైకుంఠ దర్శనాలు కల్పిస్తారు. ఆ పదిరోజులు ఎటువంటి సిఫార్సులేఖలు అనుమతించరు. ఇదిలా ఉండగా ఈ దఫా పదిరోజుల వైకుంఠద్వార దర్శనాల్లో జనవరి 2వతేదీ నుండి 8వతేదీ వరకు ఏడురోజులు మాత్రం సామాన్యభక్తులకు దర్శన టోకన్లు ,టిక్కెట్లు లేకున్నా నేరుగా తిరుమలకు చేరుకుని వైకుంఠమ్ 2 ద్వారా దర్శనాలకు రావచ్చని టిటిడి విజ్ఞప్తి చేసింది. ఏడురోజులు సామాన్యులకు సాఫీగా ప్రశాంతంగా వైకుంఠ ద్వార దర్శనాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. పదిరోజుల వైకుంఠద్వార దర్శనాల్లో 182 గంటల్లో 164గంటలు సామాన్యభక్తులకు కేటాయించారు. 300 రూపాయలు ఎస్ఇడి రోజుకు 15వేల టిక్కెట్లు, శ్రీవాణి రోజుకు వెయ్యిటిక్కెట్లు ఆన్‌లైన్‌లో జారీచేసేశారు. భక్తులు టిటిడి సూచనలు పాటించి ప్రశాంతంగా దర్శనం చేసుకోవాల్సి ఉంటుంది. ప్రోటోకాల్ ప్రముఖులు స్వయంగా నేరుగా వస్తేనే వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తారు.

# ముఖ్యమంత్రికి ప్రత్యేక ప్రతిభావంతుల కృతజ్ఞతలు

## ఉచిత ప్రయాణం ప్రకటన పట్ల సర్వత్రా హర్షం - దూర ప్రాంత సర్వీసుల్లో 50 శాతం రాయితీకి వినతి

**చంద్రగిరి, డిసెంబర్ 13 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక ప్రతిభావంతులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. బాధ్యతలకు, భరోసాలకు పేరు గాంచిన ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు ప్రజా ప్రతినిధిగా, ప్రతిపక్ష నాయకుడుగా, మంత్రిగా, ముఖ్యమంత్రిగా దూర దృష్టితో తీసుకున్న అనేక నిర్ణయాలతో నేడు తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాల నడుమ ఆస్వాదిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ విభజనతో ఏర్పడిన ఆర్ధిక అగాథాన్ని పూడ్చడంలో 75 ఏళ్ళ వయస్సులో ఆయన చేస్తున్న అవిరళ కృషి నేటితరానికి స్ఫూర్తిదాయకంగా, భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగానూ నిలుస్తున్నది. 2014–2019 మధ్య కాలంలో సాగించిన పాలనలోని లోపాలను, 2019–2024 మధ్యన సాగిన వైసిపి పాలనలోని దోషాలను శుద్ధి చేయడంలో ఆయన చొరవ యావత్ ప్రపంచాన్ని అబ్బురపరుస్తున్నది. అన్ని రంగాలలో రాష్ట్రాన్ని అగ్రగ్రామీగా తీర్చిదిద్దడంలో కృత నిశ్చయంతో ముందుకు వడివడిగా సాగుతున్నారు. కష్ట కాలంలో తోడుగా నిలిచిన జనసేనాని డిప్యూటీ సిఎం కొణెదెల పవన్ కళ్యాణ్‌కు పూర్తి స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించి రాష్ట్ర సమగ్రాభివృద్ధికి తీసుకుంటున్న అనేక సంస్థాగత నిర్ణయాలు ప్రజారంజకంగా నిలుస్తున్నాయి. అదేవిధంగా తనయుడుగా కాకుండా మేధోసంపత్తి కలిగిన యువకుడుగా నారా లోకేష్‌కు పాలనలో ప్రాధాన్యత కల్పించి ఆ మేరకు ఫలితాలను సాధిస్తున్న వైనం ఔరా అనిపిస్తున్నాయి. చరిత్రలో చంద్రబాబు తన వ్యక్తిగత అభిప్రాయాలకు విరుద్ధంగా మొదటిసారి 2024 ఎన్నికలలో ఉచిత పథకాలతో కూడిన సూపర్ సిక్స్ హామీల అమలు చారిత్రాత్మకంగా నిలుస్తున్నాయి.

# చరిత్రలో మరపురాని నేత వాజ్‌పేయి

## ఆయన హయాంలో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట

## - బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్



**నంద్యాల డిసెంబర్ 13 ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రపంచదేశాలకు దీటుగా భారతదేశం అభివృద్ధికి పాటుపడి చరిత్రలో మరచిపోలేని నాయకులు భారత రత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి అని అటల్ బిహారీ వాజపేయి శతజయంతి నీ పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి. ఎన్.మాధవ్ మాట్లాడుతూ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి వ్యక్తిత్వం అందరిని కలుపుకొని పోయేవారు అన్నారు. పార్లమెంట్ పై దాడి జరిగిన సమయంలో 8 మంది జవాన్లు వీర మరణం పొందారన్నారు. పార్లమెంట్ పై దాడిని వాజపేయి సీరియస్ గా తీసుకుని పాకిస్తాన్ హస్తం ఉండడంతో సైన్యం కు పూర్తి ఆదేశాలు ఇచ్చి దాదాపు 100 మంది ఉగ్రవాదులను జైల్లో పెట్టించారన్నారు. మహా నాయకులు ప్రపంచంలో వెలుగులోకి తీసుకొని రావాలని ,నేటి యువతకు తెలిసే విధంగా బిజెపి,కూటమి ప్రభుత్వం ఆలోచించి రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాల్లో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహిస్తున్నారన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ వచ్చిన తర్వాత ప్రతి కార్య కర్తకు న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలు ఆశిస్తున్న విధంగా సముచిత స్థానం అందిస్తున్నారని అన్నారు. కూటమి నాయకులం అందరం కలసి కట్టుగా రాష్ట్ర అభివృద్ధికి పాటు పడతామన్నారు. జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు ఆధ్వర్యంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పి.వి. ఎన్ మాధవ్ నేతృత్వంలో చేపట్టిన కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు బిసి జనార్ధన్ రెడ్డి, ఎన్.ఎం.డి. ఫరూక్, సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ప్రతిష్ఠ అనంతరం బహిరంగ సభలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి చరిత్రలో మరచిపోలేని నాయకులన్నారు. సిద్ధాంతాలు, విలువలతో రాజకీయం చేసిన మహనీయుడన్నారు. ప్రపంచదేశాలకు దీటుగా భారత దేశం అభివృద్ధి చెందాలని ఆ దిశగా కృషిచేశారన్నారు. సంక్షేమం,అభివృద్ధికి పెద్ద పీట వేశారన్నారు. రహదారులు, ఐటి,పారిశ్రామిక, విద్యా, వైద్యం, ఉద్యోగ అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారించి మార్గదర్శకుడయ్యారన్నారు. వాజపేయి పాలన లో ప్రతిపాదించిన సుపరిపాలన,జాతీయ ఐక్యత,సమగ్ర అభివృద్ధి విధానాలు దేశానికి కొత్త దిశ చూపించాయన్నారు.దేశం ముందుకు ఎలా వెళ్లాలి అని దూరదృష్టిని నిర్దేశించారన్నారు. వాజపేయి ఆశయాలను ప్రధాని నరేంద్ర మోదీ కొనసాగిస్తూ పథకాలను మరింత విస్తరింప జేస్తున్నారని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం 11 ఏళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధితో 25 మంది ప్రజలు పేద రికం నుంచి బయటపడ్డారన్నారు. వాజపేయి, మోదీ నాయకత్వాలు అందించిన అభివృద్ధితో ప్రపంచం లో అతి పెద్ద ఆర్థిక వ్యవస్త లో 10 వ స్థానంలో ఉన్న భారతదేశం 4 వ స్థానంకు చేరే విధంగా చేశారన్నారు.



నయా చేతన 4.0 కార్యక్రమంలో భాగంగా సి.ఆర్.డి.ఎ స్కిల్ హబ్ భవనంలో జెండర్ రిసోర్స్ సెంటర్ (జీఆర్‌సీ) కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి పెమ్మసాని, హోంమంత్రి వంగలపూడి అనిత, కొండపల్లి శ్రీనివాస్

# మహిళల్లో మౌనం బలహీనత కాకూడదు

## ప్రతి ముగ్గురిలో ఒక మహిళ వివక్షకు గురి అవుతున్నట్లు అంచనా!

## - కేంద్రమంత్రి డాక్టర్‌పెమ్మసాని చంద్రశేఖర్

**విజయవాడ డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళల్లో మౌనం బలహీనత కాకూడదని కేంద్ర గ్రామీణ అభివృద్ధి,కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్ర శేఖర్ అన్నారు. లింగ సమానత్వ జాతీయ ప్రచార కార్యక్రమం నయా చేతన 4.0 కార్యక్రమంను కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డి.ఆర్.డి.ఏ సౌజన్యంతో తుళ్ళూరులో శనివారం నిర్వహించారు. నయా చేతన 4.0 కార్యక్రమంలో భాగంగా సి.ఆర్.డి.ఎ స్కిల్ హబ్ భవనంలో జెండర్ రిసోర్స్ సెంటర్ (జీఆర్‌సీ) ను కేంద్రమంత్రి పెమ్మసాని,హోంమంత్రి వంగలపూడి అనిత,కొండపల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. స్థానిక ప్రైవేటు పాఠశాలలో జరిగిన సభను, ప్రదర్శన శాలలను మంత్రులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి డా.పెమ్మసాని చంద్ర శేఖర్ మాట్లాడుతూ వివక్ష తగ్గించడం నయా చేతన 4.0 కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. సమాజంలో బాల్య వివాహాలు, గృహ హింస, లింగ వివక్ష వంటి రుగ్మతలు సమాజంలో జరుగుతున్నాయన్నారు. దేశంలో 4.50 లక్షల గృహ హింస కేసులు నమోదు అయ్యాయని గణాంకాలు తెలియజేస్తున్నాయని తెలిపారు. ప్రతి ముగ్గురిలో ఒక మహిళ వివక్షతకు గురి అవుతున్నట్లు అంచనా ఉన్నప్పటికీ అన్ని కేసులు నమోదు కావడం లేదని చెప్పారు. ఇందుకు పరువు ప్రతిష్ట కోసం ఆలోచించడం కారణమని అన్నారు. అందుకే నయా చేతన కార్యక్రమాన్ని 2021 సంవత్సరంలో శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కార్యక్రమం ఉద్దేశ్యం అన్నారు. సురక్షి త ఆశ్రయం కల్పించుటకు రూ.5 లక్షలతో ఆశ్రయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆశ్రయం నిర్వహణకు ఎస్.హెచ్.జి సభ్యులకు అవగాహన కల్పిస్తారని చెప్పారు. రాష్ట్రంలో రెండు వందల కేంద్రాలు మంజూరు చేశామని, వంద కేంద్రాలు ప్రారంభం అయ్యాయని తెలిపారు. తల్లిదండ్రులు, తాతలు పిల్లలలో చైతన్యం తీసుకురావాలని కోరారు. ఎక్కడ వివక్ష జరిగినా ఇటువంటి కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. రాష్ట్రంలో 8 లక్షల స్వయం సహాయక సంఘాలు ఉండగా వాటిలో 80 లక్షల మంది సభ్యులు ఉన్నారని చెప్పారు. దేశంలో 8 కోట్లు సంఘాలు ఉన్నాయని తెలిపారు.

# ప్రజల మనోభావాలను కూటమి గుర్తించాలి రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

## ఆటో డ్రైవర్ల నిరాహార దీక్షలు.. ర్యాలీలు..

**రాజంపేట, డిసెంబర్13 ప్రభాతవార్త** ఎంతో ఘన చరిత్ర కలిగి, జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు అన్ని అవకాశాలు ఉన్న రాజంపేటను వెంటనే జిల్లా కేంద్రం చేసి ప్రజల మనోభావాలను గుర్తించాలని వివిధ వర్గాల ప్రజాప్రతినిధులు, ఆటో డ్రైవర్లు రియల్ ఎస్టేట్ వ్యాపారులు డిమాండ్ చేశారు. శనివారం నాలుగో రోజు నిరాహార దీక్షలలోనెట్టెం శంకర్, మన్నూరు సురేష్ రెడ్డి, శేషయ్య, చంద్రబాబు, వాసు, మురళి ,నరసింహులు తో పాటు కూటమినేతలు పాల్గొన్నారు. మరోవైపు ఆటో డ్రైవర్లు రాయంపేట జిల్లా కేంద్రం ప్రకటించాలని కోరుతూ పాత బస్టాండ్ లో ఆందోళన చేశారు. ధర్నా చేశారు. అనంతరం పెద్ద ఎత్తున జూనియర్ కళాశాల వరకు ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. రాయచోటి వద్దు, రాజంపేట ముద్దు అంటూ నినాదాలు చేశారు. రాజంపేట జిల్లా కేంద్రం ప్రకటించినంతవరకు ఆందోళన విరమించేది లేదని నినాదాలు చేశారు. నిరాహార దీక్షలో పాల్గొన్న నేతలు మాట్లాడుతూ రాజంపేటను జిల్లా కేంద్రం చేయకపోతే చరిత్ర క్షమించదన్నారు.

# పూర్ణాహుతితో ముగిసిన షోడశదిన సుందరకాండ పారాయణం




**తిరుమల,డిసెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచశాంతి, లోకక్షేమం ఆకాంక్షిస్తూ కలియుగవైకుంఠం తిరుమలలోని వసంతమండపంలో జరిగిన షోడశదిన సుందరకాండ పారాయణం శనివారం మహాపూర్ణాహుతితో ముగిసింది. గతనెల28వతేదీ తిరుమలలో శ్రీవారి ఆలయానికి వెనుకవైపు వసంతమండపంలో శాస్త్రోక్తంగా పారాయణం చేపట్టారు. ప్రతిరోజూ వేదపండితులు వైఖానస ఆగమోక్తంగా సుందరకాండ పారాయణం చేపట్టి భక్తిభావాన్ని చాటారు. ఇదే సమయంలో ధర్మగిరి వేదవిజ్ఞాన పీఠంలో తొలిరోజు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఆరాధన, అభిషేకం,హోమం ,అనుష్టానం నిర్వహించారు. చివరగా శనివారం మహాపూర్ణాహుతితో ముగింపుకుచేరుకుంది. వేదపాఠశాల ప్రిన్సిపాల్ శివసుబ్రమణ్యఅవధాని పర్యవేక్షణలో వేద పండితులు ఈ కార్యక్రమాలు నిర్వహించారు.టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

# తిరుమలేశుని సన్నిధిలో తలైవా భగవంతుని ఆశీస్సులందరిపై ఉండాలి

**తిరుమల,డిసెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** సినీనటుడు,సూపర్‌స్టార్ రజనీకాంత్ తలైవా కుటుంబంతో కలసి కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆనందనిలయంలోనికి చేరుకుని వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. మొక్కులు చెల్లించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. శేషవస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపలకు వచ్చిన తలైవాని చూడటానికి, ఆయనతో ఫోటోలు దిగేందుకు అభిమానులు, భక్తులు ఉత్సాహం చూపారు. అందరినీ ఆప్యాయంగా పలకరించారు. తెలుగుప్రజలంతా సంతోషాలతోఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

# హస్తకళలపై యువత అభిరుచి పెంచుకోవాలి: మంత్రి సవిత



జాతీయ అవార్డు కళాకారులను సత్కరిస్తున్న మంత్రి సవిత

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 13 ప్రభాతవార్త** హస్తకళలపై యువత అభిరుచి పెంచుకోవాలని రాష్ట్ర చేనేత,జౌళి శాఖ మంత్రి సవిత అన్నారు. శ్రీకాళహస్తిలోని శివపార్వతి కళ్యాణ మండపంలో జాతీయ హస్తకళల వారోత్సవాలలో ఆమె ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. సభను హ్యాండీక్రాఫ్ట్ కార్పొరేషన్ చైర్మెన్ పసుపులేటి హరిప్రసాద్ పర్యవేక్షణలో నిర్వహించారు. ముఖ్యఅతిధులుగా ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ కుమార్‌లు హాజరయ్యారు.ఈ సభలో మంత్రి సవిత ద్వారా 56 మంది చేనేత హస్త కళాకారులు రూ.36లక్షలు విలువైన పని ముట్లు అందజేసారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువత హస్తకళలపై మక్కువ పెంచుకోవాలన్నారు. సమాజంలో మన కళలను కళాకారులను కాపాడుకొనుటకు చేనేత హస్తకళ ఉత్పత్తులను వినియోగిద్దాం బహుమతులుగా అందజేద్దామని మంత్రి సవిత పిలుపు నిచ్చారు.శ్రీకాళహస్తిలో చేనేత హ్యాండ్ క్రాఫ్ట్ సంస్థల ఆధ్వర్యంలో జాతీయ హస్తకళ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి అవార్డు అందుకున్న పది మంది కళాకారులను సత్కరించారు. 56 మంది కళాకారులకు రూ.36లక్షల విలువైన పని ముట్లను అందించారు. శ్రీకాళ హస్తి కళలకే కాదు కళాకారులకు కూడా నిలయమన్నారు.ఇక్కడి కలంకారి కళ అంతర్జాతీయస్థాయిలో రాణించి ఇక్కడి కళాకారులు సుమారు 20 మంది వరకు జాతీయ అవార్డులను అందుకున్నట్లు మంత్రి వివరించారు. కలంకారి కళ మరింత అభివృద్ధికి 'ప్రత్యేక క్లస్టర్ ఏర్పాటు' చేస్తున్నట్లు వెల్లడించారు.


**DEBTS RECOVERY TRIBUNAL VISHAKHAPATNAM**
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam- 530020

**FORM NO.4**
[[See Regulation-15 (1) (b)]]
NOTICE UNDER SECTION 17 OF SECURITIZATION ACT R/W PROVISIONS OF THE DEBTS RECOVERY TRIBUNAL ACT AND THE DEBTS RECOVERY TRIBUNAL (PROCEDURE) RULES, 1993 AS AMENED FROM TIME TO TIME.

**Case No. S.A / 611 /2025**
Summons under sub-section (4) of section 19 of the Act, read with sub rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.
Karri Sanyasi Naidu and 2 Others
vs
Union Bank of India & 4 others

To,
1. **Union Bank of India,** The Authorised Officer, 26-15-150, Andhra Bank Building, Asset Recovery Branch, Chengalarao peta, Visakhapatnam
2. **M/s Jayalakshmi Rice Mill Rep by its Managing Partner Gatta Venkateswarlu, S/o Subbayya,** D.no.10-84/3, Sy No. 446 Near Mallavaram Railway Gate, Chebrolu village, Gollaprolu Mandal of Kakinada District.
3. **Gatta Venkateswarlu S/o Subayya Managing partner M/s Jayalakshmi Rice Mill,** Door No.3-120/1, Vigneswara Nagar, Valasapakala, Kakinada district of A.P- 533005 Also at D No.18-189/1, Bharath Nagar, Prahladapuram, Visakhapatnam-533445
4. **Kosireddy Satyanarayana, S/o Venkata Rao partner/guarantor of M/s Jayalakshmi Rice Mill,** Door No.3-164, Devi Nagar, Gollaprolu Kakinada district of A.P- 533445.
5. **Barri Appala swamy, S/o Dasudu partner of M/s Sri Jayalakshmi Rice Mill,** D.No.1-52/1, Madhuragangadapalem, Kapuluppada village, Bheemunipatnam Mandal, Visakhapatnam 531163, A.P.

**NOTICE**
An application under Section 17(1) of the Securitization & Reconstruction of Financial Assets & Enforcement of Security Interest Act, 2002 has been filed before this Tribunal.
Show cause as to why the relief prayed for should not be granted. You are required to file reply, if any, in your defence in the paper book form in two complete sets and produce all the documents and affidavit in your support in the Tribunal personally or through your duly authorized agent or legal practitioner and appear before this Tribunal on **26.12.2025 at 10.30 A.M.** failing which the application shall be heard and decided in your absence. You are further directed to supply advance copy of the reply to the SA to the Counsel for the Applicant.
**THE RESPONDENT'S SHOULD APPEAR BEFORE THIS TRIBUNAL ON. 26.12.2025**
**Given under my hand and the seal of this Tribunal on this date: 11.12.2025**
By order of Tribunal
Signature of the Officer Authorized Person

దేశంలో కాదేదీ కల్తీ(నకిలీ)కి అనర్హం అనే విధంగా ఎంతో పవిత్రతగా విశ్వాసంతో భావించే వేదపండితుల వేదాశీర్వచనం సత్కార శాలువాల్లోనూ నకిలీ పట్టును వాడే పాలిస్టర్‌తో తయారైన శాలువాలతో కుంభకోణం జరిగిందనే దుమారం టిటిడిలో మరింతగా కలవేస్తోంది. శ్రీవారి దర్శనానంతరం వివిధ వివిఐపిలు, విఐపిలతోపాటు దాతలకు,అర్జితసేవల భక్తులను ఆలయ మర్యాదలతో సత్కరించే సంప్రదాయం కొనసాగుతోంది. ఇలా రంగనాయకుల మండపంలో వేదాశీర్వచనంపొందే భక్తులకు అందజేసేపట్టుశాలువాలు(శేషవస్త్రం) టెండర్లలో నకిలీలు చోటుచేసుకుని భారీ కుంభకోణం జరిగిందనేది టిటిడి ధర్మకర్తలమండలి తాజాగా బయటపెట్టిన గుట్టు. వేదాశీర్వచనం కోసం అవసరమైన పట్టుశాలువాలు సరఫరా చేయాల్సి న బెంగుళూరుకు చెందిన ఓ సంస్థ లో పాలిస్టర్‌శాలువాలు సరఫరాచేశారని,పైగా ధర కూడా విపరీతంగా కోట్‌చేసి మూడింతలు అధికంగా టిటిడి సొమ్మును వేజేన్నింపు కున్నారనేది స్వయంగా ఛైర్మన్ ఏసిబితోవిచారణ చేయించాలని చెప్పడం ఇందుకుబలాన్ని చేకూరుస్తోంది. స్వచ్ఛమైనపట్టు శాలువాలు 'ఓంనమోవేంకటేశ శాయ నామంతోశంఖుచక్రం తిరునామం' ముద్రించిన వాటిని అందజేస్తుం ది. అయితే గత ఆరేడుసంవత్సరాలుగా సర ఫరా అయిన పట్టుశాలువాలు నకిలీవని, టిటిడి విజిలెన్స్ గుర్తించిన స్కామ్. రూ.400 విలువ చేసే టెండర్ దారుడు మూడురెట్లు అధికంగా ధర కోట్‌చేసి టిటిడికి సరఫరాచేసి మోసానికి పాల్పడినట్లు టిటిడి అధికారులు గుర్తించారు. ఈశాలువాలను బెంగుళూరు, ధర్మవరంలోని సిల్క్‌బోర్డు పరిశోధనశాలలకు పంపించి తనిఖీ చేయించగా పాలిస్టర్‌వేనని నివేదికలు అందడంతో శేషవస్త్రాల అవినీతిపై ఏసిబితో విచారణకు టిటిడి ధర్మకర్తలమండలి సిద్ధమైంది.దేవుని చెంత భక్తిభావంతో, సేవా నిరతితో సేవచేయాల్సిన ప్రతి అంశంలోనూ అవినీతి నీడలుకమ్ముకోవడం మాత్రం శ్రీవారి భక్తులను విస్మయానికి గురిచేస్తోంది.

# ధార్మిక సంస్థలో విస్తరిస్తున్న అవినీతి జాడలు!

**పావులూరు పద్మనాభమ్**

ఆధ్యాత్మికత..పవిత్రత ఉట్టిపడే తిరుమల తిరుపతి దేవస్థానంలో అడుగడుగునా భక్తిభావంతో,నిజాయితీతో మెలగాల్సిన అధికారులు, ఉద్యోగుల తీరు అవినీతి మయంలో చిక్కుకుపోవడం ఇప్పుడు ప్రపంచంలోని కోట్లాది మంది భక్తులను నివ్వెరపరుస్తోంది. నిత్యం లక్షలమందివరకు వస్తున్న భక్తుల విశ్వాసంతో టిటిడి ఆదాయం పరిగణిస్తారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో వరుసగా అవినీతి మబ్బులు కమ్మేస్తున్నాయి. కోట్లాదిమంది భక్తులు ఎంతో విశ్వాసంతో నమ్మికొలుస్తున్న కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి పవిత్రతకు భంగం కలిగించేలా ఈ దుమారం ఐదేళ్ల కాలంలో వరుసగా పలు విషయాల్లో వెలుగుచూస్తున్న అవినీతి అక్రమాలు భక్తుల మనోభావాల్ని దెబ్బతీసేలా తయారవుతున్నాయి. 'ఏడుకొండలవాడా గోవిందా..ఆపదమొక్కులవాడా గోవింద' నామస్మరణతో భక్తితో మొక్కుబడుల రూపంలో హుండీ సమర్పించుకునే కానుకల నుండి తమ కష్టాలు తీరితే ముడుపు చెల్లించుకుంటామని వేసే తులాభారం చివరకు అభిలాంఛ కోటిపుష్పార్చనాయకుని దివ్యమంగళ రూపం దర్శనానంతరం పులకించే పోయే భక్తలోకం ఎంతో ప్రీతిపాత్రంగా స్వీకరించే లడ్డూప్రసాదాలు కూడా అవినీతితో కల్తీమయమై కలకలం రేపడం వరకు తిరుమల తిరుపతి దేవస్థానాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. వివరరు ఆనందనిలయంలోని కలియుగ వైకుంఠవాసున్ని క్షణకాలం దర్శనం చేసుకుని వేదపండితుల వేదాశీర్వచనం అందుకోవడంలో ప్రముఖులు, దాతలు, అర్జిత సేవల భక్తులు స్వీకరించే శేషవస్త్రం (పట్టుతోనేసిన దుప్పట్ట) 'శంఖుచక్రనామంతో ఓమ్‌నమోవేంకటేశాయ'అని తయారైన వస్త్రం కూడా నకిలీదని సరఫరా కావడం భక్తుల మనోభావాల్ని దెబ్బతీసేలా అవినీతిమయంగా మారింది. ఇలా వరుసగా వెలుగుచూస్తున్న అవినీతి నీడలతో తిరుమలతిరుపతిదేవస్థానం పవిత్రత మసకబారేలా మారిందనడంలో ఎలాంటి సందేహం లేదు. తిరుమల లడ్డూలకు 310 ఏళ్ల సుదీర్ఘచరిత్ర ఉంది. గోవిందుని ప్రసాదాల్లో లడ్డూకు ఉన్న ప్రాధాన్యత ఎంతో విశిష్టత కలిగింది. దేశవిదేశాల నుండి ప్రతిరోజూ తిరుమల కొండకు వచ్చే భక్తులు స్వామివారి దివ్యమంగళరూపం దర్శనం ముగించుకున్న తరువాత తమ జన్మధన్యమైందనిభావించి ప్రసాదంగా లడ్డూలను తమవెంట పవిత్రంగా తీసుకెళతారు. అంతటి పవిత్రంగా భక్తకోటి భావించే లడ్డూప్రసాదాల తయారీకి కల్తీనెయ్యి సరఫరా జరిగిందనే ఉదంతంతో టిటిడిలో దుమారం మొదలైంది. కొన్ని దశాబ్దాలకాలం నుండి 2019వ సంవత్సరంవరకు తిరుమలలోని పోటులో లడ్డూల తయారీ



సమయంలో కొండంతా నెయ్యిసువాసనలు గుబాళించేవి. 2019వ సంవత్సరం నుండి 2024వరకు ఆలయ బూందీ పోటులో రోజుకు సరాసరి మూడులక్షల నుండి 3.50లక్షల వరకు లడ్డూలు తయారయ్యేవి. ఇందుకుగాను రోజుకు 150 కిలోల వరకు ఆవునెయ్యి వినియోగించేవారు.2019- 2024 మధ్య కాలంలో పలు డెయిరీలకు టిటిడి ధర్మకర్తల మండలి, టిటిడి అధికారులు నెయ్యిసరఫరాను అప్పగించారు.స్వచ్ఛమైన ఆవునెయ్యి సరఫరా చేయాల్సి న డెయిరీలు పలు రకాలుగా కల్తీచేయడంతోనే లడ్డూల నాణ్యత,రుచి లేదనేది వెలుగుచూసిన మొదటి అవినీతి. కల్తీనెయ్యి దుమారంపై 2024 జులైలో రాష్ట్రప్రభుత్వం ఈ ఉదంతంపై విచారణకు ఆదేశించింది. అప్పట్లో గత ఐదేళ్ల అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం హయాంలోని టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, టిటిడి ఉన్నతాధికారి,కొనుగోలు కమిటీ ఏమేరకు నిబంధనలు పాటించి నెయ్యిసరఫరాకు టెండర్లు పిలిచారు, టెండర్లలో పాల్గొన్న ఐదుసంస్థలు, కాంట్రాక్టర్ల వివరాలపై నియామక మైన సిట్ అధికారులు సమాచారం రాబట్టారు. కీలక వివరాలతో పలు డెయిరీల నిర్వాహకులను, చివరకు నెయ్యి ట్యాంకర్ డ్రైవర్లను కూడా సిట్ లోతుగా విచారణ చేసింది.అసలునెయ్యి సరఫరా చేయడానికి టెండర్లు అర్హత సాధించిన డెయిరీల స్థానంలో మరికొన్ని డెయిరీలు కలవడం, నిర్దేశిత కాంట్రాక్టర్ల స్థానంలో ఇతరులు సరఫరా చేశారనేది సిట్ కీలకంగా సేకరించిన సమాచారం.2024జులై నెలలోనే మూడుసార్లు కల్తీనెయ్యి సరఫరా జరిగిందని గుర్తించిన టిటిడి ఆ ట్యాంకర్లను తిరుమలలో నెయ్యి తీసుకోకుండా వెనక్కుపంపింది. ఆ ట్యాంకర్లలో నెయ్యి కల్తీ జరిగిందనేది ముందుగానే తేల్చేసిన టిటిడి అధికారులు తిప్పిపంపడం సంచలనంగా మారింది.అయితే కల్తీనెయ్యి అవినీతిపై 2024 సెప్టెంబర్ 20న తిరుపతిలో తూర్పు పోలీసులకు టిటిడి ఫిర్యాదుతో మరింతగా బలాన్ని చేకూర్చింది. లడ్డూల తయారీలో కల్తీనెయ్యి వాడారనే అంశంపై గుజరాత్‌లోని ఎన్‌డిడిబి ల్యాబ్ పరీక్షల నివేదికల ఆధారంగా జంతువుల కొవ్వునూనె కల్తీజరిగిందనే నిర్ధారణకు వచ్చారు. నెయ్యి నాణ్యత లేదని దీనివల్లే లడ్డూలు రుచిగా లేవనే సమాచారంపోటు కార్మికుల వాదనలతో ఏకీభవించాల్సి వచ్చింది.గతఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో లడ్డూల నాణ్యత లేదనే విషయంపై పెద్ద సంఖ్యలో భక్తుల నుండి ఫిర్యా దులు,విమర్శలు వచ్చాయి. ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి భక్తులు హుండీకి కానుకలుగా చెల్లించుకునే వాటిని పరకామణిలో లెక్కిస్తారు. రోజువారీగా సరాసరి 3.50కోట్లరూపాయల నుండి 4కోట్లరూపాయలు ఆదాయం లభిస్తుంది. ఈ లెక్కింపుల్లో గుమస్తాగా ఉన్న సివి రవికుమార్ అనే వ్యక్తి 2023 ఏప్రిల్29న, 920 అమెరికన్ డాలర్లు రూ. 70లక్షలువిలువైనవి చోరీ చేయడం ఇప్పటికీ సంచలనం రేపుతోంది. ఈ వ్యవహారం కాక పుట్టించింది. 1980వ సంవత్సరం నుండి తిరుమల పెద్దజీయర్ మఠంలో సివి రవికుమార్ గుమస్తాగా పనిచేస్తూ పరకామణి విధులు చూస్తున్నారు. ఆయన 2023 ఏప్రిల్‌లో డాలర్లు చోరీ చేయడం ,విజిలెన్స్ ఏవిఎస్ఒ పట్టుకోవడం తదనంతరం తిరుమల వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసులో చట్టపరంగా వ్యవహరించాల్సి న పోలీసులు ,టిటిడి అధికారులు ఏకంగా అతనిని కేసులో నుండి తప్పించేలా న్యాయస్థానంలో ఒప్పించి కేసు ఉపసంహారణ, ఆపై లోక్ అదాలత్‌లో మధ్యవర్తిత్వం ద్వారా రాజీచేసుకోవడం దుమారాన్ని రేపింది. అయితే ఈ కేసు లోక్‌అదాలత్ ద్వారా రాజీ చెల్లదనేది హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ కేసులో అతని నుండి శ్రీవారికానుకల క్రింద 2023లో గత టిటిడి బోర్డు 14కోట్ల రూపాయలు విలువైన గిఫ్ట్ డీడ్‌గా ఆస్తులు స్వీకరించడం సంచలనమే.వీటి విలువ మార్కెట్‌లో 40కోట్ల రూపాయల మేర ఉంటుందనేది సిఐడి వెల్లడించిన విషయం. ఆదాయపుపన్ను శాఖ (ఐటి), ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ (ఇడి)కూడా కేసు వివరాల సమాచారాన్ని ఇవ్వాలని సూచించింది. వడ్డీకాసుల వెంకటేశ్వర స్వామికి భక్తులు ప్రియంగా చెల్లించే తులాభారం మొక్కుల కానుకలు కూడా పక్కదారి పడ్డాయంటూ తిరుమల తిరుపతి దేవస్థానంలో సంచలనంగా మారింది. చిన్నపిల్లల నుండి వయోవృద్ధుల వరకు తమ కోరికలు నెరవేరిన వెంటనే తులాభారం త్రాసులో ఓవైపు భక్తుడు,మరో వైపు నాణేలు, చక్కెర, బెల్లం,కలకండ, డ్రైఫ్రూట్స్,బియ్యం ఇలా ఏదైనా వారి బరువుకు తగ్గట్లు తూకంలో తీర్చుకుంటారు. అంతే బరువుకు సరిపడే నగదును టిటిడికి అందిస్తారు.అక్కడ రెండు, ఐదురూపాయలు నాణేలు ఉంచి బరువు తూకం వేస్తారు. భక్తుడు ఎంత బరువుంటే అంత సొమ్ము నగదు రూపంలో అక్కడ సిబ్బందికి అప్పగించి మొక్కులు తీర్చుకోవడం జరుగుతుంది.రోజుకు సరాసరి శ్రీవారిని 70వేల మంది వరకు భక్తులు దర్శనం చేసుకొంటుండగా 30వేలమంది భక్తులు తలనీలాలు సమర్పిస్తుంటారు.ఆలయం లోపల మహాద్వారం దాటగానే ధ్వజస్తంభానికి కుడి పక్కన తులాభారం ఉంది. తులాభారంద్వారా రోజువారీగా ఐదులక్షల రూపాయల నుండి10లక్షల రూపాయల వరకు భక్తుల కానుకలతో ఆదాయం సమకూరుతుందనేది టిటిడి వర్గాల సమాచారం. తులాభారం త్రాసులోనూ మ్యాజిక్ చేశారనే విమర్శలకు తోడు రోజుకు వందమంది వరకు తులాభారం వేసిన భక్తుల సంఖ్య కూడా తగ్గించి లెక్కలు చూపి నిధులు స్వాహా చేశారనేది ప్రధాన ఆరోపణ. ఇక్కడ జమ అయిన మొత్తాన్ని ఏరోజుకారోజు దేవుని ఆదాయం లెక్కల్లో చూపాలి. ●

తమిళనాడు

# గెలుపు దారి లోకి!

**ఎ.వి.వి ప్రసాద్**

చలి కాలంలోనూ తమిళ రాజకీయాలు వేడెక్కి చుర్రుమంటున్నాయి. టివికె పార్టీని నడిపిస్తున్న ప్రముఖ నటుడు విజయ్ గతవారం తన రాజకీయ కార్యాచరణను ముమ్మరం చేయడంతో ఇతర పార్టీలు కూడా 'చురుకు'గా కదలడం మొదలు పెట్టాయి. ముఖ్యంగా కాంగ్రెస్,అన్నాడిఎంకె పార్టీలకు విజయ్ టివికె పార్టీ ప్రస్తుతం ఒక ఆశారేఖలా కనిపిస్తోంది. ఆ రెండు పార్టీలతో పాటు బిజెపి కూడా ఈసారి సీట్లు, ఓట్ల శాతం పెంచుకునే దిశలో పావులు కదుపుతోంది. ఈ పార్టీలన్నీ డిఎంకెకు వ్యతిరేకంగా విజయ్ టివికెతో చేతులు కలిపే ప్రయత్నాలు ఆరంభించాయి. అన్నాడిఎంకె నుంచి బయటకు వచ్చిన సీనియర్ నేత కెఎ సెంగొట్టియన్ పది రోజుల క్రితం టివికెలో చేరడంతో మరి కొందరు సీనియర్ నేతల చూపు కూడా ఇప్పుడు టివికె పైనే పడుతోంది.ఆయా పార్టీలలోని 'అసమ్మతి'నేతలు, తగిన ప్రాధాన్యం లభించని నేతలు టివికెలో చేరడానికి ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారు. తాము ఎవరితోనూ చేతులు కలపబోమనీ, అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామనీ తొలుత ప్రకటించిన విజయ్ తన వైఖరిని కొంత సడలించినట్లు కనిపించడం కూడా ఇతర పార్టీలుఆయన వైపు చూడడానికి మరో కారణం.ఎన్నికల పొత్తులపై నిర్ణయం తీసుకునే అధికారం విజయ్‌కి అప్పగిస్తూ గతవారం టివికె నేతలు తీర్మానించడంతో ఇక ఆ దిశగా పార్టీ కార్యకలాపాలు సాగే సూచనలు కనిపిస్తున్నాయి. పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థి విజయ్ మాత్రమేననీ, ముందు ముందు పార్టీలోకి ఎటువంటి సీనియర్లు వచ్చినా ఈ నిర్ణయంలో మార్పు ఉండదనీ నాయకత్వం స్పష్టం చేసింది. అలాగే ఇతర పార్టీలతో పొత్తుల విషయం పరిశీలించేందుకు ఒకప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు కూడా కార్యవర్గ సమావేశం ప్రకటించింది.డిఎంకె అవినీతి పాలనను అంతమొందించడానికి ఇతర పార్టీలు టివికెతో చేతులు కలపవలసిన అవసరం ఉన్నదనీ, అటువంటి ప్రయత్నాలను తాము స్వాగతిస్తామనీ సమావేశం స్పష్టం చేసింది. పార్టీ ఆమోదించిన నాలుగు తీర్మానాలలో మేనిఫెస్టో కమిటీ ఏర్పాటు కూడా ఉంది.ప్రచార వ్యూహం రూపొందించడానికికూడా త్వరలో ఒక ప్రత్యేక కమిటీ ఏర్పాటు కానుంది.

గత యేడాది పార్టీ ఆవిర్భవించిన తర్వాత ఇటువంటి కీలకమైన తీర్మానాలు ఆమోదించడం ఇదే మొదటిసారి.సెంగొట్టియన్ టివికెలో చేరినతర్వాత విజయ్ ఆలోచనా ధోరణిలో కూడా చాలా మార్పు వచ్చినట్లు కనిపిస్తోంది. ఒంటరిగానే బరిలోకి దిగాలనే నిర్ణయం నుంచి భావసారూప్యత గలవారినందరినీ కలుపుకొని వెళ్లాలనే అభిప్రాయానికి ఆయన రావడమే అందుకు ఉదాహరణ. పళనిసామి నాయకత్వంలో ఉన్న అన్నాడిఎంకెలో 'అసంతృప్త నేతలు' అధికంగానే ఉన్నారు.వచ్చే సంవత్సరం ఆరంభంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయేలో భాగంగా బరిలోకి దిగాలనేఅన్నాడిఎంకె భావిస్తోంది. అయితే ఆ పార్టీ చీలిక వర్గం నాయకుడైన మాజీముఖ్యమంత్రి పన్నీర్ సెల్వం విజయ్ పార్టీతో జత కట్టడానికి ప్రయత్నిస్తుండడంతో ముందు ముందు అన్నాడిఎంకె రాజకీయాలు మరింత ఆసక్తికరం కానున్నాయి.డిఎంకె, అన్నాడిఎంకె లోని అసమ్మతి నేతలు తమ పార్టీలోకి వస్తే టివికె విజయం నల్లేరుపై నడకలా సాగుతుందనే అభిప్రాయంతో విజయ్ ఉన్నట్లుగా కనిపిస్తోంది. కరూర్ తొక్కిసలాట ఘటన తర్వాత విజయ్ తన వ్యూహాన్ని మార్చుకొన్నట్లుగా చెబుతున్నారు. డిఎంకె వ్యతిరేక ఓట్లు చీలకుండా తన గుప్పెట్లో ఉండడానికి అవసరమైన అన్ని ప్రయత్నాలను ఆయన సాగిస్తున్నట్లు కనిపిస్తోంది. చాలా కాలం నుంచి తమిళనాడులో కాంగ్రెస్‌కు ఆక్సిజన్అందిస్తున్నది డిఎంకె పార్టీయే అయినా అధికారంలో భాగస్వామ్యం లేకపోవడంతో ఆ పార్టీలోని కొందరు సీనియర్లు చాలా అసంతృప్తితో కనిపిస్తున్నారు. జికె మూపనార్ తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ చాలా బలహీన



విజయ్

పడడంతో పూర్తిగా డిఎంకె దయాదాక్షిణ్యాలపైనే ఎన్నికల్లో నెట్టుకు వస్తోంది. గత ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తుతో అధికారంచేపట్టిన స్టాలిన్ ఆ పార్టీకి ఎటువంటి మంత్రి పదవులు ఇవ్వకపోవడం పలువురు సీనియర్లలో అసంతృప్తిని పెంచింది. అటువంటి వారందరికీ ఇప్పుడు టివికె పార్టీ ఆపద్బాంధవుడులా కనిపిస్తోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తమకు 40సీట్లు కేటాయించాలని టిఎన్ సిసి అధ్యక్షుడు సెల్వపెరుందగై రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి గిరీష్ శోడంకర్ గతవారం స్టాలిన్‌ను కలిసి కోరారు. అందుకు స్టాలిన్ అభ్యంతరం వ్యక్తం చేయడంతో వారు విజయ్‌తో సంప్రదింపులు మొదలుపెట్టినట్లుగా తెలుస్తోంది.అయితే టివికె, కాంగ్రెస్‌మధ్య పొత్తు కుదిరినా విజయ్ 40 సీట్లు ఇస్తారా? అన్నది సందేహమే. 2021 ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 18సీట్లు మాత్రమే వచ్చాయి. బిజెపికి అంతకంటే తక్కువగా 4 సీట్లు మాత్రమే వచ్చాయి. ఈ పరిస్థితిలో అటు కాంగ్రెస్‌తో కలిసినా, ఇటు బిజెపితో కలిసినా టివికెకు పెద్దగా ప్రయోజనం ఉండదనే పరిశీలకులు భావిస్తున్నారు.ఇక అన్నాడిఎంకెలోని చీలిక వర్గాలలో ముఖ్యంగా దినకరన్ కు ఓట్లు ఆకర్షించగల శక్తి ఎక్కువే ఉంది. ప్రస్తుతం ఆయన కూడా విజయ్ వైపు చూస్తున్నట్లుగా చెబుతున్నారు. సెంగొట్టియన్ టివికెలో చేరిన తర్వాత అన్నాడిఎంకె చీలిక వర్గాల నుంచి చాలామంది సీనియర్లు వచ్చి చేరవచ్చనే అభిప్రాయం వినిపిస్తోంది. అయితే ఎవరెవర్ని చేర్చుకోవాలో, ఎవరెవరు వద్దో విజయ్ జాగ్రత్తగా పరిశీంచవలసి ఉంది. ముందు ముందు వలసలు మరింత ఎక్కువగా ఉండవచ్చు. ఏదిఏమైనా వచ్చే ఎన్నికల్లో డిఎంకె కూటమిని ఎదుర్కొనేందుకు అన్నాడిఎంకె బిజెపి కూటమి, విజయ్ కూటమి ప్రధానంగా కృషి చేస్తాయి. ఈత్రిముఖ పోటీలో డిఎంకె తిరిగి అధికారంలోకివస్తుందా, లేక ప్రత్యర్థి పక్షాలు బలపడతాయా అన్నది కొద్ది నెలల్లోనే తేలుతుంది. అన్నాడిఎంకెలో తిరిగి ఐక్యత సాధ్యమైతే ఎన్నికల రణం మరింత ఆసక్తి దాయకంగా కనిపిస్తుంది. ●

దేశం

బల్గేరియా

# ఐరోపాకూ 'జెన్‌జడ్' ఉద్యమం!

**గన్ని మోహన్**


అవినీతి ఆరోపణలు, ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోకపోవడం, ప్రజావ్యతిరేక ధోరణులతో ఏకపక్ష వాదం అనుసరించే ప్రభుత్వాలన్నీ కాలక్రమంలో కుప్పకూలుతున్నాయి. మొన్నటి శ్రీలంకనుంచి నిన్నటి బంగ్లాదేశ్,ఇప్పుడు వెనిజులా ఇలా ఎన్నెన్నో దేశాలు ఇదేకోవలోకి వస్తాయి. తాజాగా ఆగ్నేయయూరోప్ దేశమైన బల్గేరియా కూడా ఈ జెన్‌జడ్ ఆందోళనల జాబితాలో చేరింది. ప్రజల ఒత్తిడి, నిరసనలకు తలొగ్గి ప్రధాని రోసెన్ జెల్యజ్‌కోవ్ సంకీర్ణ ప్రభుత్వం మొత్తం రాజీనామాను ఆమోదించారు. ఈ వారాంతంలో ఆ దేశంలో జరిగిన తాజా పరిణామాలకు కారణాలు అనేకం ఉన్నప్పటికీ ప్రజల నిర్ణయమే శిరోధార్యమని చెపుతూ జెల్యజ్‌కోవ్ ప్రభుత్వ రాజీనామాను ప్రకటించారు. బల్గేరియాలోని యువత మొత్తం రాజధాని సోఫియాతోపాటు ఇతర నగరాలన్నింటిలోను ప్రభుత్వవ్యతిరేక నిరసనలు, ర్యాలీలతో హోరెత్తించారు. నిర్బంధకాండను అమలు చేసినా యువత ఎక్కడా మడమతిప్పకపోవడంతో చివరకు ప్రభుత్వనేతలు తలవంచాల్సి వచ్చింది. వచ్చే ఏడాది బడ్జెట్‌లో పన్నులు పెంచడంద్వారా సామాజిక భద్రతకు కేటాయింపులు పెంచడం, ప్రభుత్వ వ్యయం మరింత పెంచాలన్న ప్రతిపాదనలున్నాయి. దీనికితోడు రాజకీయంగా ఉన్నతస్థాయి నేతల్లో అవినీతి పెరిగిపోవడం కూడా ఇందుకు కారణం అయిందనే చెప్పాలి. అలాగే సామాన్య మధ్యతరగతి పౌరులకు దేశంలో ఎక్కడా న్యాయం అందడంలేదన్న ఆక్రోశం కూడా యువతలో పెరిగిపోయింది. జెన్‌జడ్ ఆందోళనలే ఇందుకు కారణమైందని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఐదేళ్లలోనే తొమ్మిదో ప్రభుత్వం కుప్పకూలిందంటే ప్రజల్లో చైతన్యం ఏ స్థాయిలో ఉందో తెలుస్తోంది. నిజానికి వచ్చే ఏడాది జనవరిలోనే యూరోపియన్ యూనియన్‌లో చేరాల్సి ఉంది.ఐరోపా సమిష్టి కరెన్సీ యూరోను కూడా తమ కరెన్సీగా చేసుకోవాలని నిర్ణయించిన తరుణంలో ప్రభుత్వం ఒక్కసారిగా కుప్పకూలింది.240సీట్ల ఛాంబర్‌లో 227మంది రాజీనామాకే ఆమోదం తెలిపారు. కొత్తప్రభుత్వం ఏర్పడేంతవరకూ మాత్రమే ప్రస్తుత కేబినెట్ పని చేస్తుంది.గత జనవరిలోనే జెల్యజ్‌కోవ్ ప్రభుత్వం ఏర్పాటుచేసింది. కేవలం ఆరువోట్ల మెజార్టీతో అవిశ్వాసతీర్మానాన్ని నెగ్గు కొచ్చిన ప్రస్తుతప్రధాని భారీస్థాయిలో నిరసన లతో గద్దెదిగిపోవాల్సి వచ్చింది. కేవలం ప్రజా ఒత్తిడితోనే తాము ప్రభుత్వం నుంచి దిగిపోతున్నామని, అందుకే రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. లాటిన్‌భాషలో ప్రధాని స్పందిస్తూ వోక్స్‌పాపులీ, వోక్స్ డీ అని వ్యాఖ్యానించారు. ప్రజలవాణి ఆ దేవుడి వాణి అని దీనికి అర్థం. ఇక అధ్యక్షుడు రెమెన్ రాదేవ్ పార్లమెంటులో అతిపెద్ద గ్రూపునకు ప్రభుత్వం ఏర్పాటుచేసే అవకాశం కల్పించాల్సి ఉంటుంది. రెండో అతిపెద్దరాజకీయ పార్టీ అధ్యక్షుడిముందు అభ్యర్థిని ఎంపికచేసుకుంటుంది. ప్రయత్నాలన్నీ విఫలం అయితే అధ్యక్షుడు రాదేవ్ కేర్‌టేకర్ కేబినెట్‌ను ఏర్పాటుచేసి ఎన్నికలునిర్వ హణకు వెళ్లాల్సి ఉంటుంది. 2021నుంచి చూస్తే మరోసారి ఎన్నికలకు వచ్చే సూచనలున్నాయి. అదే జరిగితే ఐదేళ్లలోనే ఎనిమిదిసార్లు ఎన్నికలు జరిగిన దేశంగా ఈబాల్కన్ ద్వీపకల్ప దేశం రికార్డుల్లో నిలిచిపోతుంది. కేవలం ఏడుమిలియన్లు కూడా పూర్తిగాలేని ఈ చిన్న ఆగ్నేయ యూరప్ దేశంలో నెలకొన్న రాజకీయ అనిశ్చితికి కారణం ప్రభుత్వంలో నెలకొన్న అవినీతి, నాయకుల ధోరణులేనని చెప్పాలి. ఎలాంటి ఒడిదొడుకులులేని ప్రభుత్వంగా నిలవాలని భావించే యూరోపియన్ కమిషన్ పరిధిలోని యూరో కరెన్సీనే తమ దేశ కరెన్సీగా అమలుచేయాలని కూడా నిర్ణయించింది.ప్రస్తుతం ఉన్న కరెన్సీ లెవ్‌స్థానంలో జనవరి ఒకటో తేదీ నుంచి అమలుచేయాల్సి ఉన్నప్పటికీ ప్రస్తుత అస్థిరత కారణంగా ఈ దేశం అటు ఎన్నికలకు వెళ్లలేనిస్థితిలోనూ, ఇటు కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయలేని పరిస్థితిలోనుఉంది.



జెల్యజ్‌కోవ్

2007లో ఐరోపా కూటమిలో చేరినఈ బాల్కన్ దేశం యూరోజోన్‌లో 21వ సభ్యదేశంగా నిలుస్తోంది. దేశవ్యాప్తంగా ఉవ్వెత్తున ఎగిసి పడిన హక్కులు ఉద్యమంతో ప్రభుత్వ పెద్దలే దిగిరావాల్సి వచ్చింది. స్వేచ్ఛాయుత జీవనంవైపు వెంపర్లాడుతున్న యువతకు దారిచూపేప్రభుత్వం కావాలని వారు కోరుకుంటున్నారు. తదుపరి ప్రభుత్వంలో ఎన్నికైతే డెల్యాన్ పీవ్‌స్కీ లేదా జిఇఆర్‌బి యుడిఎఫ్ నేత బోయికో బోరిస్సోవ్‌లకు అవకాశం ఉండవచ్చని అంచనా. అయితే బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్ తరహాలో అక్కడ హింసాత్మక సంఘటనలు చోటుచేసుకోకపోవడం కొంత ఊరటనిస్తోంది. ప్రైవేటు రంగంపై అధిక పన్నులు విధించడం,ప్రభుత్వ రంగానికి మరిన్ని నిధులు కేటాయించాలన్న ప్రతిపాదనలతోనే ఈ నిరసన మొదలైంది. అందులోనూ ప్రభుత్వ పనితీరుపై తీవ్రస్థాయిలో అసంతృప్తి పేరుకుని పోయింది. వీటితోపాటు బడ్జెట్ ప్రతిపాదనలు కూడా పౌరులకు ఎంతమాత్రం రుచించలేదు. అందుకే బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు కూడా ప్రభుత్వం వెనకడుగు వేసింది. ప్రభుత్వంలోబాధ్యతాయుత వైఖరి, పారదర్శకత ఉండాలని, అందుకే కొత్త నాయకత్వం రావాలని యువత, వృద్ధ జనాభా ఎక్కువ కోరుతోంది. ఈ పరిస్థితుల దృష్ట్యానే గత నవంబరులో జెల్యజ్‌కోవ్ 2026 బడ్జెట్ ప్యాకేజిని ఉపసంహరిస్తున్నట్లు ప్రకటించారు. ట్రేడ్ యూనియన్లు, ఉద్యోగులసంఘాలు సుతరామూ ఇష్టంలేదు. మూలధన లబ్ధిపై పన్నులు పెంచడాన్ని పారిశ్రామికరంగంనుంచి తీవ్రనిరసన వ్యక్తం అయింది. పరిశ్రమలు మూసేస్తే ఉపాధి కొరవడుతుందన్న భయం యువతలో నెలకొనడంతో ఉద్యమానికి బీజం వేసింది. డివిడెండ్లపై విధించే పన్ను కూడా రెండు రెట్లు పెంచింది.బిజినెస్ వర్గాలకు ప్రత్యేక ఎలక్ట్రానిక్ అకౌంటింగ్ పరికరాలు ఏర్పాటు చేయడం ఉద్యమానికి దారితీసింది. ఐదేళ్లలోనే ఎనిమిది ప్రభుత్వాలు మార్చిన ఈ బల్గేరియా దేశంలో ఏర్పాటయ్యే కొత్త ప్రభుత్వం ఎంతమేర సుస్థిరతను తెస్తుందన్నది కూడా ప్రశ్నార్థకమే. ●

# బయో ఫ్యూయెల్‌కు కరవైన ప్రోత్సాహం



రామ కిష్టయ్య సంగనభట్ల

మండించినపుడు శక్తిని ఉత్పత్తి చేసే పదార్థాన్ని ఇంధనం అంటారు. ఇంధన వాడకం నిత్యకృత్యం. వాహనాలు నడవడానికి, విద్యుత్ ఉత్పత్తి చేయడానికి, వంట చేయడానికి ఇలాఇంధనం ఎన్నో రకాలుగా ఉపయోగపడుతున్నది. మనం ప్రతిక్షణం ఎన్నోరకాల ఇంధనాలపై ఆధారపడి జీవిస్తున్నాం. నీరు, పెట్రోల్, డీజిల్, బొగ్గు, విద్యుత్, కట్టెపుల్లలు సహా ఎన్నోరకాల ఘన, ద్రవ, వాయు ఇంధనాలు, యురేనియం, థోరియం వంటి అణు రసాయన ఇంధనాలు నిత్య జీవితంతో పెనవేసుకుని పోయాయి. నిత్య జీవితంలో ఇంధనాలుగా ఉపయోగపడుతున్నాయి. సంప్రదాయ ఇంధన వనరులైన బొగ్గు, పెట్రోల్, డీజిల్, అణుఇంధనాలు ప్రకృతిలో పరిమితంగా మాత్రమే లభిస్తాయి. వాటిని ప్రస్తుతం వినియోగిస్తున్నట్లుగా విపరీతంగా వినియోగిస్తే ప్రమాదం తప్పదు.అవసరాలకు మించి వినియోగం చేస్తూపోతే, భవిష్యత్తు అంధకారమే. అందుకే సంప్రదాయేతర ఇంధన వినియోగం ప్రత్యామ్నాయ మార్గంగా చేసుకోవాల్సి న సమయం ఆసన్నమైంది. పెట్రోల్ డీజిల్ గ్యాసులకు బదులుగా బయో ఇంధన వనరులను, బయోడీజిల్, బయో గ్యాస్ వంటి ఇంధన వనరులపై ఆధారపడడం వల్ల భవిష్యత్తు తరాలకు మేలు చేసినవారం అవుతాం. కొన్ని లక్షల సంవత్సరాల క్రితం భూమి అంతర్భాగంలో చేరి, భూమి లోపల విపరీతమైన ఉష్ణం, పీడనం కారణంగా మృత జీవజాలం నుండి శిలాజ నూనెలు/బొగ్గు ఏర్పడినవి. శిలాజ నూనెలు లేదా శిలాజ ఘన పదార్థాలను (నేల బొగ్గు వంటివి) తిరిగి సులభంగా పునరుత్పత్తి కావించుటకు సాధ్యం కాదు. అలా తిరిగి శిలాజ ద్రవ్యా లు ఏర్పడాలంటే మళ్లీ కొన్ని లక్షల సంవ త్సరాలు పడుతుంది. అంటే శిలాజ ఇంధ నాలను వాడే కొలది వాడి నిల్వలు తగ్గు తాయి కాని పెరగవు. 19వ శతాబ్దినుండి శిలాజ ఇంధన వాడకం ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోయింది.పరిశ్రమల్లో బాయిలర్లలో, థెర్మోపవరు ప్లాంటు బాయిలరులో బొగ్గు వాడకం ఎక్కువ. పెట్రోలు, డీజిల్‌ను ఇంధనంగా వాడు వాహనాలు విపరీతంగా పెరిగిపోయాయి.అందువలన శిలాజ ఇంధ నాల నిల్వలు త్వరగా కరిగి,తరిగిపోతున్నాయి. ఇలాగే శిలాజ ఇంధనాల వాడకం కొనసాగితే కొన్ని వందల సంవత్సరాల తరువాత శిలాజ నిల్వలు తరిగిపోతూ, బైకులు, కార్లు, బస్సులు, ట్రక్కులు, విమానాలు, ఓడలు ఏవి కదలవు. మళ్లీ మానవుడు ఎద్దుల బండ్లను, గుర్రపు బళ్ళను, సైకిళ్ళను వాడవలసి వుంటుంది. కనుక కొంత మేరకు పెట్రోలియం ఇంధనాల వాడకం తగ్గించే నేపథ్యంలో ఈ జీవ ఇంధనాల వైపు ప్రపంచ దృష్టి మళ్ళింది. చెట్లగింజల నుండి తీసిన కొన్ని నూనెలు ఆహార యోగ్యం కాదు. ఉదాహరణకు వేప, కానుగ, జట్రోఫా (అడవి ఆముదం, నేపాళం) వంటి అనేక నూనెలుఆహార యోగ్యం కాదు. ఈ నూనెలను అల్కహోలసిస్ అనబడు ఎస్టరిఫికేసన్ రసాయన చర్య ద్వారా బయోడీజిల్‌గా పరివర్తించి, 10 వరకు డీజిల్‌లో కలిపి డీజిల్‌ను ఇంధనంగా వాహనాల్లో వాడటం వలన డీజిల్ వాడకాన్ని చాలావరకుతగ్గించవచ్చు.




డీజిల్‌తో నడిచే వాహనాల్లోని అంతర్గత దహన యంత్రం, కార్బోరేటరులో తగు మార్పులు చేసిన నేరుగా బయోడీజిల్‌ను వాడవచ్చును. అలాగే డీజిల్‌తో నడిచే రైలుఇంజనులలో బయోడీజిల్‌ను వాడవటం వలన కూడా డీజల్ వాడకాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. పశువుల పేడ, మూత్రాలను ఉపయోగించి బయోగ్యాస్ ఉత్పత్తి కొన్ని దశాబ్దాలుగా ఉత్పత్తి చేస్తున్న విషయం తెలినదే. అలాగే ఏదైన జీవద్రవ్య ఘన ఇంధనాన్ని తక్కువ ఆక్సిజన్ అందేలా/లేదా ఆక్సిజన్ రహిత వాతావరణంలో 450వద్ద మండించడం వలన జీవ వాయు ఇంధనం ఏర్పడుతుంది. ఘనజీవ ద్రవ్య పదార్థాలను తాపవిచ్చేదన, ఉష్ణవిచ్చేదన కావించిన హైడ్రోజన్,కార్బన్ మొనాక్సైడ్,మిథేన్, ఈథేను, ఇథైలిన్ వాయువులు ఏర్పడుతాయి. ఈ వాయువులను కండెన్సరు/ద్రవీకరణకారిలోద్రవీకరించిన ద్రవ ఇంధనం/బయోడీజిల్ ఏర్పడుతుంది. గత యూపీఏ ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతి వ్యయంతగ్గించడం, వాతావరణ కాలుష్య నివారణకు, విలువైన విదేశీ మారక ద్రవ్యం మదింపుకోసం జీవ ఇంధనాల ఉత్పత్తులపై ప్రధానంగా దృష్టి నిలిపింది.ఇంధన భద్రతే విదేశాంగ విధానాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేస్తున్న ప్రస్తుత కాలంలో శిలాజ ఇంధనాల నిల్వలు రోజురోజుకూ అడుగంటిపోతున్న కారణంగా కాక, భూ ఉష్ణోగ్రత వ్యాకోచానికి దారి తీస్తున్న, బొగ్గు పులుసు వాయువుల విడుదలను అరికట్టడానికి, ప్రత్యామ్నాయఇంధన వనరులను అభివృద్ధి చేయడం అనివార్యంగా మన్మోహన్ సింగ్ ప్రభుత్వం భావించింది. శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా జీవ ఇంధనాలు (బయో ఫ్యూయెల్) అన్ని విధాలా లాభసాటిగా గుర్తించారు.శిలాజ ఇంధనం పెట్రోలు స్థానంలో, కర్బనం తక్కువగా ఉండే బయోడీజిల్ ప్రత్యామ్నాయ రవాణా ఇంధనంగా అభివృద్ధి చేసే దిశలో, ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో, బయో ఇంధన ఉత్పత్తులపై దృష్టి నిలిపింది. బయో డీజిల్ విపణి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని భావించి, నిర్ధారించి, చమురు ధరలు పెరిగిపోవడాన్ని దృష్టిలో ఉంచుకొని భారత దేశంలో బయో డీజిల్ అభివృద్ధికి పెద్ద ఎత్తున ప్రోత్సాహం అందించే దిశగా కృషి చేసింది. బయో డీజిల్ అనగా కానుగ (శాస్త్రీయ నామం:పెన్నేటి) గింజలు లేదా పెద్ద నేపాళం (జట్రోపా)గింజల నుండి తీసే నూనె. బయోడీజిల్ రెండు దశాబ్దాల క్రితమే గుర్తించినా,ఆదికార్య రూపం దాల్చడానికి చాలా సమయం పడుతున్నది. సస్టేనెబుల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆఫ్ రూరల్ ఏరియాస్ (సూత్ర) అనే సంస్థ బెంగళూరులో బయో డీజిల్ తయారీ, వినియోగంపై విస్తృత పరిశోధన జరిపింది. బంజరు భూములు అధికంగా గల భారతావనిలో జీవఇంధనాన్ని ఉత్పత్తి చేయడానికి పలు పెద్ద సంస్థలు ప్రయత్నించాయి. కానుగ సాగుకు ఎంతో సాంకేతిక పరిజ్ఞానం అక్కరలేదు. కానుగ చెట్లు నెలకు ఒకటి, రెండు తడులతో మామిడి చెట్లంత పెరుగుతాయి. గృహావరణాల్లో, రోడ్ల కిరువైపులా కానుగ నాటితే ఆహ్లాదకరమైన నీడతోపాటు, వేడినీళ్లకు చన్నీళ్ల తోడులాగా ఆదాయం పెరుగుతుంది. ఈ చెట్లు 5 సంవత్సరాలు కాపు ప్రారంభించి, 30 ఏళ్లవరకు పంట నిస్తాయి. కానుగ స్వయంగా చీడపీడల నివారణి అయినందున దానిపై ఎటు వంటి చీడ పీడలుండవు. ప్రధాని నరేంద్ర మోడీ గత ప్రభుత్వం ఇటీవలి కాలంలో పునరుత్పాదక ఇంధన పథకాలకు విశేష కృషిచేసింది. స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణ హితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి, అవి అందుబాటు యోగ్యంగా ఉండేలా చూడటానికి ప్రాధాన్యం ఇచ్చింది. దేశం లో సులభతర వాణిజ్య నిర్వహణకు ఎంతో చేయూత అందిస్తున్నది. స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులకు సదుపాయంగా ఉండేలా, అన్ని మంత్రిత్వ శాఖల్లో ప్రాజెక్ట్ అభివృద్ధి విభాగాలను విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విభాగాలను ఏర్పాటు చేసింది. ఇంధన పేదరికాన్ని అంతంచేసే దిశగా, స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణహితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి మార్గనిర్దేశం చేసింది. స్వచ్ఛందంగా శిలాజ ఇంధన వినియోగం, స్వదేశీ ఇంధనాలపై మరింత ఎక్కువగా ఆధార పడటం, విద్యుత్ సేవలను పెంచడం, అన్ని ఇంధన వ్యవస్థల్లో డిజిటల్ సృజనాత్మక పరి జ్ఞానాన్ని ప్రోత్సహించడం తదితర అంశాలపై ప్రభుత్వ దృష్టి కేంద్రీకృతం చేసింది. ●

# మెస్సీ రాకతో కోల్‌కతాలో హడావుడి

## సాల్ట్‌లేక్ స్టేడియంలో కట్టలు తెంచుకున్న అభిమానుల ఆగ్రహం

## పది నిమిషాల్లోనే మెస్సీ వెళ్లిపోవడంపై నిరాశ

## అభిమానులకు, మెస్సీకి క్షమాపణలు చెప్పిన బెంగాల్ సిఎం మమత






**కోల్‌కతా,డిసెంబరు 13:** కోల్‌కతాలో ఫుట్‌బాల్ ప్లేయర్ మెస్సి ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో ఆడకపో వడంతో సాల్ట్ లేక్ స్టేడియంలో అభిమానులు విధ్వంసం సృష్టించారు. గోట్‌డూర్ ఆఫ్ ఇండియాలో పాల్గొనేందుకు వచ్చిన మెస్సిని సమీపంనుంచి చూడాలని, ఆతడి ఆటను చూడాలని అభిమానులు ఎంతో ఆశతో వచ్చారు. ఈసమయంలో ఇలా వచ్చి అలా స్టేడియంనుంచి వెళ్లిపోవడాన్ని అభిమానులు తట్టుకోలేక పోయారు. పట్టుమని పదినిమిషాలుకూడా ఉండలేదని ఆగ్రహం వ్యక్తంచేసారు. స్టేడియంలో ప్లెక్సీలు చించి గ్రౌండ్‌లోకి కుర్చీలు, బాటిళ్లు విసిరేశారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బారికేడ్లు దాటి స్టేడియంలోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో అక్కడ గందరగోళం నెలకొంది. ఈవెంట్ చూసేందుకుగాను రాజకీయ నాయకులు, ఫుట్‌బాల్ మాజీ క్రీడాకారులు కోచ్‌లు అందరూ వచ్చారు. స్టాండ్స్ చుట్టూ వీరే ఉండటంతో మెస్సీ ఫ్యాన్స్‌కు ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఈ గందరగోళం వల్లనే ముందుగా నిర్ణయించిన రెండు ఈవెంట్లను నిర్వహించలేక పోయారు. పదినిమిషాల్లోనే ఆతడిని స్టేడియం నుంచి తీసుకెళ్లిపోవడంపై ఆగ్రహావేశాలతో అభిమానులు ఊగిపోయారు. సాల్ట్‌లేక్‌లోకి దూసుకొచ్చారు. టెంట్లు, ఇతర టెంపరరీ ఆకృతులన్నింటినీ ధ్వంసంచేసారు. భద్రతా సిబ్బంది నియంత్రించలేనిస్థితి నెలకొంది. ఒక్కొక్కరూ రూ.4500 నుంచి రూ.10వేల వరకూ వెచ్చించారని ఇందుకోసమా మేం వచ్చింది అంటూ నిలదీసారు. ఫిర్యాదులు వెల్లువలా రావడంతో గవర్నర్ కూడా ప్రభుత్వం సంబంధిత అధికారులనుంచి నివేదిక కోరారు.

**నిర్వాహకుడు అరెస్టు:** ఉద్రిక్తపరిస్థితులు నెలకొనడంతో పోలీసులు భారీ ఎత్తున మొహరించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అలాగే కోల్‌కతా పోలీసులు శనివారం ఆ ఈవెంట్ ఆర్గనైజర్ శతాత్రు దత్తను అరెస్టు చేశారు. ఆకస్మికంగా మెస్సీని స్టేడియం నుంచి తీసుకెళ్లడంతో ప్రేక్షకులు వీరంగం సృష్టించారు. ఎయిర్‌పోర్టులో శతాద్రు దత్తను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు చెప్పారు. సాల్ట్ లేక్ స్టేడియంలో తీవ్ర స్థాయిలో ప్రాపర్టీకి నష్టం జరిగింది. పలు రకాల సెక్షన్ల కింద నిర్వాహకుడిపై కేసు పెట్టనున్నారు. త్వరలో ఎఫ్ఐఆర్ నమోదు చేయనున్నట్లు కోల్‌కతా పోలీసులు వెల్లడించారు. లీగల్ చర్యలు తీసుకుంటామని శాంతిభద్రతల అదనపు డీజీ జావెద్ షామిమ్ తెలిపారు. అభిమానుల్ని విస్మరించడం పట్ల ఆరా తీస్తామని, ఎక్కడ లోపం జరిగిందో తెలుసుకుని చర్యలు తీసుకుంటామన్నారు. కోల్‌కతా ఘటనను సుమోటోగా స్వీకరించిన కేసును నమోదు చేయనున్నట్లు కోల్‌కతా పోలీసులు తెలిపారు. ప్రేక్షకుల టికెట్ డబ్బును రిఫండ్ చేయాలని నిర్వాహకులకు పోలీసులు ఆదేశాలు ఇచ్చారు. ఇలాంటి మేనేజ్మెంట్‌ను సహించబోమని కోల్‌కతా పోలీసు కమీషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. అర్జెంటీనా ఫుట్‌బాల్ స్టార్ ప్లేయర్ లియోనల్ మెస్సి భారత పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కోలకతాలో ఇవాళ ఉదయం ల్యాండ్ అయ్యారు. అనం తరం స్థానిక సాల్ట్ లేక్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇక మెస్సిని చూసేందుకు కోల్‌కతా సహా పలు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున ఫ్యాన్స్ తరలివచ్చారు. అక్కడ అభిమానులకు నిరాశే ఎదురైంది. ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో మెస్సి ఆడాల్సి ఉండగా ఆడకుండానే స్టేడియం నుంచి వెళ్లిపోయారు. దీంతో ఫ్యాన్స్ ఆగ్రహంతో ఊగిపోయారు. అప్రమత్తమైన అధికారులు వారిని అడ్డుకున్నారు. స్టేడియం వద్ద భద్రతను పెంచారు.

**మెస్సీకి మమతా బెనర్జీ క్షమాపణలు:** సాల్ట్‌లేక్ స్టేడియంలో జరిగిన ఉద్రిక్తతలపై పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ స్పందించారు. జరిగిన సంఘటనలు దురదృష్టకరమని పేర్కొంటూ ప్రపంచ దిగ్గజ ఆటగాడు లియోనెల్ మెస్సీకి, మెస్సీ అభిమానులకు క్షమాపణలు చెప్పారు. స్టేడియంలో నిర్వహణ లోపం పట్ల దిగ్భ్రాంతి కలిగిందని, మెస్సీని చూసేందుకు వచ్చిన వేలాదిమంది క్రీడాభిమానులతోకలిసి నేనుకూడా చూద్దామని స్టేడియానికి బయలుదేరానని, అక్కడి పరిస్థితిని తెలిసి వెనుదిరిగినట్లు చెప్పారు. స్టేడియంలోజరిగిన ఘటనకు మెస్సీకి, ఆయన అభిమానులకు క్షమాపణలు చెపుతున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై జస్టిస్ ఆషిమ్ కుమార్ అధ్యక్షతన విచారణ కమిటీని ఏర్పాటు చేస్తున్నానని, దర్యాప్తు అనంతరం నిర్వహణ వైఫల్యానికి కారకులపై చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

# ట్రంప్ సుంకాలతో అమెరికాకే నష్టం



## ముగ్గురు రిపబ్లికన్లు సభలో తీర్మానం

**వాషింగ్టన్, డిసెంబరు 13:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ దిగుమతులపై విధించిన 50 శాతం సుంకాలను రద్దు చేయాలని కోరుతూ ముగ్గురు అమెరికా చట్టసభ సభ్యులు నిన్న ప్రతినిధుల సభలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ టారిఫ్‌లు చట్టవిరుద్ధమని, అమెరికా కార్మికులకు, వినియోగదారులకు, ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని వారు ఆరోపించారు. కాంగ్రెస్ సభ్యులు డెబోరా రాస్, మార్క్ వీసే, రాజా కృష్ణమూర్తి ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆగస్టు 27, 2025న అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం కింద భారత్‌పై అదనంగా విధించిన 25 సుంకాలను రద్దు చేయాలని ఈ తీర్మానం లక్ష్యంగా పెట్టుకుంది. అంతకుముందు విధించిన సుంకాలను కలుపుకొని భారత ఉత్పత్తులపై మొత్తం టారిఫ్‌లు 50 శాతానికి చేరిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కాంగ్రెస్ సభ్యురాలు డెబోరా రాస్ మాట్లాడుతూ, భారత కంపెనీలు మా రాష్ట్రమైన నార్త్ కరోలినాలో బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయి. వేలాది ఉద్యోగాలు సృష్టించాయి. ఈ టారిఫ్‌లు మా ఆర్థిక వ్యవస్థకు నష్టం కలిగిస్తున్నాయని అన్నారు. మరో సభ్యుడు మార్క్ వీసే స్పందిస్తూ, భారత్ మాకు ముఖ్యమైన భాగస్వామి. ఈ చట్టవిరుద్ధ సుంకాలు ఇప్పటికే అధిక ధరలతో ఇబ్బంది పడుతున్న సామాన్యులపై మరింత భారం మోపుతాయని తెలిపారు. భారత సంతతికి చెందిన కాంగ్రెస్ సభ్యుడు రాజా కృష్ణమూర్తి మాట్లాడుతూ ఈ సుంకాల వల్ల అమెరికా ప్రయోజనాలకు బదులు నష్టమే ఎక్కువ. ఇవి సరఫరా గొలుసులను దెబ్బతీసి, కార్మికులకు నష్టం కలిగించి, వినియోగదారులపై భారం పెంచుతాయి. వీటిని రద్దు చేయడం ద్వారా అమెరికాభారత్ ఆర్థిక, భద్రతా సహకారాన్ని బలోపేతం చేసుకోవచ్చని వివరించారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలును కొనసాగిస్తోందన్న కారణంతో ట్రంప్ ఆగస్టులో భారత్‌పై దశలవారీగా 50 సుంకాలు విధించారు. ట్రంప్ ఏకపక్ష వాణిజ్య విధానాలను వ్యతిరేకించడంలో భాగంగా కాంగ్రెస్‌లోని డెమొక్రాట్లు ఈ ప్రయత్నాలు చేస్తున్నారు. గత అక్టోబర్‌లో కూడా ఈ ముగ్గురు సభ్యులతో పాటు మరో 19 మంది కాంగ్రెస్ సభ్యులు ట్రంప్‌కు లేఖ రాసి, టారిఫ్ విధానాలను మార్చుకోవాలని కోరారు.

# కనుమరుగవుతున్న ద్వీపకల్పదేశం 'తువాలు'

## వాతావరణ మార్పులే కారణం

## దేశ పౌరులకు ఆస్ట్రేలియా ఆహ్వానం



**పునాఫుటి(తువాలు), డిసెంబరు 13:** వాతావరణ మార్పుల కారణంగా ఒక దేశం నెమ్మదిగా కనుమరుగైపోతుంటే, మరో దేశం ఆ ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇస్తూ అండగా నిలుస్తోంది. సముద్ర మట్టాలు పెరిగి అస్తిత్వాన్ని కోల్పోతున్న పసిఫిక్ ద్వీప దేశం 'తువాలు' పౌరులకు ఆస్ట్రేలియా ఆశ్రయం కల్పిస్తోంది. ఈ చరిత్రాత్మక ఒప్పందం కింద, తువాలు నుంచి తొలి వలసదారుల బృందం ఈ వారం ఆస్ట్రేలియాలో అడుగుపెట్టింది. వాతావరణ మార్పుల వల్ల ముంపునకు గురవుతున్న తమ పౌరులకు 'గౌరవప్రదమైన వలస'అవకాశం కల్పించాలని తువాలు చేసిన విజ్ఞప్తి మేరకు 2023లో ఆస్ట్రేలియాతో ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం, తువాలు పౌరులకు ప్రత్యేక వీసాలు జారీ చేస్తున్నారు. ఈ వీసా ద్వారా వారు ఆస్ట్రేలియాలో నివసించవచ్చు, చదువుకోవచ్చు, పని చేసుకోవచ్చు. అర్హత సాధించిన వారికి ఆస్ట్రేలియా పౌరసత్వం కూడా లభిస్తుంది. ఇక్కడికి వచ్చిన వెంటనే వారికి విద్య, వైద్య బీమా (మెడికేర్), ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుబాటులోకి వస్తాయి. సుమారు 11,000 జనాభా మాత్రమే ఉన్న తువాలు దేశం నుంచి, ఈ ఏడాది జూన్‌లో వీసా దరఖాస్తులు ప్రారంభం కాగానే 3,000 మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. అయితే, తువాలులో మేధోవలసను నివారించేందుకు ఏటా కేవలం 280 మందికి మాత్రమే వీసాలు జారీ చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్ మాట్లాడుతూ, వాతావరణ మార్పుల ప్రభావం తీవ్రమవుతున్న వేళ, తువాలు పౌరులకు ఆస్ట్రేలియాలో కొత్త జీవితం ప్రారంభించే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. మరోవైపు, తమ దేశ సంస్కృతి, సంప్రదాయాలను ఎప్పటికీ మర్చిపోవద్దని వలస వెళుతున్న పౌరులకు తువాలు ప్రధాని ఫెలెటి టియో సూచించారు. ప్రపంచంలోనే ఈ తరహా ఒప్పందం ఇదే మొదటిది కావడం గమనార్హం.

# పార్లమెంటుపై ఉగ్రదాడికి 24 యేళ్లు: నివాళులర్పించిన ప్రముఖనేతలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలిచే భారత పార్లమెంటుపై ఉగ్రదాడికి నేటితో 24 ఏళ్లు పూర్తి. 2001 డిసెంబర్ 13వ తేదీన ఢిల్లీలోని పార్లమెంటు భవనంపై ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. ఆ దాడిలో మరణించిన జవాన్లకు పలువురు నేతలు నివాళులర్పించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ సీపీ రాధాకృష్ణన్, కేంద్ర మంత్రులు కిరెన్ రిజుజు, జితేంద్ర సింగ్, అర్జున్ రామ్ మేఘ్వాల్, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా పలువురు ఎంపీలు, సీనియర్ లీడర్లు జవాన్లకు నివాళులర్పించారు.

2001, డిసెంబర్ 13న పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరుగుతున్న సమయంలో ఉగ్రమూక పథకం ప్రకారం పార్లమెంటు ప్రాంగణంలోకి చొరబడింది. హోం శాఖ అనుమతి ఉన్న స్టిక్కర్‌తో ఎరుపు రంగు అంబాసిడర్ బుగ్గకారులో లోపలికి ప్రవేశించింది. అక్కడ నిలిపిఉన్న ఉపరాష్ట్రపతి కారును ఢీ కొట్టింది. అనంతరం కిందకు దిగిన ముష్కరులు కాల్పులతో బీభత్సం సృష్టించారు. అడ్డువచ్చిన వారిని కాల్చుకుంటూ పోయారు.

# హెచ్1బి వీసా ఫీజు పెంపుపై యుఎస్‌లో ఆగ్రహం

## కోర్టుకెక్కిన 20 కీలక రాష్ట్రాలు




**కాలిఫోర్నియా, డిసెంబరు 13:** అధ్యక్షుడు ట్రంప్ 2025 సెప్టెంబర్ 19న జారీ చేసిన ఆదేశాల మేరకు హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం జారీచేసిన హెచ్1బి వీసా లక్షడాలర్ల ఫీజులపై కాలిఫోర్నియాతో సహా 20 రాష్ట్రాలు అమెరికా కోర్టులో దావా దాఖలుచేసాయి. ట్రంప్ ఆదేశాలమేరకు హోంల్యాండ్ సెక్యూరిటీ ఈ కొత్త ఫీజును అమలులోకి తెచ్చింది. ఈ విధానం వల్ల ఆసుపత్రులు, విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు వంటి సంస్థలు తీవ్రంగా నష్టపోతాయని రాష్ట్రాలు వాదిస్తున్నాయి. ఈ దావాకు నాయకత్వం వహిస్తున్న కాలిఫోర్నియా అటార్నీ జనరల్ రాబ్ బొంటా మాట్లాడుతూ, ఈ అక్రమ ఫీజు వల్ల ప్రభుత్వ సంస్థలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుంది. కీలక రంగాల్లో ఇప్పటికే ఉన్న సిబ్బంది కొరత మరింత పెరుగుతుందని అన్నారు. ఈ ఫీజును విధించే అధికారం ప్రభుత్వానికి లేదని, ఇది అమెరికా రాజ్యాంగాన్ని, అడ్మినిస్ట్రేటివ్ ప్రొసీజర్ యాక్ట్‌ను ఉల్లంఘించడమేనని రాష్ట్రాలు తమ పిటిషన్‌లో పేర్కొన్నాయి. ప్రస్తుతం హెచ్1బీ పిటిషన్లకు 960 డాలర్ల నుంచి 7,595 డాలర్ల వరకు మాత్రమే ఫీజులు ఉన్నాయి. ఈ కొత్త నిర్ణయం వల్ల విద్య, వైద్య రంగాల్లో ఖాళీలను భర్తీ చేయడం మరింత కష్టమవుతుందని రాష్ట్రాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే దేశంలోని అనేక పాఠశాలలు ఉపాధ్యాయుల కొరతతో ఇబ్బంది పడుతున్నాయి. అలాగే 2036 నాటికి అమెరికాలో 86,000 మంది వైద్యుల కొరత ఏర్పడవచ్చని అంచనాలున్నాయి. భారత్ నుంచి వెళ్లే టెక్ నిపుణులు, వైద్యులకు హెచ్1బీ వీసా అత్యంత కీలకమైన మార్గంగా ఉన్న నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది. కాలిఫోర్నియా, మసాచుసెట్స్ సహా న్యూయార్క్, న్యూజెర్సీ, అరిజోనా వంటి రాష్ట్రాలు ఈ దావాలో పాలుపంచుకున్నాయి. దీనివల్ల భవిష్యత్తులో ప్రతిభావంతులైన నిపుణులు అమెరికాకు రాకపోవచ్చని, ఇప్పటికే నిపుణుల కొరతను ఎదుర్కొంటున్నట్లు కాలిఫోర్నియా అటార్ని జనరల్ వెల్లడించారు. కీలక రాష్ట్రాల్లో భారీ ఎత్తున భారతీయ విదేశీ నిపుణులు పనిచేస్తున్నారని వీరి నిష్క్రమణం వల్ల ఇపుడు ఈ కంపెనీలకు నిపుణుల కొరత ఎదురవుతుందని, ఫలితంగా వీటిద్వారా లేఆఫ్‌లు కూడా పెరుగుతాయని ఆందోళన వ్యక్తంచేసారు. ఇప్పటికే ప్రతినిధుల సభలో ట్రంప్ సుంకాలు వ్యతిరేకిస్తూ ముగ్గురు ప్రతినిదులు తీర్మానం తెచ్చారు. డెబోరా రాస్, మార్క్ వీసీ, రాజాకృష్ణమూర్తిలు ఈ తీర్మానం ప్రవేశపెట్టారు. సుంకాలు చట్టవిరుద్ధం అని వీటివల్ల అమెరికన్లకే ఎక్కువ నష్టమని వారు తమ తీర్మానంలో వెల్లడించారు.

# మహిళల కోసం 'వయాగ్రా' క్రీమ్..

## డేర్ బయోసైన్సెస్ ప్రత్యేక ఆవిష్కరణ

**శాన్‌ఫ్రాన్సిస్కో, డిసెంబరు 13:** పురుషుల లైంగిక సామర్థ్యాన్ని పెంచే వయాగ్రా అందుబాటులోకి వచ్చి మూడు దశాబ్దాలు దాటింది. ఇపుడు మహిళల కోసం కూడా ప్రత్యామ్నాయంగా ఒక కొత్త ఉత్పత్తిని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. అమెరికాకు చెందిన డేర్ బయోసైన్స్ అనే సంస్థ మహిళల్లో లైంగిక ప్రేరేపణను పెంచే ఒక ప్రత్యేకమైన క్రీమ్‌ను తయారు చేసింది. డేర్ టు ప్లే పేరుతో వస్తున్న ఈ క్రీమ్ కేవలం 10 నిమిషాల్లోనే ప్రభావం చూపుతుందని సంస్థ చెబుతోంది. ఈ క్రీమ్‌లో వయాగ్రాలో ఉపయోగించే ఖిసిల్డెనాఫిల్ఖి అనే రసాయనాన్నే వాడారు. దీన్ని ప్రైవేట్ భాగాల్లో రాసుకోవడం ద్వారా రక్త ప్రసరణ పెరిగి, స్పర్శ జ్ఞానం, లైంగిక వాంఛ మెరుగుపడతాయని తయారీదారులు చెబుతున్నారు. "మహిళల శరీరాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా రూపొందిస్తే సిల్డెనాఫిల్ అద్భుతంగా పనిచేస్తుందని శాస్త్రీయంగా నిరూపించాం. 1998లో వయాగ్రా పురుషుల లైంగిక వైద్యంలో విప్లవం సృష్టించింది. కానీ మహిళల విషయంలో దాదాపు 30 ఏళ్లుగా ఎలాంటి పురోగతి లేదు" అని డేర్ బయోసైన్స్ సీఈఓ సబ్రినా మార్టుక్కీ జాన్సన్ తెలిపారు. ఈ ఉత్పత్తి భద్రత, సామర్థ్యాన్ని పలు క్లినికల్ ట్రయల్స్ ద్వారా నిర్ధారించామని, అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అనుమతుల కోసం ప్రయత్నిస్తున్నామని కంపెనీ పేర్కొంది. సుమారు 200 మంది మహిళలపై జరిపిన ప్రయోగాల్లో ఎలాంటి దుష్ప్రభావాలు లేకుండానే వారిలో లైంగిక ఆసక్తి, కోరికలు, భావప్రాప్తి వంటివి గణనీయంగా పెరిగినట్లు తేలింది. పురుషులకు ఉన్నట్లుగా మహిళలకు పిల్ ఎందుకు తయారు చేయలేదన్న ప్రశ్నకు, దానికి చాలా ఎక్కువ మోతాదులో సిల్డెనాఫిల్ అవసరమవుతుందని, అది ఆచరణ సాధ్యం కాదని జాన్సన్ వివరించారు. ప్రస్తుతం అమెరికాలోని 10 రాష్ట్రాల్లో ఈ క్రీమ్ కోసం ప్రీఆర్డర్లు స్వీకరిస్తుండగా, 2026 ప్రారంభం నాటికి దేశ వ్యాప్తంగా అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

# ఎలాన్ మస్క్‌కు ఇమ్రాన్‌ఖాన్ మాజీ భార్య బహిరంగ లేఖ



**ఇస్లామాబాద్, డిసెంబరు 13:** ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్‌కు పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ మాజీ భార్య జెమీమా గోల్డ్‌స్మిత్ బహిరంగ లేఖ రాశారు. తన ఎక్స్ ఖాతాలో విజిబిలిటీ ఫిల్టరింగ్‌ను సరిచేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. జైలులో ఉన్న ఇమ్రాన్‌ఖాన్ పరిస్థితి గురించి తాను పెడుతున్న పోస్టులు ప్రజలకు చేరడం లేదని వెల్లడించారు. ఈ మేరకు జెమీమా తన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. దీనికి మస్క్‌ను ట్యాగ్ చేశారు. ఆ పోస్టులో 'ఎలాన్‌మస్క్‌కు ఓ వ్యక్తిగత విజ్ఞప్తి. చట్టవిరుద్ధంగా ఏకాంత నిర్బంధంలో నా భర్త ఇమ్రాన్‌ను చూసేందుకు, మాట్లాడేందుకు నా ఇద్దరు కుమారులకు అనుమతి ఇవ్వడం లేదు. కేవలం 'ఎక్స్' ద్వారా మాత్రమే ఇమ్రాన్ ఖాన్ గురించి మా ఆవేదనను ప్రపంచానికి చెప్పగులుతున్నాం' అని రాసుకొచ్చారు. పాక్ అధికారులు ఇమ్రాన్‌పై వ్యవహరిస్తున్న తీరు గురించి తాను పెడుతున్న పోస్టులు బయటకు రావడం లేదని జెమీమా ఆరోపించారు. అవి ప్రజలకు చేరడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో తన ఎక్స్ ఖాతాలో విజిబిలిటీ ఫిల్టరింగ్‌ను సరిచేయాలని ఆమె మస్క్‌కు విజ్ఞప్తి చేశారు. 2023 నుంచి ఇమ్రాన్‌ఖాన్ అడియాలా జైలులోనే ఉన్నారు. ఇటీవల ఆయన మృతి చెందినట్లు సామాజిక మాధ్యమాల్లో పెద్దఎత్తున ప్రచారం జరిగింది. ఈ క్రమంలో ఆయన మద్దతుదారులు ఇమ్రాన్‌ను కలిసేందుకు అవకాశమివ్వాలని నిరసనలు వ్యక్తం చేశారు. ఆ తర్వాత ఇమ్రాన్ సోదరి ఉజ్మా ఖానుమ్‌కు మాత్రమే ఆయనను కలిసే అవకాశం కల్పించారు. జైలులో ఇమ్రాన్ సురక్షితంగానే ఉన్నారని ఆ తర్వాత ఖానుమ్ ప్రకటించారు.

# కాంగ్రెస్ పునరుజ్జీవం ఒక జాతీయ బాధ్యత



కేంద్ర మాజీ మంత్రి అశ్వినీకుమార్

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** దేశంలో కాంగ్రెస్ పార్టీ లేకుండా సమర్థవంతమైన ప్రతిపక్షాన్ని ఊహించలేమని, అయితే ఆ పార్టీ తన ప్రాభవాన్ని ఎక్కడో కోల్పోయిందని మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత అశ్వనీ కుమార్ అభిప్రాయపడ్డారు. పార్టీ పునరుజ్జీవం పొందడం ఒక జాతీయ బాధ్యత అని ఆయన వ్యాఖ్యానించారు. తన కొత్త పుస్తకం గార్డియన్స్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్ష పార్టీలలో తప్పులు వెతకడం కంటే, కాంగ్రెస్ తనలోని బలహీనతలను గుర్తించేందుకు ఆత్మపరిశీలన చేసుకోవాలని ఆయన సూచించారు. రాహుల్ గాంధీ హృదయం సరైనదే, ఆయన పేదల పక్షాన మాట్లాడతారు. కానీ ఎక్కడో పార్టీ సందేశం ప్రజల్లోకి బలంగా వెళ్లడం లేదు. ఈ విషయాన్ని వారే గుర్తించాలని కుమార్ అన్నారు. ఈవీఎంల ద్వారా ఎన్నికల్లో మోసాలు జరుగుతున్నాయని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపైనా ఆయన స్పందించారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో గెలిచినప్పుడు ప్రభుత్వాలను ఏర్పాటు చేసి, ఓడిపోయినప్పుడు మాత్రమే ఈవీఎంలను నిందించడం వల్ల నైతిక విశ్వసనీయతను కోల్పోతారు. ఈ ద్వంద్వ వైఖరి సరికాదని ఆయన హితవు పలికారు. తాను పార్టీని వీడినప్పటికీ, సోనియాగాంధీ పట్ల తనకు అపారమైన గౌరవం ఉందని అశ్వనీ కుమార్ తెలిపారు. ప్రజా జీవితంలో ఆమె చూపిన హుందాతనాన్ని, ఎందరో ప్రధాని అభ్యర్థులు ఉన్నప్పటికీ తన నాగరికత, గౌరవం కారణంగా మన్మోహన్ సింగ్‌ను ఎంపిక చేయడాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రస్తుత ప్రభుత్వం, ప్రధాని ప్రతిదీ తప్పు చేస్తున్నారనే భావన కూడా సరైంది కాదని ఆయన పేర్కొన్నారు.


# పేరు మార్చడం కాదు..ప్రయోజనం పెరగాలి: ప్రియాంక



**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా మార్చి నిర్ణయంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ స్పందించారు. ఉపాధి హామీ పథకం పేరును మార్చడంవల్ల ప్రజలకు చేకూరే ప్రయోజనం ఏమిటని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇలాంటి చర్యలతో డబ్బు ఖర్చు తప్ప మరే ఉపయోగం లేదని విమర్శించారు. వంద రోజులు ఉపాధి కల్పించడం ద్వారా పల్లెప్రాంత పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం కోసం ఎన్నో ఏళ్లుగా అమలు చేస్తున్న ఈ పథకానికి ఇప్పుడు పేరు మార్చాల్సిన అవసరం ఏమిటో తనకు అర్థం కావడం లేదని అన్నారు. పథకం పేరు మార్చితే దానికి సంబంధించిన అన్ని కార్యాలయాలు, వస్తువులపై ఇప్పటికే ముద్రించిన పేర్లను మార్చాల్సి వస్తుందని ప్రియాంకాగాంధీ అన్నారు. ఇది ఖరీదైన ప్రక్రియ అని, చాలా డబ్బు ఖర్చు చేయాల్సి వస్తుందని ఆమె చెప్పారు. కాగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా మారుస్తూ శుక్రవారం కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే పనిదినాల సంఖ్యను 100 నుంచి 125కి పెంచింది. ఒక రోజుకు ఇచ్చే కనీస వేతనాన్ని రూ.240కి సవరించింది.

# సంక్షిప్తంగా..

## చమురు ట్యాంకర్‌ను సీజ్ చేసిన ఇరాన్



**టెహ్రాన్, డిసెంబరు 13:** భారీ పరిమాణంలో చమురును మోసుకెళ్తోన్న ఒక నౌకను ఇరాన్ సీజ్ చేసింది. గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో శుక్రవారం అర్ధరాత్రి తర్వాత ఈ ఘటన చోటుచేసుకొంది. అందులోని సిబ్బందిలో భారతీయులు కూడా ఉన్నారని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ నౌకలో మొత్తం 18 మంది సిబ్బంది ఉండగా.. వారిలో బంగ్లాదేశ్, శ్రీలంక వాసులు కూడా ఉన్నారని పేర్కొన్నాయి. '60 లక్షల లీటర్ల చమురును ఒక నౌకలో అక్రమంగా తరలిస్తున్నారు. అందుకే నౌకలోని నావిగేషన్ వ్యవస్థలన్నింటినీ నిలిపివేశారు' అని ఇరాన్ మీడియా వెల్లడించింది. గల్ఫ్‌లో అక్రమంగా ఇంధనం రవాణా చేస్తోన్న నౌకలను అడ్డుకుంటున్నట్లు ఇరాన్ ఇప్పటికే పలుమార్లు వెల్లడించింది.

## పాక్ గూఢచర్యంపై అసోం రిటైర్డ్ ఎయిర్‌ఫోర్స్ అధికారి అరెస్టు



**గువాహతి, డిసెంబరు 13:** పాకిస్థాన్ గూఢచర్య నెట్‌వర్క్‌తో సంబంధాలున్నాయన్న ఆరోపణలపై భారత వైమానిక దళానికి చెందిన ఒక రిటైర్డ్ అధికారిని అసోం పోలీసులు అరెస్ట్ చేశారు. తేజ్‌పూర్‌లోని పాటి యా ప్రాంతానికి చెందిన కులేంద్ర శర్మను నిన్న రాత్రి అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. కొంతకాలంగా కులేంద్ర శర్మపై నిఘా పెట్టిన పోలీసులు, ప్రాథమిక విచారణ అనంతరం అతడిని అరెస్ట్ చేశారు. నిందితుడు పాకిస్థాన్ గూఢచర్య సంస్థతో సంబం ధాలున్న వ్యక్తులతో టచ్‌లో ఉంటూ, వారికి దేశభద్రతకు సంబంధించిన సున్ని తమైన సమాచారాన్ని చేరవేస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అతని మొబైల్ ఫోన్, ల్యాప్ టాప్‌ను స్వాధీనం చేసుకోగా, అందులో కొన్ని అనుమానాస్పద ఆధారాలు లభించినట్లు తెలిసింది. అయితే, కొంత డేటాను నిందితుడు డిలీట్ చేసి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.

## నోయిడా ఎక్స్‌ప్రెస్‌వేపై ఢీకొన్న వాహనాలు



**నోయిడా, డిసెంబరు 13:** ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతాన్ని దట్టమైన పొగమంచు కమ్మేయడంతో శనివారం ఉదయం ఘోర ప్రమాదం జరిగింది. నొయిడా ఎక్స్‌ప్రెస్‌వేపై పొగమంచు కారణంగా దారి కనిపించక, 12కు పైగా వాహనాలు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కార్లు, ట్రక్కులు ధ్వంసం కాగా, పలువురు గాయపడ్డారు. ప్రమాదం కారణంగా ఎక్స్‌ప్రెస్‌వేపై కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈఘటన హర్యానా, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల మీదుగా వెళ్లే 135 కిలోమీటర్ల పొడవైన ఈస్టర్న్ పెరిఫెరల్ ఎక్స్‌ప్రెస్‌వే (కుండ్లిఘజియాబాద్‌పాల్వాల్ ఎక్స్‌ప్రెస్‌వే)పైచోటుచేసుకుంది. ప్రమాద స్థలంలో కనిపించిన దృశ్యాలు తీవ్రతను తెలియజేస్తున్నాయి. ఒక కారు ముందు భాగం నుజ్జునుజ్జై డివైడర్‌పైకి ఎక్కగా, మరో కారు ట్రక్కు కింద ఇరుక్కుపోయి కనిపించింది. ఈ ప్రమాదంపై గౌతమ్ బుద్ధ నగర్ (నొయిడా) పోలీస్ కమిషనరేట్ కార్యాలయం ఎక్స్ (ట్విట్టర్) ద్వారా స్పందించింది.

## యుపి బిజెపి చీఫ్‌గా కేంద్ర సహాయమంత్రి పంకజ్ చౌదరి



**లక్నో, డిసెంబరు 13:** కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరీని ఉత్తరప్రదేశ్ బీజేపీ పార్టీ చీఫ్‌గా హైకమాండ్ నియమించనున్నది. ఆదివారం లక్నోలో గ్రాండ్ ఆ సెర్మనీ జరిగే ఛాన్సు ఉన్నట్లు తెలు స్తోంది. ఇవాళ ఆయన తన నామినేషన్ పేపర్స్ దాఖలు చేసే అవకాశం ఉన్నది. నామినేషన్ దాఖలు కార్యక్రమానికి కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ హాజరుకానున్నారు. జాతీయ కార్యదర్శి వినోద్ తవడే కూడా హాజరవుతారు. మహారాజ్‌గంజ్ నియోజకవర్గం నుంచి పంకజ్ చౌదరీ ఏడుసార్లు ఎంపీగా గెలిచారు.

## నోబెల్ పురస్కార గ్రహీతను అరెస్టు చేసిన ఇరాన్



**టెహ్రాన్, డిసెంబరు 13:** నోబెల్ శాంతి పురస్కార గ్రహీత, ఇరాన్‌కు చెందిన మానవ హక్కుల కార్యకర్త నర్గెస్ మొహమ్మదిని స్థానిక పోలీసులు మరోసారి అరెస్టు చేశారు. ఇటీవల మరణించిన ఓ మానవ హక్కుల న్యాయవాది స్మారక చిహ్నం వద్ద నివాళులర్పిస్తుండగా ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు ఆమె మద్దతుదారులు, సంబంధిత స్వచ్ఛంద సంస్థలు వెల్లడించాయి. అయితే, ఆమె అరెస్టుపై ఇరాన్ ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు. మహిళల హక్కుల కోసం, ఇరాన్ ప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా నర్గెస్ మొహమ్మది మూడు దశాబ్దాలకు పైగా పోరాడుతున్నారు. ఆమె అలుపెరగని పోరాటానికి గుర్తింపుగా 2023లో నోబెల్ శాంతి బహుమతి లభించింది. ఆ పురస్కారం ప్రకటించే సమయానికి కూడా ఆమె జైల్లోనే ఉండటం గమనార్హం.

## కానిస్టేబుల్ అభ్యర్థులకు నియామక పత్రాలు 16న జారీ: హోంమంత్రి అనిత



:కానిస్టేబుల్ అభ్యర్థులకు నియామక పత్రాల జారీ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షిస్తున్న అనిత

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** కానిస్టేబుల్ అభ్యర్థులకు నియామక పత్రాల 16వ తేదీన జారీచేస్తున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు.కానిస్టేబుళ్ళ ఎంపిక పరీక్షలను సీఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు.ఎంపికైన అభ్యర్థులకు వెంటనే పోస్టింగ్ పత్రాలు ఇస్తారని వివరించారుకూటమి ప్రభుత్వం మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. డీఎస్సీ లో ఉద్యోగాలు సాధించిన వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా ఆఫర్ లెటర్స్ ఇచ్చారు. ఇదే పంథాను మరోసారి కొనసాగిం చనున్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోలీసు శాఖలో సుమారు 6 వేల కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేసింది. వీరికి ఈనెల 16న ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయం గా నియామక పత్రాలు ఇవ్వను న్నారు.అందుకోసం గుంటూరు జిల్లా మంగళగిరి ఆరో బెటాలియన్ పరేడ్ గ్రౌండ్‌లో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం 18 వేల మంది హాజరయ్యేలా అధికారులు చర్యలు తీసుకుం టున్నారు మంగళగిరి లోని 6వ బెటాలియన్‌ను రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత సందర్శిం చారు. ఈ నెల 16వ తేదీన జరగనున్న కానిస్టేబుల్ అభ్యర్థులకు నియామక పత్రాల జారీ కార్యక్ర మానికి సంబంధించిన ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి అనిత పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ, సభా వేదిక నిర్మాణం, వేదికకు చేరుకునే మార్గాలు, పార్కింగ్ సౌకర్యాలు, వీవీఐపీ మరియు వీఐపీలకు ఏర్పాటు చేసే వసతులు, ఇతర జిల్లాల నుండి హాజరయ్యే అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యు లు, బందోబస్తుకు వచ్చే పోలీస్ అధికారులు., సిబ్బందికి కల్పించాల్సిన సౌకర్యాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. అనంతరం, ఎక్కడ ఎలాంటి లోటుపాట్లు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని, కార్యక్రమాన్ని సజావుగా మరియు విజయవ ంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని, తగినంత పోలీస్ బలగాలతో సమర్థవంతమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని హోం మంత్రి పోలీస్ ఉన్నతాధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డీఐజీ సత్య యేసు బాబు, గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపీఎస్, బెటాలియన్ కమాండెంట్ నగేష్ ఐపీఎస్, జిల్లా అదనపు ఎస్పీ ఏటీవీ రవికుమార్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## నైపుణ్య విద్యలో అగ్రగామి సెంచూరియన్ వర్సిటీ!



### - వికసిత్ భారత్ నిర్మాణంలో యువత పాత్ర కీలకం
### - ఘనంగా 5వ స్నాతకోత్సవం
### - విశిష్ట అతిథులు డాక్టర్ ఎస్.ఎన్.సాబత్, శంకరన్ నరేన్

**నెల్లిమర్ల (విజయనగరం జిల్లా), డిసెంబర్ 13 ప్రభాతవార్త :** ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ నివ్వడంలో సెంచూరియన్ విశ్వవిద్యాలయం (సియుటిఎం) ఒక ప్రత్యేకతను సంతరించుకొని అగ్రగామిగా నిలిచిందని ఉత్తరప్రదేశ్ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు చైర్మన్ డాక్టర్ ఎస్.ఎన్.సాబత్ అన్నారు. శనివారం సెంచూరియన్ విశ్వవిద్యాలయ 5వ స్నాతకోత్సవ వేడుకలకు ఆయన విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.ఎన్.సాబత్ మాట్లాడుతూ నాణ్యమైన విద్య, ఆచరణాత్మక జ్ఞానం, అభ్యాస ఆధారిత విద్యకు సెంచూరియన్ నిదర్శనమన్నారు. యువత నిజాయితీ, నైతిక విలువలతో ముందడుగు వేయాలన్నారు. వికసిత్ భారత్ నిర్మాణంలో కూడా యువత భాగస్వాములు కావాలన్నారు. మరో విశిష్ట అతిథి ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ ఎఎంసి సిఐఒ శంకరన్ నరేన్ మాట్లాడుతూ రాబోయే కాలంలో కృత్రిమ మేధస్సు, జన్యు చికిత్స, బయో టెక్నాలజీ వంటి ఆవిష్కరణలతో కొత్త కొత్త మార్పులు రాబోతున్నాయన్నారు. ఎవరైతే సాంకేతిక మార్పుతో వేగం పెంచుకోలేకపోయారో వారు వెనుకబడినట్టు చరిత్ర ద్వారా నిరూపితమవుతుందన్నారు. అందువల్లనే యువత మార్పును స్వాగతించాలన్నారు. ఈ వేడుకలకు అధ్యక్షత వహించిన ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ సెంచూరియన్ యూనివర్శిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్ మెంట్ అనేది నైపుణ్య సమీకృత ఉన్నత విద్యా కేంద్రమని కొనియాడారు. ఈ విశ్వవిద్యాలయాన్ని స్థాపించిన ప్రొఫెసర్ ముక్తికాంత్ మిశ్రా, ప్రొఫెసర్ డి.ఎన్.రావు గొప్ప నాయకత్వ లక్షణాలు కలిగిన విద్యావేత్తలని శ్లాఘించారు. విద్యార్థులు తమ జీవితంలో ఎదురయ్యే అనేక సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. ప్రతి ఒకరు ఉన్నతంగా ఎదగడానికి కావాల్సిన లక్షణాల గురించి వివరించారు. అనంతరం ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజు, విశిష్ట అతిథులు డాక్టర్ ఎస్.ఎన్.సాబత్, శంకర్ నరేన్, ప్రొఫెసర్ ముక్తికాంత్ మిశ్రా, ప్రొఫెసర్ డి.ఎన్.రావు అతిథుల చేతుల మీదుగా ఆరు పిహెచ్ డిలతోపాటు 409 మందికి డిగ్రీలను ప్రధానం చేశారు. అలాగే ఉత్తరప్రదేశ్ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు చైర్మన్ డాక్టర్ ఎస్.ఎన్.సాబత్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ ఎఎంసి సిఐఒ శంకరన్ నరేన్‌లకు గౌరవ డాక్టరేట్లను ప్రధానం చేశారు. అలాగే వివిధ విభాగాలలో టాపర్లకు 14 బంగారు పతకాలను, 8 మందికి నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. అనంతరం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి మాట్లాడుతూ విద్య నాణ్యత, పరిశోధనలను పెంపొం దిం చేందుకు సెంచూ రియన్ తీసు కుంటున్న చర్యల గురించి వివ రించారు.

## ఇండియా జట్టులో రెడ్డిచర్ల దేవీప్రియ



**తిరుపతి క్రీడ, డిసెంబర్ 13, ప్రభాతవార్త** తిరుపతి జిల్లాకు చెందిన నెరబైలు రెడ్డిచర్ల దేవి ప్రియ ఇటీవల పంజాబ్ రాష్ట్రంలో గత నవంబర్‌లో జరిగిన గోల్ షాట్ బాల్ ఇండియా జట్టు ఎంపికలకు హాజరై ప్రతిభ కనబరిచి ఇండియా జట్టులో స్థానం సంపాదించారు. దేవీప్రియ డిసెంబర్ నెలలో 5వ తేదీ నుండి 13వ తేదీ వరకు ఇండియా జట్టులో ప్రాక్టీస్ క్యాంప్‌లో మహారాష్ట్ర పుణె లో పాల్గొని డిసెంబర్ 15 నుండి 19వ తేదీ వరకు జరిగే సౌత్ ఆసియా అంతర్జాతీయ ఛాంపియన్షిప్ నేపాల్ దేశం ఖాట్మండులో జరగనున్న పోటీలలో పాల్గొననున్నారని గోల్ షాట్ బాల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి మనోహర్ రెడ్డి తెలిపారు. తండ్రి రామకృష్ణ కుటుంబ పోషణకై కువైట్‌లో పనిచేస్తారు. తల్లి సుబ్బమ్మ వ్యవసాయం చేస్తారు. దేవి ప్రియ మెరిటస్ అకాడమీ జూనియర్ ప్రైవేట్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నారు. దేవీ ప్రియ క్రీడాప్రస్థానం తన చిన్ననాటి నుండి మొదలు 2010 నుండి 2025 వరకు హాకీ, ఫుట్బాల్, వాలీబాల్, షూటింగ్ బాల్ మొదలగు వాటిల్లో రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో రాణించింది.

## 'సరస్వతిపవర్' ఒప్పందాలు అందుకే రద్దు

### షర్మిలకు చట్టబద్ధ హక్కులు లేవు: ఎన్‌పిఎస్‌టిలో జగన్

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** సరస్వతి పవర్ లిమిటెడ్‌తో పాటు కొన్ని ఆస్థులను ప్రేమతో చెల్లి షర్మిలకు ఇవ్వాలని నిర్ణయించి 2019 ఆగస్టు 31న అవగాహన ఒప్పందం,వాటాల బదిలీల ఒప్పందం కుదుర్చుకున్నామని, అయితే షర్మిళ రాజకీయంగా వ్యక్తిగతంగానూ తన ప్రతిష్టను దెబ్బతీయంతో ఈ ఒప్పందాలను అమలు చేయకూడదని నిర్ణయించుకున్నట్లు ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చెన్నై లోని జాతీయ కంపెనీ అప్పిలేట్ ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌ఏటీ)కి నివేదించారు. సరస్వతి పవర్ లిమిటెడ్ ఆస్థుల జప్తునకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తెలంగాణ హైకోర్టులో అప్పీలు దాఖలు చేసిందని, ఈ కేసులన్నీ పూర్తయ్యాక ఆస్థులు వాటాల బదలాయింపు అమలు చేయాలని గతంలో నిర్ణయించుకున్నట్లు తెలిపారు. చెల్లిపై ప్రేమతో భవిష్యత్తులో ఆస్థులు బదలాయించడానికే గతంలో ఒప్పందం కుదిరిందన్నారు. ఈ ఆస్థులన్నీ తన స్వార్జితమని,షర్మిళకు ఎలాంటి పట్టబద్ధమైన హక్కులూ లేవన్నారు. ఎలాంటి చట్టబద్ధమైన పత్రాలు లేకుండా విజయమ్మ,చాగరి జనార్ధనరెడ్డిల తేఖల ఆధారంగా తమ పేర్లతో ఉన్న వాటాలను బదలాయిస్తూ సరస్వతి కంపెనీ బోర్డు ఏకపక్షంగా తీర్మానం చేసిందని, ఈ తీర్మానాన్ని సవాలు చేస్తూ,తాను హైదరాబాద్ జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్‌లో పిటీషన్ వేసినట్లు తెలిపారు. దీనిపై విచారించిన ఎన్‌సీఎల్‌టీ సరస్వతి కంపెనీ బోర్డు తీర్మానాన్ని రద్దు చేసి వాటాలను పునరుద్దరించాలని ఆదేశించిందన్నారు.ఈ ఆదేశాల అనంతరం తన వాటా 29.88 భారతిరెడ్డి 16.30 క్లాసిక్ రియాలిటీ వాటా 4.83,విజయమ్మ వాటా 48.99 శాతం చొప్పున పునరుద్దరించాల్సి ఉందన్నారు. దీనికి విరుద్ధంగా ఎన్‌సీఎల్‌టీ ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సరస్వతి పవర్ లిమిటెడ్ ఇక్కడ అప్పీలు దాఖలు చేసిందన్నారు. ఇలా అప్పీలు దాఖలు చేసే అర్హత సరస్వతి పవర్ లిమిటెడ్‌కు లేదని తెలిపారు. ఎన్‌సీఎల్‌టీ ఉత్తర్వుల వల్ల కంపెనీకి ఎలాంటి నష్టం వాటిల్లలేదన్నారు. తటస్థంగా ఉండాల్సిన సరస్వతి పవర్ కంపెనీ వైఎస్ విజయమ్మ,చాగరి జనార్ధన్‌రెడ్డిల తరపున వకాల్తా పుచ్చుకునేందుకు వీల్లేదన్నారు. బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ చట్ట విరుద్ధంగా వ్యవహరించినపుడు వారిని సమర్థిస్తూ కంపెనీ అప్పీఊలు చేయడానికి వీల్లేదన్నారు. తల్లి విజయమ్మ ట్రస్టీగా చెల్లికి వాటాలతో సహా కొన్ని ఆస్థులు ఇవ్వడానికి అవగాహన ఒప్పందం కుదిరిందన్నారు. కోర్టు కేసులు తేలిన తర్వాత బదలాయింపు నిమిత్తం వాటాల సర్టిఫికెట్లు కూడా ఇవ్వలేదన్నారు. వాటాల బదలాయింపును సమర్థించుకునేందుకు సరస్వతి కంపెనీ ప్రయత్నిస్తోందన్నారు. తనతో పాటు భారతిరెడ్డి,క్లాసిక్ రియాలిటీలు విజయమ్మకు గిఫ్ట్‌డీడ్‌లు ఇచ్చామని, ఇందులో సరస్వతి కంపెనీ ప్రమేయం లేకపోయినా వారి తరపున వాదనలు వినిపించిందన్నారు. వాటాల బదలాయింపు ఒప్పందం జరిగిన మూడేళ్ళు మౌనంగా ఉండి తర్వాత బదలాయించడాన్ని సమర్థించుకోవడానికి సరైన కారణం లేదన్నారు. ఎన్‌సిఎల్‌టీ తీర్పుపై ఇచ్చిన స్టే ఉత్తర్వులు తొలగించాలని అభ్యర్థించారు.

## చినగొలుగువలసలో అగ్ని ప్రమాదం

### వృద్ధురాలు మృతి.. 12 పూరిళ్లు దగ్ధం.. ఆరు లక్షల ఆస్తి నష్టం



**తెర్లాం (విజయనగరం జిల్లా) డిసెంబర్ 13 ప్రభాతవార్త:** విజయనగరం జిల్లా తెర్లాం మండలంలో కొరటాం గ్రామపంచాయతీ మధుర గ్రామం సీతారాంపురం (చిన గొలుగువలస) గ్రామంలో శుక్రవారం రాత్రి 11 గంటలకు అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కోస్ట పాపమ్మ (70) అగ్నికి ఆహుతయ్యింది. ఈ ప్రమాదంలో 12 ఇళ్లు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాద బాధితులంతా కూలీలు, గీత కార్మికులు. రాత్రి ఒక్కసారి మంటలు రావడంతో, అనంతరం పెద్ద శబ్దం రావడంతో ప్రజలు భయాందోళనతో పరుగులు తీశారు. సంఘటన స్థలానికి స్థానిక ఎస్సై జి.సాగర్‌బాబు, తహసిల్దార్, సిబ్బంది హాజరయ్యారు. రాజాం అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే తహసిల్దార్ జి.హేమంత్ కుమార్ రెవెన్యూ సిబ్బందిని అప్రమత్తం చేశారు. బాధితులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సహాయక చర్యలు చేపట్టారు. శనివారం బాధితులకు ఐదు రోజులకు సరిపడ వంటసామగ్రిని అందజేశారు. బొబ్బిలి రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్మోహన్‌రావు సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధితులకు తక్షణ సహాయం కింద 13 వేల రూపాయలు వంట సామాగ్రి కలిపి అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రూరల్ సీఐ కే.నారాయణరావు సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాద సంఘటనలో హెచ్‌డిటి జి. సత్యనారాయణ, ఆర్ఐ కృష్ణమూర్తి, విఆర్వోలు గణపతి, రాము, రవికుమార్, సుధాకర్, శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ ప్రమాదంలో రెండున్నర తులాల బంగారం, 80 వేల రూపాయలు నగదు, 50 తులాలు వెండి కాలి బూడిద అయిందని, అదేవిధంగా కోస్ట అప్పడుకు చెందిన అర తులం బంగారం, లక్ష రూపాయలు నగదు కాలిపోయాయి.

## లింగాలవలస ఎయిర్‌పోర్ట్ కాలనీలో దారుణ హత్య

**భోగాపురం (విజయనగరం జిల్లా), డిసెంబర్ 13 ప్రభాతవార్త:** విజయనగరం జిల్లా భోగాపురం మండలం లింగాలవలస ఎయిర్‌పోర్ట్ కాలనీలో దారుణ హత్య చోటుచేసుకుంది. ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధురాలు ముడసల అప్పయ్యమ్మను గుర్తు తెలియని దుండగులు హతమార్చి, ఆమె మెడలో ఉన్న నాలుగు తులాల బంగారు ఆభరణాలను దోచుకెళ్లారు. అదే విధముగా మృతురాలు ఇంటి పక్కనే ఉన్న వాటర్ ట్యాంక్ సమీపంలో మృతదేహం ఉండటం గమనార్హంగావుంది. కుటుంబ సభ్యులు తీరదయాత్రకు వెళ్లిన సమయంలో ఈ ఘటన జరిగినట్టు తెలిపారు. అప్పయ్యమ్మ మృతదేహం సమీపంలోని వాటర్ ట్యాంక్ వద్ద పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అలాగే పోలీసులకు సమాచారం అందించ డముతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దుండగులను గుర్తించి త్వరలో అరెస్ట్ చేస్తామని పోలీసులు తెలిపారు.ఈ ఘటనతో లింగాలవలస ఎయిర్‌పోర్ట్ కాలనీలో భయాందోళనలు నెలకొన్నాయి.

## ఎన్టీఆర్ జిల్లాలో సమసిపోని టిడిపి వర్గపోరు

### - ఎంపి కేశినేని నానిపై తిరువూరు ఎమ్మెల్యే శ్రీనివాసరావు ఆరోపణలు - అధిష్ఠానం చెప్పినా బేఖాతర్



**విజయవాడ, డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లాలో టీడీపీ వర్గపోరు సమసి పోలేదు.స్వయంగా టీడీపీ అధినేత చంద్రబాబు ఆదేశాలతో తిరువూరు ఎంఎల్‌ఏ కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాధ్(చిన్ని) నడుమ దాదాపు 18 నెలలుగా సాగుతుంది. రెండు వర్గాలు మీడియా సమావేశాల్లోను, సామాజిక మాధ్యమాల్లో నేరుగా ఆరోపణలకు దిగాయి.ఎప్పటికప్పుడు ఇరు వర్గాల మధ్య సఖ్యత కుదిరించేందుకు టీడీపీ అధిష్టానం ప్రయత్నం చేస్తుంది.విషయం పరిష్కారమయినట్లే అవుతుంది.మళ్ళీ రాజుకుంటుంది.ఎంపీ చిన్నికి కొలికలపూడికి మధ్య జరగుతున్న వర్గపోరులో పరోక్షంగా ఉన్నత సామాజిక వర్గ అహంభావం స్పష్టం ఉందని ఎంఎల్‌ఏ అనుచరులు బహిరంగంగా ఆరోపణలు సాగించాయి.ఈ వివాద పరిష్కారానికి వెసిన కమిటీలోను అవే వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వడం తనకు అన్యాయం జరుగుతుందని కొలికలపూడి వ్యాఖ్యానించినట్లు చెబుతున్నారు.అయితే ఈ వివాదంలో ఎంపీ కేశినేని చిన్ని వర్గీయులు తప్ప,ఆయన పెద్ద స్పందించి ప్రకటనలు చేసిన సందర్భాలు లేవు. ఈ క్రమంలో "నువ్వు దేనికి అధ్యక్షుడివి? పేకాట క్లబ్‌కా ? పేకాట కోసం ఆఫీస్ పెట్టావంటే నువ్వు నిజంగా రాయల్‌వ్హే అంటూ ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తన వాట్సప్ స్టేటస్‌లో పోస్టు పెట్టడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. 'కొండపర్వ గట్టు దగ్గర డే అండ్ నైట్ పేకాట మ్యాచ్ ఆడిస్తున్నావ్ అంటూ స్టేటస్‌లో వ్యాఖ్యలు పెట్టారు. ఈ పోస్టులు ఎవరినుద్దేశించో పెట్టారో అర్థంగాక టిడిపి శ్రేణులు జుట్టు పీక్కుంటున్నాయి. దీంతో తిరువూరు నియోజకవర్గ టిడిపిలో రచ్చ మరోసారి తారాస్థాయికి చేరినట్లయింది. విజయవాడ ఎంపి, టిడిపి నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) గ్రూపునకు చెందిన వారు ఇటీవల ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య వద్దకు వెళ్లి ఎంఎల్‌ఏ కొలికపూడి వ్యవహారశైలిపైనా, తిరువూరు నియోజకవర్గంలో పార్టీ దుస్థితిపైనా ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలోనే ఎంఎల్‌ఏ కొలికపూడి పైవిధంగా ఎంపి గ్రూపునకు చెందిన వారిపై స్పందించినట్లు ప్రచారం జరుగుతోంది. వర్ల రామయ్య వద్దకు వెళ్లిన వారిలో టిడిపి విస్సన్నపేట మండల అధ్యక్షుడు రాయల సుబ్బారావు కూడా ఉన్నారు. ఎంఎల్‌ఏ పెట్టిన పోస్టుపై రాయల సుబ్బారావు స్పందించి మీడియా ముందుకు వచ్చారు. తననుద్దేశించే ఎంఎల్‌ఏ పోస్టు పెట్టారని భావించిన ఆయన విస్సన్నపేటలో మీడియా సమావేశం పెట్టి కొలికపూడిపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. బెల్ట్ షాపులు లేకుండా చేస్తానని చెప్పి వైన్‌షాపు డీలర్ల నుండి ఎంఎల్‌ఏ డబ్బులు తీసుకున్నారని, గత ఏడాది సంక్రాంతి పండుగ సమయంలో కోడిపందేల బరుల వద్దకు వెళ్లి పందెందారుల నుండి ఎన్ని డబ్బులు తీసుకున్నారో అందరికీ తెలుసునని విమర్శిం చారు. గోపాలపురం క్వారీలో అక్రమంగా గ్రావెల్ తోలించారని ఆరోపించారు.

## ఏ రాష్ట్రంలో లేని విధంగా నూతన పారిశ్రామిక విధానం ఎపిలో ఉంది: మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయవాడ, డిసెంబరు 13,ప్ర భాత వార్తప్రతినిధి:** దేశం లో ఏ రాష్ట్రంలో లేని విధంగా నూతన పారిశ్రామిక విధా నాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఏపీ చాంబర్స్ బిజినెస్ ఎక్స్ పోలో మంత్రి మాట్లాడుతూ.. పాతికేళ్ళ క్రితం చంద్రబాబు ఎలా ఆలోచించారో చూశామని.. ఐటీకి భవిష్యత్తు ఉంటుందని, నాటి యువతను ప్రోత్సహించారని గుర్తుచేశారు. అవసరమైన మౌళిక సదుపాయాలను ఆ నాడు ఏర్పాటు చేశారని తెలిపారు. తాను ఐటీ రంగంలో 16 ఏళ్ళు రాణించానంటే చంద్రబాబు నాయుడు ఆనాడు ఏర్పాటు చేసిన విధానాలే కారణమని చెప్పుకొచ్చారు. ప్రతీ ప్రొడక్ట్ కూడా భారత సమాజంలో విక్రయించే అవకాశం ఉంటుందని.. ప్రపంచంలో వాడే ప్రతీ వస్తువు భారత్‌లో వినియోగిస్తారని తెలిపారు. భారత్ వైపు ప్రపంచం చూస్తోందన్నారు. భారత్‌లో పెట్టుబడులు ఎలా పెట్టాలని.. భారత్ మార్కెట్‌లో ఎలా అడుగు పెట్టాలనే దానిపై ప్రపంచ దేశాలు చూస్తున్నాయని వెల్లడించారు. ఈ మేరకు ఎన్డీఏ ప్రభుత్వం, ప్రధాని పని చేస్తున్నారని అన్నారు. డ్రోన్ టెక్నాలజీ, ఏరో స్పేస్, బయో టెక్నాలజీ ఇలా అనేక రంగాల్లో క్లస్టర్‌లను ఏర్పాటు చేశారని మంత్రి తెలిపారు. చంద్రబాబు నాయుడు పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా పని చేస్తున్నారన్నారు. చిన్న తరహా పరిశ్రమలు అన్నీ ఆ దిశగా అడుగులు వేయాలని.. పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని సూచనలు చేశారు. పెద్ద పరిశ్రమలు వచ్చే దగ్గర చిన్న తరహా పరిశ్రమలకు అవకాశాలు ఉన్నాయని.. వాటిని చిన్న తరహా పరిశ్రమల పారిశ్రామిక వేత్తలు వినియోగించుకోవాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తులకు భారత్‌లో మంచి డిమాండ్ ఉందన్నారు.

## ఇన్ సర్వీస్ వైద్యులకు డిఎన్‌బి సీట్ల కేటాయింపు

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** సర్వీసులో ఉన్న వైద్యుల కోసం (ఇన్ సర్వీస్) 2025-26 సంవత్సరానికి సంబంధించి డీఎన్‌బీ (డిప్లొమేట్ ఆఫ్ నేషనల్ బోర్డు) సీట్లు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మూడేళ్ళ కాలపరిమితితో కూడిన పోస్ట్ ఎంబీబీఎస్ డీఎన్‌బీ కోర్సుకు సంబంధించి విజయనగరంలోని వైద్యకళాశాలలకు ఆర్థోపెడిక్, నంద్యాల వైద్య కళాశాలకు ఎమర్జెన్సీ మెడిసిన్,అనకాపల్లిలో ఎబీజీ విభాగాల్లో ఒక్క సీటు కేటాయించింది. పోస్టు ఎంబీబీఎస్ రెండేళ్ళ డీఎన్‌బీ కోర్సుకు సంబంధించి రాష్ట్రం లోని 18 భోధనాస్పత్రుల్లో అనస్థీషియా-6,ఎబీజీ-5, పీడియాట్రిక్స్- 3,ఈఎన్‌టీ-2, ఆర్థోపెడిక్-5,మెడిసిన్-5,రేడియోలజీ-5 సీట్లు చొప్పున మొత్తం 27 సీట్లు కేటాయించింది. ఈ మేరకు వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్‌గౌర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మెడికల్ కౌన్సిల్ ఎన్నికల నిర్వహణకు ఆర్‌వో నియామకం ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఎన్నికల నిర్వహణకు సెకండరీ హెల్త్ డైరెక్టర్‌ను రిటర్నింగ్ అధికారిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఏపీ హైకోర్టు గత నెల 11న ఇచ్చిన ఆదేశాలకనుగుణంగా త్వరగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.

## జరీబు భూముల సమస్యలను నెల రోజుల్లో పరిష్కరిస్తాం : కేంద్ర మంత్రి పెమ్మసాని

**విజయవాడ,డిసెంబరు 13. ప్రభాతవార్తప్రతినిధి:** జరీబు భూముల సమస్యల పరిష్కారానికి నెల రోజుల సమయం పడుతుందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. నేల స్వభావంపై పరీక్షలు నిర్వహించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. సీఆర్డీఏ కార్యకలాపాలపై ఆయన సమీక్ష నిర్వహించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. సీఆర్డీఏ కార్యకలాపాలపై ఆయన సమీక్ష నిర్వహించి మాట్లాడారు.ఉండవల్లి లేఅవుట్ అభివృద్ధి ప్రారంభమైదని పేర్కొన్నారు. లంక జభూముల సమస్య కూడా పరిష్కారమైందని చెప్పారు. 7 వేల ప్లాట్ల రిజిస్ట్రేషన్ పెండింగ్‌లో ఉందని వివరించారు. 'భూ సమీకరణ చేయని భూముల్లో ప్లాట్లు పొందిన వారి సమస్య పెండింగ్‌లో ఉంది. అక్కడ రైతులతో ఎంఎల్‌ఏ మంత్రి మాట్లాడాక భూసేకరణకు వెళ్తాం.వేరే చోట్ల ప్లాట్లు కావాలని అడిగిన వారికి లాటరీ ద్వారా కేటాయించే చర్యలు తీసుకుంటాం.పెద్ద పాల్లట్లు పొందేవారు కొంత సమయం వేచి ఉండాలి. కమర్షియల్ ప్లాట్లలో వాస్తు ప్రకారం ఉండాలని కొందరు అడిటారు. 7 ఎకరాల మేర ప్లాట్లు మార్చాల్సి ఉంటుంది. రైతులు మళ్ళీ వాస్తు పేరిట రావొద్దని కోరుతున్నాం. 26 గ్రామాల్లో అభివృద్ధి పనుల డీపీఆర్‌లు సిద్ధం చేస్తున్నాం.వారంలో డీపీఆర్‌లు సిద్ధం చేసి నెలాఖరులోగా పనులు ప్రారంభిస్తాం. సామాజిక అభివృద్ధిలో భాగంగా కమ్యూనిటీ హాళ్ళు,శ్మశానాలు నిర్మిస్తాం.వీటికి భూమి, నిధులు సమకూరుస్తున్నాం.

## ఇడబ్ల్యుఎస్, కాపు వర్గాలకు క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీల ఏర్పాటు : మంత్రి ఎస్.సవిత



**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ తరహాలో అన్ని ఇడబ్ల్యుఎస్, కాపు వర్గాలకు క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయనున్నట్లు బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. ఇడబ్ల్యుఎస్, కాపు కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లతో రాష్ట్ర సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 201419ల మధ్య ఇడబ్ల్యుఎస్ సామాజిక వర్గాల కోసం అమలు చేసిన అన్ని పథకాలను తిరిగి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆర్యవైశ్యులు కోరిన విధంగా కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణ దినాన్ని అధికారిక కార్యక్రమంగా నిర్వహించామన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేయనున్న ఎంఎస్‌ఎంఇ పార్కుల్లో ఇడబ్ల్యుఎస్ సామాజిక వర్గాలకు ప్రాధాన్యమిస్తున్నట్లు వెల్లడించారు. వివిధ పథకాల అమలులో భాగంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఇడబ్ల్యుఎస్ కార్పొరేషన్‌లకు కూటమి ప్రభుత్వం రూ.10,608.61 కోట్లు కేటాయించిందన్నారు. వాటిలో ఇబిసిలకు రూ.915.28 కోట్లు, కమ్మ కార్పొరేషన్‌కు రూ.1,711.42 కోట్లు, క్షత్రియ కార్పొరేషన్‌కు రూ.1,946.36 కోట్లు, క్షత్రియ కార్పొరేషన్‌కు రూ.260.20 కోట్లు, కాపు కార్పొరేషన్‌కు రూ.4,884.83 కోట్లు, ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు రూ.545.05 కోట్లు, బ్రాహ్మణ కార్పొరేషన్‌కు రూ.345.46 కోట్లు కేటాయించామని తెలిపారు. కాపుల అభ్యున్నతి కోసం సీఎం చంద్రబాబు పెద్దపీట వేస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. 201419లో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం రూ.172 కోట్లతో మంజూరు చేసిన 13 జిల్లా స్థాయి కాపు భవనాలను, 487 మినీ కాపు భవనాలు/కాపు కమ్యూనిటీ హాళ్లను గాలి కొదిలేసిందన్నారు.

### శేషవస్త్రం కొనుగోలు టెండరు రద్దు - నూతనంగా కొనుగోలుకు అనుమతి

**తిరుమల,డిసెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనంలో భాగంగా ప్రముఖులు, దాతలు, ఆర్జితసేవల భక్తులకు కల్పించే వేదాశీర్వచనంకోసం పట్టుశేషవస్త్రాల సరఫరా టెండర్‌ను టిటిడి రద్దుచేసింది. ఆ స్థానంలో కొత్తవారికి అవకాశం ఇచ్చి అసలైన పట్టువస్త్రాల కొనుగోలుపై దృష్టి సారించింది. గత కొన్నేళ్ళుగా పట్టుదుప్పట శేషవస్త్రంకు

బదులు పాలిస్టర్‌తో తయారైన వస్త్రం సరఫరాతో నగరి ఏకాంబరకుప్పానికి చెందిన విఆర్‌ఎస్ ఎక్స్‌పోర్ట్స్ టెండర్‌ను బోర్డు రద్దుచేసింది. ప్రస్తుతానికి అందుబాటులో ఉన్న వస్త్రాలతోనే వేదాశీర్వచనం చేయాలని నిర్ణయించింది. అంతేగాక పలు సంస్థలతో టిటిడి అధికారులు సంప్రదింపులు చేస్తున్నారు. నకిలీ వస్త్రాలు సరఫరా చేయడంతోనే ఈ చర్యలు తీసుకుంది.

## ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరులో కిడ్నీ వ్యాధుల నియంత్రణకు చర్యలు

### - ఎ.కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని నాలుగు పడకల డయాలసిస్ కేంద్రం ద్వారా సేవలు : జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. ఎం.సుహాసిని

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఎ.కొండూరులో కిడ్నీ వ్యాధుల నియంత్రణకు విస్తృత, నిరంతర ఆరోగ్య చర్యలు చేపడుతున్నామని ఆ శాఖ జిల్లా అధికారి డాక్టర్ ఎం. సుహాసిని తెలిపారు.రోగుల జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలుచేస్తున్నామన్నారు.ఈ చర్యల కారణంగానే సీకేడీ వ్యాధి తీవ్రత తగ్గిందని గ్రామస్థాయిలోనే వ్యాధికి జీవనాధార చికిత్సలు అందుబాటులో ఉన్నాయని.. ఎ.కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని నాలుగు పడకల డయాలసిస్ కేంద్రం ద్వారా సేవలు అందుతున్నాయన్నారు. ప్రస్తుతం ఇక్కడ 26 మంది రోగులు ఈ సేవలు పొందుతున్నారన్నారు. విజయవాడకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే రోగులు ఇక్కడ సేవలు పొందుతున్నారన్నారు. ప్రతి డయాలసిస్ రోగికి ప్రభుత్వం ద్వారా నెలకు రూ. 10 వేల ఆర్థిక సహాయం అందుతోందన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు సమగ్ర వైద్య పర్యవేక్షణ అందించేందుకు నెఫ్రాలజిస్ట్ ఓపీ సేవలను విస్తరించినట్లు తెలిపారు. ఈ సేవల ద్వారా రోగులకు నేరుగా నిపుణుల సలహాలు, చికిత్స మార్గదర్శకాలు, మందుల సర్దుబాటు, అవసరమైన సూచనలు అందుతున్నాయని.. దీనివల్ల వ్యాధి తీవ్రతను తొలిదశలోనే గుర్తించి నియంత్రించే అవకాశం పెరిగిం దన్నారు. జిల్లా కలెక్టర్ వారి మార్గ నిర్దేశనంతో ఎ.కొండూరు ప్రాంతంలో వైద్య ఆరోగ్య శాఖతో పాటు సమన్వయ శాఖల అధికారుల బృందాలు నిరంతర పర్యవేక్షణలో ప్రత్యేక సర్వేలు నిర్వహిస్తు న్నట్లు డీఎంహె చ్వో తెలిపారు. మొదటి సర్వేలో 242 కేసులను గుర్తించగా.. ఇటీవలి సర్వే నాటికి ఈ సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. నిరంతర మందుల వినియోగం, జీవనశైలి మార్పులు, వైద్య పర్యవేక్షణ వల్ల కొందరు రోగులు పూర్తిగా కోలుకోగా, మరికొందరిలో వ్యాధి తీవ్రత తగ్గిందని వివరించారు. డయాలిసిస్ అవసరమైన రోగుల సంఖ్య స్థిరంగా ఉండటం చికిత్సల ప్రభావం ఇచ్చిన ఫలితాలకు నిదర్శనమన్నారు. మూత్రపిండ వ్యాధిగ్రస్తులకు అవసరమైన మందులు, పోషక సప్లిమెంట్లు పూర్తిగా ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. అవసరమైన వారికి ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు నిర్వహిస్తూ రోగుల ఆరోగ్య స్థితిని సమగ్రంగా పరిశీలిస్తుమన్నారు. డయాలిసిస్, ఇతర చికిత్సల కోసం రోగులకు ప్రత్యేక రవాణా సౌకర్యం అందుబాటులో ఉంది.



కిడ్నీ వ్యాధిగ్రస్తులను పరామర్శిస్తున్న ఎన్టీఆర్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. ఎం.సుహాసిని

# మైనర్ బాలికను మాదక ద్రవ్యాల ఉచ్చులోకి లాగిన వారిపై కఠిన చర్యలు: ఈగల్ ఐజి ఎకె రవికృష్ణ



**గుంటూరు ఈస్ట్ క్రైమ్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** మైనర్ బాలికకు, ఆమె కుటుంబానికి పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా సమగ్ర దర్యాప్తు చేపట్టి, నిందితులకు సత్వర శిక్ష పడే విధంగా చర్యలు తీసుకుంటామని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ వెల్లడించారు. లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్నబజార్ ప్రాంత నివాసితులైన ఒక దంపతుల కుమార్తె (మైనర్) ఇంటర్మీడియట్ చదువుచుండగా, ఆమెకు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయమైన ఇద్దరు యువకులు ప్రేమ పేరుతో ఆమెను నమ్మించి, మాదక ద్రవ్యాల మత్తుకు అలవాటు చేసి, వాటికి బానిసగా మార్చినట్లు ప్రాథమిక విచారణలో వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనతో తీవ్ర మానసిక ఆవేదనకు గురైన బాలిక తల్లి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా, గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను వెంటనే గుంటూరు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే ఈగల్ ఐజీ శ్రీ ఏ.కే. రవికృష్ణ, గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, గుంటూరు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి, డ్యూటీలో ఉన్న వైద్యుల నుంచి బాధితురాలి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె ఆత్మహత్యాయత్నానికి గల కారణాలపై వివరాలు తెలుసుకుని, బాధ్యులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని బాధిత కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. అదేవిధంగా డ్రగ్స్‌కు బానిసైన మైనర్ బాలికకు అవసరమైన కౌన్సెలింగ్ నిర్వహించి, డీఅడిక్షన్ కేంద్రం ద్వారా చికిత్స అందించి ఆమె సాధారణ స్థితికి చేరుకునేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈగల్ ఏ.కే. రవికృష్ణ మాట్లాడుతూసోషల్ మీడియా ద్వారా మైనర్ విద్యార్థినిని మాదక ద్రవ్యాల ఉచ్చులోకి లాగిన ఘటన అత్యంత తీవ్రమైనదని, ఈ కేసులో బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ తన మాట వినడం లేదని బాలికను ఆమె తల్లి వారించే సరికి బాలిక ఆమెపై తిరగబడిందని, అదే విధంగా ఆమె కొంతకాలంగా డ్రగ్స్ తీసుకుంటుందని తెలుసుకుని ఆ మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం జరిగింది.ఆ బాలికకు డ్రగ్స్ ఎక్కడ నుండి వస్తున్నాయి?, ఎవరు ఇస్తున్నారు? అనే కోణంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి విచారించడం జరుగుతుందన్నారు. గడిచిన మూడు నెలల్లో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు సేవిస్తున్న సుమారు 150 మందిని గుర్తించి, వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది.ఈ కేసుల్లో మాదక ద్రవ్యాలు ఎక్కడ నుండి వస్తున్నాయి?, ఎవరు తెస్తున్నారు?, ఎవరు విక్రయిస్తున్నారు? అనే కోణంలో దర్యాప్తులు జరుపుతూ బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయడం జరుగుతుంది కొన్ని కాలేజీల్లోని విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని మాకు సమాచారం ఉంది.

# వైభవంగా భవానీ దీక్షల విరమణ ఉత్సవాలు



**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 13, ప్రభాత వార్త :** మూడోరోజు భవానీ దీక్షలు విరమణ ఉత్సవాలు వైభవోపేతంగా కొనసాగుతున్నాయి. శనివారం దీక్షధారులు భక్తుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. వారికి సరైన వసతులు, సౌకర్యాలు అందేలా ఇఒ, చైర్మన్ పాలకమండలి , అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు. భక్తిశ్రద్ధలతో దీక్షాధారులు ఇరుముడులను శిరస్సున ధరించి దుర్గమ్మవారి ఆలయానికి జై దుర్గా... జైజై దుర్గా నామస్మరణతో చేరుకున్నారు. అక్కడ అమ్మవారికి ఇరుముడులు భక్తితో సమర్పించుకున్నారు. శ్రీ అమ్మవారు దీక్షల సందర్భంగా అమ్మవారి ప్రత్యేక పూల అలంకరణతో భక్తులను అనుగ్రహించారు.

– మూడోరోజు ఆదాయం: దుర్గమ్మవారి ఆలయంలో శ్రీ భవానీ దీక్షల విరమణల సందర్భంగా ప్రసాదాల అమ్మకాలు, కేశఖండన తదితరాల ద్వారా మొత్తం రు,62,09,425ల ఆదాయం లభించిందని ఇఒ తెలిపారు. అదేవిధంగా రెండోరోజైన శుక్రవారం రు.72,16,431ల ఆదాయం లబించిందన్నారు.

# వికసిత్ భారత్ 2047 సాధనకు విద్యారంగంలో ఉపాధ్యాయుల పాత్ర గురుతరం:సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ




ఆంధ్రప్రదేశ్ ప్రాంత అభ్యాస వర్గ (స్టేట్ ఫ్యాకల్టీ ట్రైనింగ్) కార్యక్రమంలో మాట్లాడుతున్న వీవీ లక్ష్మీ నారాయణ

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** వికసిత భారత 2047 సాధనకు విద్యారంగంలో ఉపాధ్యాయుల పాత్ర గురుతరమని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్, వీవీ లక్ష్మీ నారాయణ అన్నారు. తాడేపల్లి, వడ్డేశ్వరం లోని కే ఎల్ విశ్వవిద్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన అ ఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షి క్ మహాసంఘ్ (ఏబీఆర్ఎస్ఎం), ఆంధ్రప్రదేశ్ ప్రాంత అభ్యాస వర్గ (స్టేట్ ఫ్యాకల్టీ ట్రైనింగ్) కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... విద్యార్థులను తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర తరగతి నుండి మొదలవుతుందని ప్రాచీన గురు శిష్య విధానం ఎప్పటికీ అనుసరణీయమని, విశేషమైందని అన్నారు. భారత్ అంటేనే సూర్య కాంతి, జ్ఞాన కాంతిల సమ్మేళనం అన్నారు. వేదాల స్ఫూర్తితో విద్యార్థులను జ్ఞాన సముపార్జన దిశగా ప్రోత్సహించాలన్నారు. గురు శిష్య పరంపర విశేషమైందని విద్యార్థులలో ప్రశ్నించే అలవాటును కలగ చేయాలన్నారు. తర్కం, మీమాంస, భారతీయతత్వం లో ఇమిడి ఉన్నాయన్నారు. విద్యా ర్థులను చైతన్యవంతులుగా మార్చుతూ ధర్మబద్ధమైన జీవనం ఎలా ఉంటుందో చెప్పాలన్నారు. ఆలోచనా పరిధిని విస్తృతం చేయాలన్నారు. మాతృ భాషను వాడుక భాషనుఅలవరు చుకో వడం అత్యవసరమన్నారు.. పిల్లల్లో సృజనాత్మక శక్తి పెంపొం దించాలి, కొత్తగా ఆలోచించడం అవసరం, విలువలు, నైతికత జీవనసాఫల్యతకు ఎంత అవసరమో మార్గదర్శనం చేయవలసిన అవసరం ఉంది అని లక్ష్మీ నారాయణ అన్నారు. కే ఎల్ యు వీసీ ప్రొఫెసర్ రాజశేఖర్ రావు మాట్లాడుతూ దేశానికి ఉపాధ్యాయులు అందరూ జాతీయ స్ఫూర్తితో పాటు తమ సబ్జెక్టులో అద్భుతమైన నైపుణ్యాలు కలిగి ఉండి విద్యార్థులు తమ సబ్జెక్టులలో ప్రతిభ కనబరచే విధంగా పనిచేయాలని కోరారు. ఏబీఆర్ఎస్ఎం జాతీయ కార్యదర్శి, ప్రధాన వక్త గుంత లక్ష్మణ్ జీ మాట్లాడుతూ దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అగ్రగామి ఉపాధ్యాయ సంస్థ అని, భారతదేశంలో ప్రాథమిక దశ నుండి ఉన్నత విద్యా సంస్థల వరకు 15 లక్షల మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని తెలియజేశారు. దేశ సంస్కృతి, సాంప్రదాయాలు,ఆచారాలు ,విలువలు, మానవీయత ఆధారంగా విద్యా విధానము ముందుకు వెళ్లాలని తద్వారా మాత్రమే భారత విశ్వ గురువుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ కే. మధుమూర్తి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 2047 నాటికి భారతదేశాన్ని విశ్వ గురువు గా మార్చడములో ముఖ్యంగా విద్యా వ్యవస్థ, ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. పరిశ్రమ, వ్యవసాయం, గృహని ర్మాణం, ఆరోగ్యం వంటి రంగాలలో దేశాభివృద్ధికి, సమాజ అవసరాలకు సరిపోయేలా భారతీయ విద్యా వ్యవస్థను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం జాతీయ విద్యా విధానం 2020 తీసుకువచ్చిందని మరియు మరిన్ని ఉద్యోగాలను సృష్టించడం, దేశంలో పేదరికాన్ని నిర్మూలించడం లక్ష్యంగా పని చేస్తుందన్నారు. భారతీయ విద్యా వ్యవస్థను ఆధునీకరించడం లో ప్రాచీన భారతీయ విజ్ఞాన వ్యవస్థ మరియు భారతీయ వారసత్వాన్ని గుర్తించాలన్నారు. వికసిత్ భారత్ ,స్వర్ణాంధ్ర సాధన లో నూతన జాతీయ విద్యా విధానం ప్రముఖమైన పాత్ర పోషిస్తుందని తెలియజేశారు. డిగ్రీ ,ఇంజనీరింగ్ , ఇంటర్మీడియట్ కళాశాలలు, రాష్ట్ర, మరియు కేంద్రీయ విశ్వవిద్యాలయాలు. ఇతర ఉన్నత విద్యా సంస్థల నుండి 200 మంది ప్రతినిధులు రాష్ట్ర అభ్యాస వర్గకు హాజరయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎబిఆర్ ఎస్ఎం ప్రొఫెసర్ డిఎస్వవిఎస్ బాల సుబ్ర మణ్యం, డాక్టర్ సంధ్య అధూరి, రాష్ట్ర మహిళా

# ఇంధన సంరక్షణలో ఎపికి నాలుగోసారి పురస్కారం

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ వెల్లడి

## అవార్డు అందుకోనున్న ఎపి ఎస్పీడిసిఎల్ సిఎండి శివశంకర్



**విజయవాడ, డిసెంబర్ 13,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం మరోసారి ఎనర్జీ ఎఫిషెన్సీ రంగంలో దేశవ్యాప్తంగా తన ప్రతిభను చాటి చెబుతూ వరుసగా నాలుగో ఏడాది ప్రతిష్ఠాత్మక జాతీయ ఇంధన సంరక్షణ అవార్డుని సాధించిందని, ఇది రాష్ట్రం ఇంధన సంరక్షణ, ఇంధన సామర్థ్య అభివృద్ధి రంగాలలో స్థిరంగా ముందుకు సాగుతున్న పురోగతిని ప్రతిబింబించే అసాధారణమైన మైలురాయి అని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ పేర్కొన్నారు. జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డుల ప్రకటనలో భాగంగా, ఏపీకి జాతీయ స్థాయిలో ప్రథమ అవార్డు లభించిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఈ అరుదైన విజయంతో ఆంధ్ర ప్రదేశ్ దేశంలోనే అత్యంత సృజనాత్మకంగా, అన్ని రాష్ట్రాలకు రోల్ మోడల్ గా ఇంధన సామర్థ్యాన్ని పెంపొందిస్తున్న రాష్ట్రంగా నిలిచిందని చెప్పారు. రాష్ట్రం లోని ప్రభుత్వ భవనాలు, పారిశ్రామిక, మునిసిపల్, వ్యవసాయ, డిస్కం, రవాణా వంటి అన్ని ప్రధాన రంగాలలో రాష్ట్రం ఇంధన సామర్థ్య కార్యక్రమాలలో పురోగతి కనబరచడంతోనే నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు–2025లో గ్రూప్॥ విభాగంలో మొదటి స్థానంలో నిలిచి అవార్డు కైవసం చేసుకుందని కె విజయానంద్ వివరించారు. విద్యుత్ రంగం సాధిస్తున్న పురోగతి లోను, విద్యుత్ ఆదా లో రాష్ట్రం సాధించిన ఈ విజయం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి, గొట్టిపాటి రవికుమార్ గారి సహాయ సహకారాలు ఉన్నాయని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలిపారు. సమగ్ర, విస్తృత, ప్రభావవంతమైన విద్యుత్ ఆదా (ఎనర్జీ కన్జర్వేషన్) కార్యక్రమాలను రాష్ట్రంలో అమలు చేయడంలో దేశంలోనే అగ్రస్థానంలో ఏపీ ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పాటు ప్రజల పూర్తి సహకారం తోనే జాతీయ స్థాయిలో ఈ గుర్తింపు సాధ్యమయ్యిందని తెలిపారు.నాలుగేళ్ల వరుసగా ఈ ప్రతిష్టాత్మక అవార్డు సాధించడం ద్వారా రాష్ట్రం యొక్క ఇంధన సంరక్షణ సామర్థంలో ఉన్న సంస్థాగత బలం , నిరంతర కృషి కి నిదర్శనమని, ఈ సందర్భంగా ఏపీఎస్ఈసిఎం సిఈఓ ఎస్. నాగలక్ష్మి , ఎస్ఈసిఎం బృందాన్ని , సంబంధిత ప్రభుత్వ శాఖలను సిఎస్ అభినందించారు. జాతీయ ఇంధన సంరక్షణ దినోత్సవం సందర్భంగా

ఈ నెల 14 న న్యూ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏపీఎస్ఈసిఎం కు జాతీయ అవార్డును ప్రదానం చేయనున్నారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలిపారు . ఈ అవార్డు స్వీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏపీఎస్పీడీసిఎల్ సిఎండీ ఎల్. శివశంకర్ ని రాష్ట్ర ప్రతినిధిగా నామినేట్ చేసారు.

## 15న జరగాల్సిన జిల్లాస్థాయి పిజిఆర్ఎస్ రద్దు

**విజయవాడ (గన్నవరం), డిసెంబర్ 13, ప్రభాతవార్త :** ఈనెల 15వతేదీ సోమవారం విజయవాడలోని ఎన్‌టిఆర్ జిల్లాకలెక్టర్ కార్యాలయంలో జరగాల్సిన జిల్లాస్థాయి పిజిఆర్ఎస్‌ను రద్దు చేస్తున్నట్లు జిల్లా ఇన్‌చార్జీకలెక్టర్ ఎస్.ఇలక్కియ తెలిపారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై భవానిదీక్షల విరమణ కార్యక్రమం సోమవారం వరకు కొనసాగనున్నందున జిల్లా అధికార యంత్రాంగం మొత్తం భవానిదీక్షల కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నందున ప్రజాసమస్యల పరిష్కారవేదిక( పిజిఆర్ఎస్)ను రద్దుచేస్తున్నట్లు చెప్పారు. తదుపరి సోమవారం నుండి యధావిధిగా పిజిఆర్ఎస్ కార్యక్రమం జరుగుతుందని, అర్జీదారులు తమ అర్జీలను మీకోసం వెబ్‌సైట్‌లోనూ నమోదు చేయవచ్చని సూచించారు. నమోదైన అర్జీల స్థితి, సమాచారం కోసం 1100 నెంబర్‌కు ఫోన్‌చేసి తెలుసుకోవచ్చని సూచించారు.

## ఎన్‌టిఆర్‌జిల్లాలో 79,503 మెట్రిక్‌టన్నుల ధాన్యం కొనుగోలు

**విజయవాడ (గన్నవరం), డిసెంబర్ 13, ప్రభాతవార్త :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ఎన్‌టిఆర్ జిల్లాలో రైతుల వద్దనుండి 79,503మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఈఏడాది మొత్తం 1,50,000మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్దేశించగా జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన రైతుసేవాకేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 10,514మంది రైతుల నుండి 79,503 మెట్రిక్‌టన్నుల ధాన్నాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసినట్లు జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యానికి రూ.160.62కోట్ల నగదును రైతులకు చెల్లించినట్లు వివరించారు. ధాన్యం కొనుగోలు చేసిన 24గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమచేస్తున్నట్లు చెప్పారు. జిల్లాపై తుఫాన్ ప్రభావం ఉండటంతో కల్లాలోని ధాన్యాన్ని నేరుగా కొనుగోలు చేయటంతోపాటు, 2,200 టార్పాలిన్‌లను రైతులకు ఉచితంగా అందించినట్లు చెప్పారు. ధాన్యం కోనుగోలులో రైతులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు అధికారులు వివరించారు.

# కోనలో వైభవంగా పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం



**రాపూరు (నెల్లూరు), డిసెంబర్ 13, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4.30కి స్వామి వారి మూలమూర్తికి అభిషేకం, గోపూజ, పూలాంగి సేవ నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులైన ఆధిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్లతో వేదపండితులు,వేద మంత్రోచ్ఛరణలతో స్వామి వారి కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు.సాయంత్రం స్వామి,అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన,వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ సూపరిడెంట్ పాలవల్లి లక్ష్మీ నారాయణ,సిబ్బంది నరసింహ, వెంకటసుబ్బయ్య, తదితరులు పర్యవేక్షించారు.స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చక స్వామి గుండ్లూరు శశి స్వామి, అర్చక స్వాములు మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలాజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.

# సురక్షితంగా గమ్యం చేరిన బస్సు ప్రమాద బాధితులు

## బాధితులకు అండగా నిలిచిన ఎపి ప్రభుత్వం

**చింతూరు డిశంబర్ 13 ప్రభాతవార్త** మన్యం ప్రాంతానికి అనుకోని అతిధులుగా వచ్చి ,వారు ప్రయాణిస్తున్న బస్సు ప్రమాదానికి గురై ఆ బస్సులో ప్రయాణిస్తున్న యాత్రికులు 9 మంది మృతిచెందటం,మరో 21 మంది గాయపడటం చాలా భాధాకరం.ఈ ఘటన చింతూరు –మారేడుమిల్లి ఘాట్‌లో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన విషయం అందరికి తెలిసింది.ప్రమాదం జరిగిన వెంటనే ఎపి ప్రభుత్వం స్పందించి ,భాధితులకు అండగా నిలబడి వారిని ఆదుకోవటంలో ప్రభుత్వం,అధికారులు చేపట్టిన చర్యల పట్ల ప్రతి ఒక్కరు సంతృప్తి వ్యక్తం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాద ఘటనపై దిగ్భ్రాంది వ్యక్తం చేస్తూ హూటా హూటిన హోమ్ మంత్రి అనిత,జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మడి సంధ్యారాణి,రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ,రంపచోడవరం యంయల్ఏ మిరియాల శిరీషదేవిని ఘటన స్థలానికి పంపించి,క్షతగాత్రులను పరమర్శించి వారికి మెరుగైన వైద్యసేవలు అందేలా చేపట్టిన చర్యల పట్ల క్షతగాత్రులతో పాటు స్థానికులు ప్రభుత్వ చర్యలను అభినందించారు.క్షతగాత్రులతో నిండిన చింతూరు ఏరియా ఆసుపత్రిలో ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి కోటి రెడ్డి,డిప్యూటి డియం అండ్ హెచ్ ఒ పుల్లయ,ఆసుపత్రి వైద్యులు ,సిబ్బంది సేవలను అధికారులు కొనియాడారు.బస్సు ప్రమాదం తెల్లవారుజామున 3గం॥జరిగింది.ఘాట్ రోడ్డులో ఆ సమయంలో పెద్దగా రకపోకలు ఉండవు.ఉదయం 5గం॥ల ప్రాంతంలో చింతూరు యస్.ఐ.రమేష్‌కు ఘాట్ రోడ్డులో బస్సు ప్రమాదం జరిగిందని,చాలా మంది ప్రయాణికులు మృతిచెందినట్టు సమాచారం అందింది.దాంతో వెంటనే స్పందిన ఆయన 108కు సమాచారం అందించి విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేశారు.

చింతూరు సి.ఐ.గోపాల కృష్ణ,చింతూరు యస్.ఐ.రమేష్,మోతుగూడెం యస్.ఐ.సాధిక్ తమ సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకోని బస్సుఅద్దాలు పగలగొట్టి ప్రమాద భాధితులను బస్సు నుండి బయటకు తీసి చాలామంది ప్రాణాలను రక్షించారు.అప్పటికే 9మంది ప్రాణాలు కోల్పోవటం చాలా భాధకారం.విషయం తెలుసుకున్న చింతూరు ఐటిడిఎ పివో శుభం నోక్వాల్,చింతూరు ఎయస్‌పి హేమంత్ ఘటన స్థలానికి చేరుకోని పోలీసులు,ఐదు 108ల సహాయంతో క్షతగాత్రులను,మృతదేహాలను చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# తల్లి,కూతుళ్ల మధ్య డ్రగ్స్ వివాదం- తల్లి ఆత్మహత్యాయత్నం

**గుంటూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:** తల్లి, కూతుళ్ల మధ్యలో డ్రగ్స్ వివాదాన్ని రేపాయి. కూతురు చెప్పిన మాట వినటం లేదని తల్లి ఆత్మహత్యాయత్నానికి పాల్పడమే కాకుండా కూతురు డ్రగ్స్ బానిసైందని ఫిర్యాదు చేయడం కలకలం రేపింది. కూతురు మాత్రం ఇష్టం లేని పెళ్లి చేస్తున్నారని ఆరోపిస్తుంది. దీంతో ఉన్నతాధికారులు రంగంలోకి దిగి కేసు దర్యాప్తు చేపట్టారు. గుంటూరు ఆర్టిసి కాలనీకి చెందిన స్వప్న,రాజేష్ దంపతులకి ఇంటర్ మొదటి ఏడాది చదువుతున్న కుమార్తె ఉంది. స్వప్న హైదరాబాద్‌లో యాంకర్‌గా పనిచేస్తుంది. అయితే కొన్ని రోజులుగా కుమార్తె ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండటంతో ఆమెపై తల్లి దండ్రులు దృష్టి పెట్టారు. ఈ క్రమంలోనే కూతురికి కౌశిక్ అనే యువకుడితో పరిచయం ఉన్నట్లు తేలింది. ఇన్ స్టాలో పరిచయమైన కౌశిక్‌తో మైనర్ చనువుగా ఉన్నట్లు గుర్తించారు. ఈక్రమంలోనే తమ కుమార్తెకు పెళ్లి చేసేందుకు సిద్ధమయ్యారు. అయితే తల్లిదండ్రుల పెళ్లి చేసుకునేందుకు భూమిక ఇష్టపడలేదు. దీంతో శుక్రవారం రాత్రి భూమిక ఫోన్ తీసుకున్న తల్లిదండ్రులు తమ కుమార్తె డ్రగ్స్‌కు బానిసైనట్లు గుర్తించారు. తప్పుడు మార్గంలో ప్రయాణిస్తుందని తనతో గొడవకు దిగారు. తల్లిదండ్రులను టీనేజర్ ఎదిరించి మాట్లాడటంతో తల్లి కుమార్తెను కొట్టింది. ఇద్దరి మధ్య వివాదం మధ్య వివాదం ముదరడంతో మనస్థాపానికి గురైన తల్లి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆమెను గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుమార్తెను డ్రగ్స్ కు బానిస చేసి ఆమెతో చనువుగా ఉంటూ డ్రగ్స్ వినియోగిస్తున్న వీడియోస్ కూడా ఉన్నట్లు తల్లిదండ్రులు ఆరోపించారు. ఈ క్రమంలోనే ఈ పిర్యాదుపై పోలీసు శాఖ అప్రమత్తమైంది. జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న తల్లి స్వప్నను ఈగిల్ చీఫ్ ఆకే రవికృష్ణ, గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పరామర్శించారు. ఇద్దరి స్టేట్‌మెంట్స్ తీసుకున్నామని కేసును దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు చెప్పారు. స్వప్న కుమార్తె డ్రగ్స్ తీసుకున్నట్లు ప్రాథమిక సమాచారం ఉన్నట్లు ఎస్పీ వకుల్ జిందాల్ చెప్పారు. కేసు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసిన తర్వాత వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

# డిజిటల్ మోసగాళ్లు అరెస్ట్

**ఆకివీడు ( పశ్చిమ గోదావరి జిల్లా ప్రతినిధి )** గత కొంతకాలంగా డిజిటల్ అరెస్ట్ పేరిట సైబర్ మోసాలకు పాల్పడుతూ లక్షలు కాజేస్తున్న సైబర్ నేరగాళ్లను పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు పోలీసులు అరెస్టు చేశారు. పశ్చిమగోదావరి జిల్లాలో సంచలనంగా మారిన ఈ సంఘటనను సవాలుగా తీసుకున్న పోలీసులు జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి ఆధ్వర్యంలో ఆకివీడు సీఐ వి జగదీశ్వరరావు, భీమవరం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం నాగరాజులు నాలుగు బృందాలుగా ఏర్పడి బ్యాంక్ లావాదేవీల విశ్లేషణ, సాంకేతిక ఆధారాలు, అంతర్ రాష్ట్ర దర్యాప్తుల ద్వారా ఈ కేసులో పురోగతి సాధించారు. ఈ మేరకు శనివారం నలుగురు నిందితులను అరెస్టు చేశారు. కేసు వివరాల్లోకెళితే ఆకివీడు పట్టణానికి చెందిన ఓ మహిళా రిటైర్డ్ హైస్కూల్ హెడ్ మాస్టర్ ను లక్ష్యంగా చేసుకొని సైబర్ నేరగాళ్లు తాము పోలీసు అధికారులమంటూ ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్లు అనధికారికంగా ఉపయోగించి అక్రమాలకు పాల్పడ్డారంటూ దీనికై మీ మీద అరెస్టు వారెంట్ విడుదలయిందని నకిలీ పత్రాలను పంపించి బెదిరింపులకు పాల్పడ్డారు. దీనికి డిజిటల్ అరెస్ట్ అనే నూతన పదాన్ని ఉపయోగించారు. దీంతో మానసికంగా భయపడిన మహిళ తనకు చెందిన మూడు ఖాతాల నుంచి సైబర్ నేరగాళ్లకు చెందిన తొమ్మిది ఖాతాలకు 93,25,000 బదిలీ చేశారు. చివర్లో అనుమానంతో డిజిటల్ అరెస్ట్ లేఖను విచారించగా తాను మోసపోయినట్లు గమనించారు. ఈ విషయమై ఆకివీడు పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేయగా శనివారం నలుగురు నిందితులను అరెస్టు చేశారు. అయితే ఇందులో మరికొంతమంది వ్యక్తులు ఉన్నట్లుగా ఆకివీడు సీఐ జగదీశ్వరరావు తెలిపారు. ఇంతవరకు వీరినుంచి 7,34, 240 రూపాయిలు రికవరీ చేశామని, మిగతా సొమ్ము కూడా రాబట్టే ప్రయత్నాల్లో ఉన్నామన్నారు. ఈ సందర్భంగా సీఐ జగదీశ్వరరావు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల నుంచి వచ్చే ఫేక్ కాల్స్ కోర్టు నోటీసులు డిజిటల్ అరెస్ట్ వారెంట్లో అంటూ వస్తే నమ్మవద్దని వాళ్ళు అడిగినట్లు డిపాజిట్ కోసం డబ్బు పంపవద్దని, వారి పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలని హెచ్చరించారు. ఈ కేసులో పురోగతి సాధించడానికి సహకరించిన ఎస్సైలు సిహెచ్ నాగరాజు, ఎండి నజీరుల్లా, ఎన్ శ్రీనివాసరావు, వంశీ, రెహమాన్, వీర్రాజులను పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి అభినందించారు.

# ఆధునిక విజ్ఞాన శాస్త్రాలకు న్యాయశాస్త్రమే అసలైన దిక్సూచి

## వైస్ ఛాన్సలర్ డాక్టర్ వెంకట్రావు

**తిరుపతి విద్య, డిసెంబర్ 13 ప్రభాతవార్త** సంప్రదాయ సామాజిక శాస్త్రాల నుంచి వర్తమాన సమాజంలో ప్రాధాన్యత పెరుగుతున్న కృత్రిమ మేధ (ఏ ఐ), సైబర్ క్రైమ్, డిజిటలైజేషన్ మొదలైన ఆధునిక విజ్ఞాన శాస్త్రాలకు న్యాయ శాస్త్రం దిక్సూచి వంటిదనే సత్యాన్ని న్యాయ శాస్త్రాన్ని అధ్యయనం చేసేవారందరూ గుర్తుంచుకోవాలని డాక్టర్ అంబెద్కర్ గ్లోబల్ లా ఇన్స్టిట్యూట్ లో శనివారం మొదలైన జాతీయ సదస్సులో సంబంధిత రంగ నిపుణులు పిలుపునిచ్చారు. ఆవిష్కరణ, నైతికత, శ్రేష్ఠత లకు న్యాయశాస్త్రమే భావి దిక్సూచి అనే అంశం పై లా ఇన్స్టిట్యూట్ ఆవరణలో రెండురోజులజాతీయ సదస్సు మొదలైంది . ఇన్స్టిట్యూట్ అధినేత డాక్టర్ ఆర్ తిప్పారెడ్డి నేతృత్వంలో జరిగిన సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ అఫ్‌లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రాంభట్ల వెంకట్రావు, రాష్ట్ర హై కోర్ట్‌విశ్రాంత న్యాయమూర్తి డాక్టర్ వి ఆర్ కె కృపాసాగర్, దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ (వైజాగ్) వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి సూర్యప్రకాశ రావు, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ టాటా నరసింగరావు ప్రధాన వక్తలుగాపాల్గొన్నారు. డాక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ ప్రపంచంలో సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మెడికల్ విద్యలప్రాధాన్యతాక్రమంలో న్యాయ శాస్త్రాన్నికూడా చేర్చాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఇటీవలిదశకాలలో భారత దేశానికిచెందిన ఐ టి నిపుణులకు ప్రపంచ దేశాల్లో ముఖ్యంగా అమెరికా లోని సిలికాన్ వ్యాలీ లో పెరుగుతున్న ప్రాధాన్యత ను ప్రస్తావిస్తూ వారి మేధో విజ్ఞానానికి సామాజిక న్యాయ కోణంలో మానసిక పరిపక్వత తోడు చేసే అవకాశం న్యాయశాస్త్రం లోనే ఉందన్నారు. ఆ కోణంలో ఆలోచించడానికి , డాక్టర్ అంబెడ్కర్‌రూపొందించిన భారత రాజ్యాంగం పై పూర్తి అవగాహన పెంచుకోడానికిన్యాయశాస్త్ర పరిజ్ఞానం ఎంతో ఉపకరిస్తుందన్నారు .

# గోదావరి పుష్కరాలు 2027 జూన్ 26నుంచి జూలై 7వరకు 12 రోజులు

**విజమవాడ,డిసెంబరు 13,ప్రభాత వార్తప్రతినిధి:** గోదావరి పుష్కరాలు 2027 జూన్ 26నుంచి జూలై 7వరకు (12రోజులు) జరుగుతాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు రెవెన్యూ(ఎండోమెంట్స్) శాఖ జీఓ ఆర్‌టి నెంబరు 1575ను విడుదల చేసింది. తిరుమల తిరుపతి దేవస్థానాల ఆస్థాన సిద్ధాంతి తంగిరాల వెంకట కృష్ణ పూర్ణప్రసాద్ అభిప్రాయాలను పరిశీలించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో తెలిపారు. పుష్కరాల తేదీలను అన్ని శాఖలు, దేవస్థానాలు, జిల్లా యంత్రాంగం పరిగణలోకి తీసుకుని, అవసరమైన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం గోదావరి పుష్కరాల ఏర్పాట్లు ప్రారంభించింది. పాత ఘాట్‌ల అభివృద్ధి,నూతన ఘాట్‌ల ఏర్పాటు,విశ్రాంతి గదులుతో

గోదావరి తీరంలో పర్యాటక సోగసులను కల్పించే దిశలో కార్యచరణ చేపట్టింది.ఎక్కడిక్కడ భద్రతా చర్యలు చేపట్టే దిశలో ముందుకు వెళ్తుంది.,దీంతో రహదారులు,వంతెనల నిర్మాణాలు చేపట్టింది.

## అమరావతిలో భూమిలేని పేదల పెన్షన్లపై కీలక నిర్ణయం

## - త్రిసభ్య కమిటీ పునరాలోచన

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాత వార్తప్రతినిది:..** అమరావతిలో భూమిలేని పేదల పెన్షన్లపై మంత్రుల త్రీసభ్య కమిటీ కీలక నిర్ణయం..4,929 మంది పెన్షన్లపై త్రిసభ్య కమిటీ పునరాలోచన చేసింది. రద్దు అయిన పెన్షన్లపై దరఖాస్తుల స్వీకరణకు దిళిదీతికు గ్రీన్‌సిగ్నల్.అర్హులైన వారికి నెలకు రూ.5 వేల పెన్షన్ ఇచ్చే యోచన.గ్రామసభల సమయంలో అర్జీలు సమర్పించవచ్చుభూమి లేని పేదలకు న్యాయం చేస్తామని ఏపీ త్రిసభ్యకమిటీ నిర్ణయించింది.

## సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డును రాష్ట్ర పాఠశాల ప్రమాణాల అథారిటీ (ఎస్ఎస్ఎస్ఏ)గా ప్రభుత్వ ఉత్తర్వులు


**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవాక్తప్రతినిధి:** రాష్ట్రంలో పాఠశాలల నాణ్యత మదింపు, హామీ ఫ్రేమ్ వర్క్ అమలు కోసం సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డును రాష్ట్ర పాఠశాల ప్రమాణాల అథారిటీ (ఎస్ఎస్ఎస్ఏ)గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలకు అనుమతులు ఇవ్వడం, వాటి నాణ్యతపైన ఈ అథారిటీ దృష్టి సారిస్తుంది. ఆయా పాఠశాలల్లోని ప్రమాణాల ఆధారంగా ప్రగతి, జాగృతి, అభిలాష అనే గ్రేడ్లను ఇస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల విద్యా వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, నాణ్యత హామీని పెంపొందించడం, మాధ్యమిక పాఠశాలల్లో కనీస వృత్తిపరమైన నాణ్యతా ప్రమాణాలను పాటించేలా చూడటానికి ఎస్ఎస్ఎస్ఏను నియమించింది. ఇందులో పాఠశాల విద్య కార్యదర్శి ఛైర్మన్ గా, డైరెక్టర్ వైస్ ఛైర్మన్ గా, ఇంటర్మీడియట్ విద్యామండలి కార్యదర్శి, సమగ్ర శిక్షా ప్రాజెక్టు డైరెక్టర్, ఎస్సీఈఆర్టీ డైరె క్టర్ సభ్యులుగా ఉంటారు. ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ మెంబర్ కన్వీనర్ గా వ్యవహరిస్తారు.

## వరాహస్వామి ఆలయ దర్శన వేళలు పొడిగింపు

**తిరుమల,డిసెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలక్షేత్రసాంప్రదాయంలో కీలకమైన భూవరాహస్వామి ఆలయం దర్శన వేళలను పొడిగిస్తూ టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అనుమతించారు. రోజురోజుకూ తిరుమలకు వస్తున్న భక్తుల రద్దీ పెరగడంతోబాటు వరాహస్వామి దర్శనానికి భక్తులు తొలుత ప్రాదాన్యతనిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ తిరుమలకు వచ్చినపుడు వరాహస్వామి ఆలయాన్ని రాత్రి 8గంటలకే మూసివేశారు. ఈ విషయాన్ని టిటిడి అధికారులకు, మీడియాకు తెలిపారు. వరాహస్వామి ఆలయ వేళలు పొడిగించి భక్తులకు అసౌకర్యం లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అదనపు ఇఒ వెంకయ్యచౌదరికి సూచించారు. ఇక ఆదివారం నుండి వరాహస్వామి ఆలయం రాత్రి 10గంటలవరకు భక్తులకు దర్శనం కల్పించేలా వేళల్లో మార్పులు చేయడంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఆట

## జాతీయ రెజ్లింగ్ ఛాంపియన్‌గా పంగల్




**న్యూఢిల్లీ:** జాతీయ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్-2025, భారత్ రెజ్లర్ ఆంటిమ్ పంగల్ ఛాంపియన్‌గా నిలిచింది. అహ్మదాబాద్‌లో జరిగిన జాతీయ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఆంటిమ్ మహిళల 55 కిలోల బంగారు పతక విజేత అయింది. తొలి రోజున పది మహిళల వెయిట్ కేటగిరీలకు సంబంధించిన పోటీలు జరిగాయి. ఆంటిమ్, మనీషా, మాన్సి, ప్రియా మాలిక్, నిషా దహియా, కిరణ్ వంటి అగ్రశ్రేణి రెజ్లర్లు పోటీలో పాల్గొన్నారు. ఆంటిమ్, మనీషా (57 కిలోలు), మరియు నిషా (68 కిలోలు) వారి వారి విభాగాలలో బంగారు పతకాలు సాధించారు. 76 కిలోల విభాగంలో ప్రియా మాలిక్ హర్యానాకు చెందిన జ్యోతి బెర్వాల్ చేతిలో ఓడిపోయి రజత పతకాన్ని గెలుచుకుంది. ప్రపంచ ఛాంపియన్‌షిప్ కాంస్య పతక విజేత మాన్సి, జాతీయ స్థాయిలో 62 కిలోల విభాగంలో కూడా కాంస్య పతకంతో సంతృప్తి చెందాల్సి వచ్చింది. కాగా హర్యానా 190 పాయింట్లతో మహిళల జట్టు టైటిల్‌ను కైవసం చేసుకుంది.

## స్క్వాష్ ప్రపంచ కప్ సెమీఫైనల్స్‌కు భారత్

### దక్షిణాఫ్రికాపై 3-0తో గెలుపు

**న్యూఢిల్లీ:** క్వార్టర్ ఫైనల్స్‌లో దక్షిణాఫ్రికాపై 3-0 తేడాతో విజయం సాధించిన భారత్ 2025 ఎస్‌డిఎటి స్క్వాష్ ప్రపంచ కప్ సెమీఫైనల్‌కు చేరుకుంది. సెమీఫైనల్లో భారత్ ప్రస్తుత ఛాంపియన్ ఈజిప్టుతో తలపడనుంది. అనుభవజ్ఞురాలైన జోష్నా చిన్నప్ప టీగన్ రస్సెల్‌పై సునాయాస విజయంతో ఆతిథ్య జట్టుకు తొలి ఆధిక్యాన్ని అందించింది. కామన్వెల్త్ గేమ్స్ పతక విజేతకు 3-0 (7-4, 7-4, 7-2) తేడాతో తొలి టైను ముగించడంతో ఆమె విజయం దాదాపుగా ఖరారైంది. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 29వ స్థానంలో ఉన్న భారత పురుషుల స్క్వాష్ ఆటగాడు అభయ్ సింగ్ కూడా రెండవ టైలో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. రెండవ గేమ్‌లో డెవాల్డ్ చేతిలో 2-4తో వెనుకబడినప్పటి దాని నుండి కోలుకుని రెండవ గేమ్‌ను 7-6తో గెలుచుకున్నాడు. చివరికి అతను దక్షిణాఫ్రికా ఆటగాడిని 3-0 (7-1, 7-6, 7-1)తో ఓడించాడు. టోర్నమెంట్‌లో అతి పిన్న వయస్కుడైన అనహత్ సింగ్, హేలీ వార్డ్‌ను 3-0 (7-3, 7-3, 7-4) తేడాతో ఓడించి సెమీఫైనల్‌కు చేరుకునేలా చేశాడు. అంతకుముందు పూల్ స్టేజ్ మ్యాచ్‌లలో, భారత్ తన మొదటి టైలో స్విట్జర్లాండ్‌ను 4-0 తేడాతో ఓడించింది. రెండవ పూల్ స్టేజ్ మ్యాచ్‌లో బ్రెజిల్‌ను 3-0 తేడాతో ఓడించింది.




### విశ్వ సముద్ర ఓపెన్‌లో

## యువరాజ్‌కు టైటిల్




**న్యూఢిల్లీ:** విశ్వ సముద్ర ఓపెన్ 2025లో 6 షాట్ల తేడాతో యువరాజ్ సంధు ఆరో సీజన్ టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. భారత్‌కు చెందిన 28 ఏళ్ల యువరాజ్ 2025 పిజిటిఐ ఆర్డర్ ఆఫ్ మెరిట్ ఛాంపియన్‌గా నిలిచాడు. అంతేకాకుండా వచ్చే ఏడాది డిపి వరల్డ్ టూర్‌లో తన స్థానాన్ని ఖరారు చేసుకున్నాడు. ఈ టోర్నీలో రన్నరప్ స్థానం నుండి తిరిగి వచ్చిన సంధు ప్రతిష్టాత్మక ఢిల్లీ గోల్ఫ్ క్లబ్ లో ఆరు అండర్ 66 చివరి రౌండ్‌తో ఎనిమిది షాట్‌లతో అద్భుతమైన విజయాన్ని నమోదు చేశాడు. ఒక షాట్ ఆధిక్యంతో రోజును ప్రారంభించిన సంధు మొదటి రెండు హోల్స్‌లో బర్డీలతో టైటిల్ వైపు తొలి అడుగులు వేశాడు. అక్కడ అతను బంకర్ నుండి పైకి క్రిందికి 12 అడుగుల కన్వర్షన్ చేశాడు. ఆ తర్వాత మరో నాలుగు బర్డీలను జోడించి తన కెరీర్‌లో 15వ టైటిల్‌ను సాధించాడు. భారత్‌కు చెందిన యువరాజ్ వరుసగా రెండోసారి బోగీ లేకుండా 66 పరుగులు చేసి, ఆ వారం మొత్తం 14అండర్ 274 పరుగులు చేశాడు. ఫలితంగా, సంధు రూ.30 లక్షల విలువైన విజేత చెక్కును అందుకుని పిజిటిఐ ర్యాంకింగ్‌లో తిరుగులేని ఆధిక్యాన్ని సాధించాడు. 2021లో విరాజ్ మదప్ప నెలకొల్పిన డిజిసిలో అత్యల్ప విజయ స్కోరు (14అండర్ 274) రికార్డును కూడా యువరాజ్ సమం చేశాడు. శ్రీలంకకు చెందిన ఎన్. తంగరాజా తన చివరి రౌండ్ 68 తర్వాత సిక్స్ అండర్ 282తో రన్నరప్‌గా నిలిచాడు. పిజిటిఐ ర్యాంకింగ్‌లో రెండు స్థానాలు ఎగబాకి రెండవ స్థానానికి చేరుకున్నాడు. అలాగే అక్షయ్ శర్మ (ఐదుఅండర్ 283), మను గందాస్ (మూడుఅండర్ 285), రషీద్ ఖాన్ (రెండుఅండర్ 286) వరుసగా మూడు, నాలుగు మరియు ఐదవ స్థానాల్లో నిలిచారు.






### డబ్ల్యుటిసి పాయింట్స్:

## భారత్‌కు భారీ షాక్

### న్యూజిలాండ్ దెబ్బకు 6వ స్థానం

**న్యూఢిల్లీ:** వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ తాజా పాయింట్స్ టేబుల్‌లో భారత జట్టుకు భారీ నష్టం జరిగింది. న్యూజిలాండ్ తమ రెండవ టెస్ట్ మ్యాచ్‌లో వెస్టిండీస్‌ను 9 వికెట్ల తేడాతో ఓడించి, పట్టికలో అనూహ్యంగా ముందుకు దూకింది. ఈ పరిణామాల కారణంగా భారత జట్టు మరింత వెనుకబడింది. ప్రస్తుతం పాయింట్స్ టేబుల్‌లో పాకిస్తాన్ కూడా భారత్ కంటే ముందు ఉండటం గమనార్హం. వెస్టిండీస్‌పై విజయం సాధించిన తరువాత న్యూజిలాండ్ ఆరో స్థానం నుంచి మూడవ స్థానానికి చేరుకుంది. 2023 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ విజేత ఆస్ట్రేలియా 100 పాయింట్స్ శాతంతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ప్రస్తుతం ఆస్ట్రేలియా యాషెస్ 2025-26 సిరీస్‌లో ఇంగ్లండ్‌పై 2-0 ఆధిక్యంలో ఉంది. ఇక ఇటీవల భారత్‌ను వారి సొంత గడ్డపై టెస్ట్ సిరీస్‌లో 2-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసిన సౌతాఫ్రికా 2వ స్థానంలో ఉంది. వెస్టిండీస్‌పై గెలుపుతో న్యూజిలాండ్ మూడవ స్థానాన్ని దక్కించుకుంది. ఈ మార్పుల కారణంగా శ్రీలంక కూడా ఒక స్థానం దిగజారి నాలుగో స్థానానికి పడిపోయింది. న్యూజిలాండ్ దూకుడు కారణంగా భారత్ ఆరో స్థానానికి పడిపోయింది. ప్రస్తుతం భారత్ కేవలం 48.15 పాయింట్స్ శాతంతో ఉంది. అగ్రస్థానంలో ఉన్న ఆస్ట్రేలియా 100 పాయింట్స్ శాతంతో ఉండటం వల్ల టీమిండియా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకునే ఆశలు తగ్గుతున్నాయి. అంతేకాకుండా పాయింట్స్ టేబుల్‌లో పాకిస్తాన్ కూడా భారత్ కంటే ముందు ఐదవ స్థానంలో ఉంది. ఒకవేళ యాషెస్ సిరీస్‌లో మిగిలిన 3 మ్యాచ్‌లలో ఇంగ్లండ్ గనుక పుంజుకుంటే, భారత జట్టు ఏకంగా ఏడవ స్థానానికి కూడా పడిపోయే ప్రమాదం ఉంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ప్రస్తుత సైకిల్‌లో భారత్ ఇప్పటివరకు 9 టెస్టులు ఆడి కేవలం నాలుగు విజయాలు మాత్రమే నమోదు చేసింది. భారత జట్టు ఇప్పుడు దాదాపు 8 నెలల పాటు ఎలాంటి టెస్ట్ సిరీస్ ఆడదు. టీమిండియా తదుపరి టెస్ట్ సిరీస్ ఆగస్టు 2026 లో శ్రీలంకతో జరగనుంది. 2027 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆశలను సజీవంగా ఉంచుకోవాలంటే, భారత్ మిగిలిన మ్యాచ్‌లలో అత్యధికంగా గెలవాల్సిన అవసరం ఉంది.

### ఒడిశా మాస్టర్స్‌లో ఫైనల్‌కు

## ఉన్నతి, ఇషారాణి, కిరణ్

**న్యూఢిల్లీ:** ఒడిశా మాస్టర్స్-2025లో భారత్ షట్లర్లు ఉన్నతి హుడా, ఇషారాణి బారువా ఆల్ ఇండియన్ మహిళల సింగిల్స్ ఫైనల్‌కు, పురుషుల సింగిల్స్ విభాగంలో కిరణ్ జార్జ్ ఫైనల్‌కు చేరుకున్నారు. శనివారం జరిగిన ఒడిశా మాస్టర్స్ సూపర్ 100 టోర్నమెంట్‌లో ఇషారాణి, ఉన్నతి గెలుపొందారు. ఇషారాణి 18-21, 21-7, 21-7తో తాన్య హేమంత్‌ను ఓడించగా, టీనేజర్ ఉన్నతి 18-21, 21-16, 21







-16తో తస్నిమ్ మీర్‌ను ఓడించింది. జర్మనీలో జరిగిన సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ మరియు హైలో ఓపెన్‌లలో వరుసగా రెండు సెమీఫైనల్స్‌లో నిష్క్రమించిన తర్వాత ఉన్నతి ఈ సంవత్సరంలో తన తొలి ఫైనల్‌కు చేరుకుంది. అలాగే పురుషుల సింగిల్స్‌లో అనుభవజ్ఞుడైన కిరణ్ జార్జ్ సెమీస్‌లో 21-19, 8-21, 21-18 తేడాతో రౌనక్ చుహాన్‌ను ఓడించి టైటిల్ కోసం పోరాడనున్నాడు. ఆదివారం జరిగే ఫైనల్లో అతను ఇండోనేషియాకు చెందిన 19 ఏళ్ల ముహమ్మద్ యూసుఫ్‌తో తలపడనున్నాడు. తన తోటి ఇండోనేషియా ఆటగాడు బిస్మో ఒక్టోరాపై వరుస గేమ్‌లలో విజయం సాధించిన తర్వాత యూసుఫ్ ఫైనల్‌కు చేరుకున్నాడు. మరోవైపు, భారత యువ మిక్స్‌డ్ డబుల్స్ జోడీ సాత్విక్ కనపురం-రేషికా ఉతయసూరియన్ సెమీఫైనల్లో ఇండోనేషియా జంట చేతిలో ఓడిపోయింది.

వాణిజ్యం

## వడ్డీరేట్లు తగ్గించిన ఎస్‌బిఐ




**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) తన కీలక రుణ రేట్లతో పాటు ఎంపిక చేసిన టర్మ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను స్వల్పంగా తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఈ కొత్త రేట్లు ఈ నెల 15 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నిర్ణయంతో గృహ, వాహన, ఎంఎస్‌ఎంఈ రుణాల ఈఎంఐల భారం తగ్గనుంది. అన్ని కాలపరిమితులపై మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటు (ఎంసీఎల్ఆర్)ను 5 బేసిస్ పాయింట్ల మేర ఎస్‌బీఐ తగ్గించింది. దీంతో ఏడాది కాలపరిమితి గల ఎంసీఎల్ఆర్ 8.70 శాతానికి చేరింది. అలాగే ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లెండింగ్ రేటు (ఈబీఎల్ఆర్)ను 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 7.90 శాతంగా నిర్ణయించింది. పాత రుణ గ్రహీతలకు వర్తించే బేస్ రేటును కూడా 10.00 శాతం నుంచి 9.90 శాతానికి తగ్గించింది. మరోవైపు రూ.3 కోట్ల లోపు రిటైల్ టర్మ్ డిపాజిట్లపై కూడా వడ్డీ రేట్లను సవరించింది. 2 నుంచి 3 ఏళ్లలోపు డిపాజిట్లపై వడ్డీని 6.45 శాతం నుంచి 6.40 శాతానికి తగ్గించింది. సీనియర్ సిటిజన్లకు ఇదే కాలపరిమితిపై వడ్డీ రేటు 6.95 శాతం నుంచి 6.90 శాతానికి తగ్గింది. ప్రజాదరణ పొందిన అమృత్ వృష్టి 444రోజుల డిపాజిట్ పథకంపై వడ్డీ రేటును 6.60 శాతం నుంచి 6.45 శాతానికి తగ్గించింది. ప్రభుత్వ రంగ బ్యాంకుల ఆర్థిక పనితీరు మెరుగుపడటంతో 2022-23 ఆర్థిక సంవత్సరం నుంచి వాటికి ప్రభుత్వం ఎలాంటి మూలధనం అందించలేదని ఇటీవలే కేంద్రం ప్రకటించింది.

### జాన్సన్ అండ్ జాన్సన్ కంపెనీకి

## రూ.330 కోట్లు జరిమానా

**కాలిఫోర్నియా, డిసెంబరు 13:** ప్రముఖ ఫార్మా దిగ్గజం జాన్సన్ అండ్ జాన్సన్‌కు అమెరికా కోర్టులో మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ సంస్థకు చెందిన బేబీ పౌడర్ వాడకం వల్ల తమకు ఒవేరియన్ క్యాన్సర్ వచ్చిందని ఇద్దరు మహిళలు దాఖలు చేసిన కేసులో వారికి అనుకూలంగా తీర్పు వెలువడింది. క్యాన్సర్ ముప్పు గురించి వినియోగదారులను హెచ్చరించడంలో కంపెనీ విఫలమైందని నిర్ధారించిన కాలిఫోర్నియా జ్యూరీ, బాధితులకు 40 మిలియన్ డాలర్లు (సుమారు రూ.330 కోట్లు) నష్టపరిహారంగా చెల్లించాలని ఆదేశించింది. ఈ తీర్పు ప్రకారం ఒక బాధితురాలికి 18 మిలియన్ డాలర్లు, మరో బాధితురాలికి 22 మిలియన్ డాలర్లు పరిహారంగా అందుతాయి. దశాబ్దాలుగా తాము జాన్సన్ అండ్ జాన్సన్ బేబీ పౌడర్‌ను వాడుతున్నామని, దానిలో ఉన్న ఆరోగ్య ప్రమాదాల గురించి తమకు తెలియదని బాధితులు తమ పిటిషన్‌లో ఆరోపించారు. వారి వాదనలతో ఏకీభవించిన జ్యూరీ ఈ మేరకు తీర్పు ఇచ్చింది. టాల్క్ ఆధారిత బేబీ పౌడర్ భద్రతకు సంబంధించి జాన్సన్ అండ్ జాన్సన్ కంపెనీ న్యాయపరమైన చిక్కులను ఎదుర్కోవడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా ప్రపంచవ్యాప్తంగా వేలాది కేసులు దాఖలు కాగా, పలు తీర్పులు కంపెనీకి వ్యతిరేకంగా వచ్చాయి. తాజా తీర్పుతో సంస్థకు మరోసారి చట్టపరంగా ఇబ్బందులు తప్పలేదు.




## ఐపిఒల హవా!

### లిస్టింగ్‌తో మరికొన్ని మార్కెట్ ఎంట్రీ!

**ముంబయి, డిసెంబరు 13:** స్టాక్ మార్కెట్లలో ఐపిఒల హవా కొనసాగుతోంది. కొత్త ఐపిఒల కొనుగోళ్లు,మరోవైపు కంపెనీల లిస్టింగ్‌లతో వచ్చేవారం అంటే 15-19 తేదీలమధ్య సందడి వాతావరణం కనిపించనున్నది. మెయిన్‌బోర్డునుంచి ఒకే ఒక్క సంస్థ పబ్లిక్ ఇష్యూకు సిద్ధం అవుతుండగా కొరోనా రెమిడీస్, వేక్‌ఫిట్;ఐసిఐసిఐప్రుడెన్షియల్ ఎఎంసి వంటి సంస్థలు లిస్టింగ్‌కు రానున్నాయి. దీనితో కొత్త ఇష్యూలకంటే లిస్టింగ్‌లపైనే ఎక్కువ మందికి ఆసక్తి నెలకొంది. కెఎస్‌హశ్రీచ్ ఇంటర్నేషనల్ ఒక్కటే వచ్చేవారం మెయిన్‌బోర్డు కేటగిరీలో కొనుగోళ్లకువస్తోంది. ఆఫర్‌ఫర్‌సేల్ కలిపి మొత్తం




రూ.700 కోట్లు సమీకరించాలనినిర్ణయించింది. ఇష్యూ ఈనెల 16రన ప్రారంభం అయి 18న ముగుస్తుంది. రూ.365 నంచి రూ. 384గా ధరలునిర్ణయించారు. బిఎస్‌ఇ ఎన్‌ఎస్‌ఇల్లో ఈషేర్లు లిస్ట్ అవుతాయి. ఎస్‌ఎంఇ సెగ్మెంట్‌లో మొత్తంమూడు కంపెనీలు వచ్చేవారం ఐపిఒకు వస్తున్నాయి. నప్ప్యూట్ లాజిటెక్ ఈనెల 15న ప్రారంభం అవుతుంది. మార్క్ టెక్నోక్రాట్స్, గ్లోబల్ ఓషన్ లాజిస్టిక్స్ కొనుగోళ్లు ఈనెల 17న ప్రారంభం అవుతాయి. ఇక మెయిన్‌బోర్డు కేటగిరీలో కొరోనా రెమిడీస్ ఫర్నిచర్ సంస్థ వేక్‌ఫిట్ ఇన్నొవేషన్ 15న స్టాక్ ఎక్ఛేంజిల్లో లిస్ట్ అవుతాయి. కొరోనా ఏకంగా 144 రెట్లు బిడ్డు అందుకుంది. వేక్‌ఫిట్ 2.52 రెట్లు కొనుగోలు అయింది. అదేరోజు రిద్ధి డిస్‌ప్లే, ప్రొడాక్స్ సొల్యూషన్స్, కెవిటాయ్స్ షేర్లు ఎస్‌ఎంఇ కేటగిరీనుంచి ఎంట్రీ ఇస్తాయి. మెయిన్‌బోర్డులో నెఫ్రోకేర్ హెల్త్, పార్క్ మెడివరల్డ్ 17న లిస్టింగ్‌కు వస్తాయి. యునిసెమ్ అగ్రిటెక్, షిప్‌వేవ్స్ ఆన్‌లైన్ ఎస్‌ఎంఇ కేటగిరీలో మార్కెట్ ఎంట్రీ సిత్తాయి. పాజ్సన్ ఆగ్రో, హెచ్‌ఆర్‌ఎస్ అలుగ్లేజ్ ఎస్‌ఎంఇ కేటగిరీలోనే 18న లిస్ట్ అవుతాయి.

ఇక ఐసిఐసిఐప్రుడెన్షియల్ ఐపిఒ 19న లిస్టింగ్‌కు వస్తోంది. ఒకోషేరుధరల శ్రేణి 2061నుంచి 2165 రూపాయలుగా కంపెనీ నిర్ణయించింది. 19న లిస్టంగ్‌కు వస్తోంది. ఈ కంపెనీతోపాటే స్టాన్‌బిక్ ఆగ్రో, అశ్విని కంటెయినర్; ఎగ్జిమ్‌రూట్ కంపెనీలు ఎస్‌ఎంఇ సెగ్మెంట్‌లో మార్కెట్‌కు రానున్నాయి.




### గుర్తింపులేని క్లెయిమ్‌లపై

## ఐటిశాఖ నజర్

### పన్ను చెల్లింపుదారులకు సిబిడిటి హెచ్చరికలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** విరాళాలపేరిట చేసిన నకిలీ క్లెయిమ్‌లుచేసిన వారిపై ఇపుడు ఆదాయపు పన్నుశాఖ నిఘా పెంచింది. గుర్తింపులేని రాజకీయ పార్టీలు, ఛారిటీలకు విరాళాలపేరిట నకిలీ క్లెయిమ్‌లు ఎక్కువ వస్తున్నట్లు ఐటిశాఖ గుర్తించింది. ఇలాంటి వారిని గుర్తించి ఎస్‌ఎంఎస్‌లు, ఈమెయిల్స్ పంపిస్తున్నట్లు ఆశాఖ శనివారం ప్రకటించింది. పన్నుభారం తగ్గించుకోడానికి పెద్దసంఖ్యలో బోగస్ విరాళాలుచూపిస్తూ క్లెయిమ్‌లు నమోదయ్యాయని కొందరురిఫండ్లు కూడా క్లెయిమ్‌చేసినట్లు కేంద్ర ప్రత్యక్ష పన్నులబోర్డు ప్రకటించింది. ఈ పన్నుచెల్లింపుదారుల రిజిస్టరు మొబైల్ నంబర్లకు ఈనెల 12వ తేదీనుంచి సందేశాలు పంపిస్తున్నట్లు ఆర్థికశాఖప్రకటించింది. బోగస్ క్లెయిమ్‌లు దాఖలుచేసిన పన్ను చెల్లింపరదారులు తప్పులు సరిదిద్దుకునే అవకాశం కల్పిస్తున్నటట్లు చెప్పిన మంత్రిత్వశాఖ ఆ క్లెయిమ్‌లు విత్‌డ్రాచేసుకుని ఐటిఆర్‌లు అప్‌డేట్‌చేసుకోవాలనిసూచించింది. రిజిస్టరు అయిన గుర్తింపులేని రాజకీయ పార్టీలో అంటే ఆర్‌యుపిపిలు చాలావరకూ పన్నులు ఫైల్‌చేయడంలేదని, రిజిస్టర్డు చిరునామాల్లో ఎలాంటి కార్యకలాపాలు లేవని, ఎలాంటి రాజకీయ కార్యకలాపాల్లోను పాల్గొనడంలేదని సిబిడిటి గుర్తించింది. ఈ పార్టీలు నిధులు అక్రమంగా తరలింపు హవాలా లావాదేవీలు, సీమాంతర చెల్లింపులు బోగస్‌రసీదులు జారీ వంటి వాటిలో నిమగ్నం అయినట్లు గుర్తించింది. ఇలాంటి పార్టీలు, ట్రస్ట్‌లపై సోదాలునిర్వహిస్తే వ్యక్తుల బోగస్ విరాళాలు, కంపెనీల బోగస్ సిఎస్‌ఆర్‌ల గుట్టు మొత్తం బయటపడింది.

## బిఎస్ఇ-ఇండియాపోస్ట్ ఒప్పందం

### మ్యూచువల్ ఫండ్స్‌పై ప్రజలకు అవగాహన

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** బాంబేస్టాక్ ఎక్ఛేంజి, ఇండియాపోస్ట్‌లు మ్యూచువల్ ఫండ్స్ సేవలందించేందుకు అవగాహణ ఒప్పందంచేసుకున్నాయి. దేశవ్యాప్తంగా ఇండియాపోస్ట్ సేవలను అనుసరించి మూచువల్‌ఫండ్ సేవలు అందుకోవచ్చని ఈ ఒప్పందం సారాంశం. ఆర్థిక సేవల ఉత్పత్తులు అందుబాటులో లేని మిలియన్లకొద్దీపౌరులకు ఈ సేవలు చేరువచేస్తాయని చెపుతున్నారు. ఎంపికచేసిన పోస్టల్ ఉద్యోగులకు శిక్షణ ఇచ్చి ఎంఎఫ్ పంపిణీదారులుగా వారిని రూపొందిస్తారు. పోస్టల్ సిబ్బంది కస్టమర్లకు తగు సూచనలు, సలహాలిస్తూ పెట్టుబడుల నిర్ణయాలపై వారికి చేదోడుగా ఉంటారు. వారి లావాదేవీల నిర్వహణలో సాయం చేస్తారు. బిఎస్ఇ స్టార్ ఎంఎఫ్ పేరిట దేశంలోనే అతిపెద్ద మూచువల్‌ఫండ్ ప్లాట్‌పామ్‌పై ఈ లావాదేవీలునిర్వహిస్తారు. రెండుసంస్థలు చేసుకున్న ఒప్పందం మూడేళ్ల పాటు అమలులో ఉంటుంది. 2025 డిసెంబరు 12నుంచి 2028 డిసెంబరు 11వ తేదీవరకూ ఈ ఒప్పందం లమలులో ఉంటుందని ఉన్నతాధికారులు తెలిపారు. అధీకృత సిబ్బంది ఎంప్లాయీ యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్స్ ఈయుఐఎన్‌లు కూడా అందచేస్తారు. ఈ ఒప్పందం అనుసరించి బిఎస్ఇ పోస్టల్ ఉద్యోగులకు ఎన్ఃఐఎస్ఎం మూచువల్‌ఫండ్ పంపిణీదారుడిగా సర్టిఫికేట్ కూడా జారకీచేస్తుంది. మొదటి విడతగా రెండు,మూడోశ్రేని పట్టణాలకు అందుతాయి. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఈసేవలు అందిస్తాయి. శిక్షణపొందిన పోస్టల్ ఉద్యోగులే ఇందుకు మార్గదర్శకులుగా ఉంటారు.







### కొత్త సంవత్సరంలో

### బిఎస్ఇ, ఎన్ఎస్ఇలకు

## సెలవులు ఇవే!

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** కొత్తకేలండర్ సంవత్సరానికి సంబంధించి స్టాక్ మార్కెట్ల సెలవుల జాబితా బిఎస్ఇ, ఎన్ఎస్ఇలు విడుదలచేసాయి. వారాంతాల్లోకాకుండా 2026 సంవత్సరం మొత్తంమీద పండుగలు,ఇతర ప్రధాన రోజులకారణంగా 15రోజులు సెలవులు ఉన్నాయి.ఈక్విటీట్రేడింగ్స్, డెరివేటివ్స్, సెక్యూరిటీస్ కార్యకలాపాలు నిలిచిపోతాయి. ఆయా తేదీలప్రకారం పెట్టుబడి, ట్రేడింగ్ వ్యూహాలనున సిద్ధంచేసుకోవాలని స్టాక్ ఎక్ఛేంజిలు సూచించాయి. జనవరి 26 రిపబ్లిక్‌డే సందర్భంగా బిఎస్ఇ ఎన్ఎస్ఇలకు సెలవు. మార్చి 3న హోలి మార్చి 25న శ్రీరామనవమి, మార్చి 31న మహావీర్‌జయంతి సందర్భంగా మార్కెట్లు శెలవులో ఉంటాయి. ఇక ఏప్రిల్3న గుడ్‌ఫ్రైడే, 14న డా బిఆర్ అంబేడ్కర్ జయంతి, మే 1న మహారాష్ట్రడే, మే 28న బక్రీద్, జూన్ 26న మొహర్రం సందర్భంగా ఆయారోజుల్లో స్టాక్ మార్కెట్లకు సెలవు.మళ్లీ సెప్టెంబరు 14న వినాయక చవితి, అక్టోబరు 2న మహాత్మాగాంధీజయంతి, అక్టోబరు 20న దసరా సందర్భంగా స్టాక్ మార్కెట్లు రెండింటికీ సెలవులుంటాయి. డిసెంబరు 25న క్రిస్మస్‌సందర్భంగా కార్యకలాపాలు కూడా నిలిచిపోతాయి. అయితే మహాశివరాత్రి ఫిబ్రవరి 15న,ఈత్ ఉల్‌ఫితర్ మార్చి 21వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవం ఆగస్టు 15, నవంబరు 8 దీపావళి లక్ష్మీపూజ శని, ఆదివారాల్లో వస్తున్నాయి. ఆరోజుల్లో స్టాక్ మార్కెట్లకు ఎలాగూ సెలవు దినాలే. దీపావళి లక్ష్మీపూజ ఆదివారం కావడంతో అదేరోజు మూతర్‌ట్రేడింగ్ నిర్వహిస్తారు. ట్రేడింగ్ సమయాన్నికొద్దిరోజులముందు మాత్రమే ప్రకటిస్తారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

# హిందూ సమ్మేళనం విజయవంతం చేయండి

**శంఖవరం డిసెంబర్ 13 ప్రభాతవార్త** రాష్ట్ర స్వయంసేవక సంఘం ఏర్పడి వందేళ్లు పూర్తయిన సందరరేగా ఏర్పాటుచేసిన హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు పేర్కొన్నారు మండలంలోని కత్తిపూడి లో శనివారం నిర్వహణ సమితి సభ్యులు మాట్లాడుతూ హిందూ సంస్కృతిని, రక్షించి హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి, సమైక్యపరిచే మన దేశాన్ని విశ్వ గురువుగా నిర్మించాలని లక్ష్యంతో 1925లో ఆర్ఎస్ఎస్ ప్రారంభించబడిందని సంఘ ప్రయాణంలో 100 సంవత్సరాల నిరంతర కృషిని స్మరించుకుని భవిష్యత్తు సాధన మార్గాన్ని ప్రదర్శిస్తూ హిందూ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగిందని సమస్త హిందూ బంధువులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని హిందూ ఐక్యతను సమరసతను చాటుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు .ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంట నుండి హై స్కూల్ రోడ్ లో గల వర్తక సంఘ కళ్యాణ మండపం నందు ప్రత్తిపాడు కంద కత్తిపూడి ఉపమండలం లోని కత్తిపూడి సీతంపేట నెల్లిపూడి కొంతంగి వజ్రకూటం గ్రామాల్లో గల హిందూ సోదరులంతా పాల్గొనాలని కోరారు .ఈ కార్యక్రమంలో సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు గౌతు అర్జిబాబు, కోట కృష్ణకుమార్, టిపివి జగన్నాథ్, ద్విభాష్యం ప్రేమ జ్యోతి రమణమూర్తి జ్యోతులు గంగాభవాని గంటా బాలుదర తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొండాడ సత్యనారాయణమూర్తి, జీలకర్ర చక్ర కామేశ్వరరావు, గజ్జి సుబ్రహ్మణ్యం ఇతరులు ఉన్నారు.

# ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

**సీతానగరం, డిసెంబరు 13, ప్రభాత వార్త:** మండలంలోని వెదుళ్లపల్లి గ్రామంలో శ్రీ బోల్లి మునియ్య మెమోరియల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన నవోదయ ఆరో తరగతి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఈ కేంద్రంలో మొత్తం 279 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 210 మంది హాజరయ్యారు. 69 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరైనట్లు పాఠశాల హెచ్ఎం ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు.

# యనమలను మర్యాదపూర్వకంగా కలిసిన గ్రంథాలయ సంస్థ చైర్మన్



**తుని, డిసెంబర్ 13,( ప్రభాతవార్త)** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన భూపతిరాజు ఈశ్వరరాజు వర్మ ( సాయిబాబా రాజు) శనివారం మాజీ మంత్రి యనమల రామక ృష?డు ని మర్యాదపూర్వకంగా కలిశారు. తుని మండలం తేటగుంట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజోలు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ గొల్లపల్లి అమ్మాజీ, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ డైరెక్టర్ ముదునూరు చినబాబురాజు తో కలిసి గ్రంథాలయ సంస్థ చైర్మన్ భూపతిరాజు ఈశ్వరరాజు వర్మ యనమలకు పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నామినేట్ చేసి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా యనమల రామక ృష్ణుడు మాట్లాడుతూ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రంథాలయాలను విద్య, సమాచార కేంద్రాలుగా ఆధునిక టెక్నాలజీ అనుసంధానం చేసి ఆధునికరించాలని సూచించారు. పాఠకులకు మరింత విజ్ఞానాన్ని అందించే విధంగా గ్రంథాలయాలను అభివ ృద్ధి పరచాలన్నారు.

# అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం

### ఎమ్మెల్యే బండారు సత్యానందరావు - ఘనంగా ఆత్మ కమిటీ ప్రమాణస్వీకారం కార్యక్రమం



**రావులపాలెం, డిసెంబరు 13(ప్రభాతవార్త) :** వ్యవసాయం చేయడం నామోషీ కాదని, వ్యవసాయం ద్వారా పరిశ్రమల కంటే ఎక్కువ ఆదాయం తీసుకువచ్చేలా అధునాతన పద్ధతులు రావాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం కాపు కళ్యాణ మండపం వేదికగా నూతనంగా నియమితులైన కొత్తపేట ఆత్మ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆయన రెడ్డి సుబ్రహ్మణ్యం, రెడ్డి అనంత కుమారి,బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణ, కె.వి.సత్యనారాయణ రెడ్డి తదితరులతో కలిసి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కొత్తపేట బ్లాకు ఆత్మ కార్యవర్గానికి సంబంధించి ఆత్మ కమిటీ చైర్మన్ గా నియమితులైన జక్కంపూడి సీతారామక ృష్ణ బాలాజీ, జిల్లా రైతు సలహా కమిటీ సభ్యునిగా నియమితులైన కుదపా కృష్ణమూర్తి తదితరులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయం నుంచి రూ.10వేలు, రూ. 15వేలో కౌలు వస్తే చాలు అని కొందరు రైతులు అనుకుంటున్నారని అలా కాకుండా వ్యవసాయాన్ని స్వయం సమృద్ధికి ఆలంబనగా మార్చుకోవాలన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతుల అభివ ృద్ధికి నడుం కట్టాలనేదే ఆత్మ ప్రాజెక్ట్ ఉద్దేశ్యమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రకృతి సేద్యం,పరిశోధన, పర్యటనలు, మార్కెటింగ్, సాంకేతిక అభివ ృద్ధి అందించడం ద్వారా దిగుబడులు పెంచడం చేస్తాయని తెలిపారు. వ్యవసాయ రంగ అభివృద్ధితోపాటు అన్నదాతల ఆర్థిక అభివ ృద్ధికి ఈ కమిటీలు ప్రణాళికలు రూపొందిస్తాయన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అసలు ఆత్మ కమిటీలు ఏర్పాటు జరగలేదని రైతులకు మేలు చేయాలన్న ఆలోచన లేకుండా అన్ని వ్యవస్థల్ని వైసీపీ నాయకులు నాశనం చేశారని విమర్శించారు. కూటమి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం వ్యవసాయ అభివృద్ధికి అనేక సహాయకాలు అందిస్తుందని అన్నారు. డ్రిప్ వ్యవసాయానికి 90శాతం సబ్సిడీగా అందిస్తుందన్నారు. ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ అందిస్తుందన్నారు. స్వయం సహాయక మహిళలకు ఏదైనా వ్యవసాయ అనుబంధ పరిశ్రమ పెట్టుకుంటే 35శాతం సబ్సిడీ ఇస్తుందన్నారు. కర్షకుల్లో అవగాహన పెంచడం కోసం రైతన్నా మీకోసం కార్యక్రమం ఈ మధ్యే జరుపుకున్నామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఆగస్టులో రూ.5వేలు, నవంబర్ లో రూ.5వేలు జమ చేశామని, వచ్చే నెలలో మరో రూ.4వేలు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందన్నారు. మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందుతున్నాయని, రూ.3వేల పింఛన్లు రూ.4వేలు అయ్యాయని, దివ్యాంగుల పింఛన్లు రూ.6వేలు అయ్యాయని, ఉచిత బస్సు పథకం అమలవుతుందని, ఇవన్నీ ఒక ఎత్తు అయితే వ్యవసాయం, రైతన్న బాగుండాలనే ఆలోచన మరో ఎత్తుగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. డిమాండ్ ఆధారిత పంటలు, ఫుడ్ ప్రాసెసింగ్‌పై దృష్టి సారించిందన్నారు. పశుసంవర్ధకం, ఉద్యాన పంటలు వంటి వాటి అభివ ృద్ధికి క ృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ర్యాలి శ్రీ జగన్మోహనీ కేశవస్వామివారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం..



**ఆత్రేయపురం, డిసెంబర్, 13,(ప్రభాత వార్త)** బదిలీల స్వామిగా పేరుగాంచిన ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామి వారి ఆలయానికి శనివారం వేలాదిగా భక్తులు తరలివచ్చారు.వివిధ సుగంధ పుష్పల అలంకరణలో స్వామీవారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు. శ్రీ జగన్మోహిని కేశవ స్వామి వారి దేవస్థానం నందు శ్రీ రాధేశ్యామ్ భజన సమాజం , చిన్నాయిగూడెం గ్రామం, దేవరపల్లి మండలం వారిచే శ్రీనివాసు గురువు ఆధ్వర్యంలో శ్రీ సీతారామ కళ్యాణ గానామ ృతం నిర్వహించారు. గ్రామస్థులు, భక్తులు పాల్గొని తిలకించారు. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఆలయ కార్యనిర్వహణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి, జూనియర్ అసిస్టెంట్లు మేడిద శ్రీను, దత్తు, వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేసారు.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# జిల్లాలో యూరియా సరఫరాపై కఠిన నిబంధనలు

### రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు
### జిల్లా సహకార అధికారి ఎమ్. వెంకట రమణ




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, డిసెంబరు 13 (ప్రభాతవార్త) :** తూర్పు గోదావరి జిల్లాలో యూరియా పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా, రైతులు క్యూ లైన్లలో నిలబడాల్సిన పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా సహకార అధికారి ఎం. వెంకటరమణ పీఏసిఎస్ ల సీఈఓలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందనీ జిల్లా సహకార అధికారి ఎమ్ వెంకట రమణ ఒక ప్రకటనలో తెలియ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 107 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సీఈఓలకు ఈ మేరకు అవగాహనా కల్పించడం జరిగిందని తెలిపారు .జిల్లాలో యూరియా సరఫరా విషయమై క్రింది సూచనలు కచ్చితంగా అమలు చేయాలన్నారు. యూరియా పంపిణీ సందరరేలో తప్పనిసరిగా అమలు చేయాల్సిన విధి విధానాలు పై ఆదేశాలు జారీ చేశారు. యూరియా సరఫరా సమయంలో రైతులు నిలబడే క్యూ లైన్ల వద్ద నీడ, తాగునీరు, కుర్చీలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. రైతులు లైన్లలో ఎక్కువసేపు వేచి ఉండాల్సిన అవసరం లేకుండానే, వ్యవసాయ సహాయకులు , మండల వ్యవసాయ అధికారులు ఇచ్చిన స్లిప్ ఆధారంగా రైతు సేవ కేంద్రం వారీగా దశలవారీగా పంపిణీ చేయాలన్నారు.పంట నమోదు వివరాల ప్రకారం ప్రతి పీఏ సి ఎస్లో రిజిస్టర్ తప్పనిసరిగా ఉండాలి. అవసరమైతే రైతు సేవ కేంద్రం వద్దనే నేరుగా యూరియా పంపిణీ చేయాలన్నారు. యూరియా సరఫరా జరిగే సమయంలో ఎమ్ ఏ ఓ మరియు విఎఏ సంఘంలో తప్పనిసరిగా హాజరు కావాలి, వారి సమక్షంలోనే పంపిణీ జరగాలన్నారు. రైతులు అవసరానికి మించి ఒకేసారి పెద్ద మొత్తంలో యూరియా కొనుగోలు చేయవద్దని సలహా ఇచ్చారు.

**జిల్లాలో యూరియా కొరత లేదు**

ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లాలో యూరియా కొరత ఏమాత్రం లేదని, వరి నాటు ప్రక్రియ కూడా ఇంకా పూర్తిగా వేగం అందుకోలేదని, కాబట్టి రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని జిల్లా సహకార అధికారి స్పష్టం చేశారు. పిఏసిఎస్ ల్లో ఆర్థిక క్రమశిక్షణ కఠిన అమలు సదస్సులో పిఏసిఎస్ లలో రుణాల పంపిణీపై కూడా కఠిన నిబంధనలు విధించబడ్డాయని, అన్ని రుణాలు కేవలం అకౌంట్ పే ఈ చెక్కుల ద్వారానే జారీ చేయాలన్నారు. పంట రుణాల కోసం పే అర్డర్లు, ఎల్ టి రుణాల కోసం బేరర్ చెక్కుల జారీని తక్షణమే నిలిపివేయాలన్నారు. నగదు రూపంలో రుణాల పంపిణీ పూర్తిగా నిషేధమని, లబ్ధిదారుల నుంచి ఖాళీ వోచర్లు, ప్రామిసరి నోట్లు ఖాళీ సంతకం పత్రాలు సేకరించడం పూర్తిగా నిషేధం అన్నారు. అన్ని పాస్ లు ఈ పాస్ సాఫ్ట్‌వేర్ ద్వారా పూర? స్థాయి కంప్యూటరీకరించిన అకౌంటింగ్ నిర్వహించాలని ఈ ఆదేశాల అమల్లో ఏవైనా వ్యత్యాసాలు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# వైద్య కళాశాలలు ప్రైవేటీకరణ అడ్డుకోవడమే లక్ష్యం..

### పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ రాజు - పార్లమెంట్ పరిశీలకులు మురళి కృష?ం రాజు
### కోటి సంతకాల ప్రతులను వైసిపి కేంద్ర కార్యాలయంకు తరలింపుపై కార్యాచరణ



**ప్రత్తిపాడు,డిసెంబరు13(ప్రభాతవార్త)** ప్రభుత్వ వైద్య కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం అడ్డుకోవడమే వైసిపి ప్రధాన లక్ష్యమని పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాద్ రాజు, నరసాపురం పార్లమెంట్ పరిశీలకుడు ముదునూరి మురళి క ృష?ం రాజు అన్నారు. శనివారం పశ్చిమగోదావరి జిల్లా వైసీపీ నేతల సమావేశం భీమవరంలో జరిగింది. ఈ నెల15 తారీఖున భీమవరం నియోజకవర్గం పెద్దమీరం నుండి పశ్చిమగోదావరి జిల్లా పార్టీ కార్యాలయంకు ర్యాలీగా బయలుదేరి ప్రభుత్వం మెడికల్ కాలేజీలకు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జిల్లా నుంచి సేకరించిన సంతకాల ప్రతులను తాడేపల్లి వైసీపీ కేంద్రం కార్యాలయానికి పంపే కార్యక్రమం విజయవంతం చేసేందుకు జిల్లా నేతలు సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా పార్టీ జిల్లా అధ్యక్షుడు,పరిశీలకుడు ప్రసాద్ రాజు, మురళి రాజు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో పేదలకు మెరుగైన ఉచిత వైద్యం అందించడంమే లక్ష్యంగా ప్రభుత్వ వైద్య కళాశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని పేదలకు వైద్యం అందకూడదని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ప్రైవేటుపరం చేస్తుందని దీనిని వెనక్కు తీసుకునే వరకు పోరాటం ఆగదన్నారు. కోటి సంతకాల ప్రతులను కేంద్ర కార్యాలయం కు పంపే కార్యక్రమంలో జిల్లాలోని వైసిపి నేతలు,శ్రేణులు పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉండి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ పివిఎల్ నరసింహ రాజు,భీమవరం నియోజకవర్గం ఇంచార్జ్ చినిమిల్లి వెంకట రాయుడు, రాష్ట్ర,జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ప్రత్తిపాడు,డిసెంబరు13( ప్రభాతవార్త)** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మ ృతి చెందిన ఘటన శనివారం ప్రత్తిపాడు మండలం ధర్మవరం జాతీయ రహదారిపై జరిగింది. పిఠాపురం మండలం పి.రాయవరం గ్రామానికి చెందిన శెట్టి సత్యనారాయణ (54) వ్యవసాయ కూలిగా పనిచేస్తుంటాడు. ఈ క్రమంలో శనివారం ఉదయం పని ముగించుకుని ధర్మవరం జాతీయ రహదారిపై కోల్డ్ స్టోరేజ్ వద్ద రోడ్డు దాటుతుండగా వైజాగ్ నుండి రాజమండ్రి వైపు వెళ్లే కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించగా చికిత్స పొందుతూ మ ృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# హోమియోపతి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఆంధ్ర శబరిమలై చైర్మన్



**శంఖవరం డిసెంబర్ 13 ప్రభాతవార్త** సనాతన వైద్యంగా పేరొందిన హెూమియోపతి వైద్యం రోగుల పాలిట అమ ృత సంజీవినిగా పనిచేస్తుందని ఆంధ్ర శబరిమలై ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ భూపతి కుసుమంచి శ్రీనివాసరావు గురుస్వామి పేర్కొన్నారు. మండల కేంద్రం శంఖవరంలో గల శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శంఖవరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పిఠాపురానికి చెందిన మాస్టర్ ఈకె అంతర్జాతీయ సేవా సంస్థ సారథ్యంలో నిర్వహించిన ఉచిత హెూమియోపతి వైద్య శిబిరాన్ని శ్రీనివాసరావు గురుస్వామి ప్రారంభించారు. ఈ సందరరేగా ఆంధ్ర శబరిమలై చైర్మన్ శ్రీనివాసరావు గురుస్వామి మాట్లాడుతూ ఈకె అంతర్జాతీయ సేవా సంస్థ ఏర్పడి వందేళ్లు పూర్తి చేసుకున్న సందరరేలో శంఖవరంలో ఉచిత హెూమియోపతి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమన్నారు. హెూమియోపతి వైద్యం వల్ల కలిగే ప్రయోజనాలతో నేటి ఆధునిక కాలంలోనూ ప్రజల ఆదరణ నానాటికి పెరుగుతుందన్నారు. ఈ శిబిరంలో హెూమియోపతి వైద్యులు పి శుభ, అమర్ నాథ్, జగదీష్ రోగులకు పరీక్షలు చేసి, రోగులు దీర్ఘకాలంగా, స్వల్పకాలంగా ఎదుర్కొంటున్న రోగాలపై ఆరా తీసి, ఉచితంగా హెూమియోపతి మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరంలో వంద మంది పైబడి రోగులు పాల్గొనగా, వారికి ఈకె అంతర్జాతీయ సేవా సంస్థ వాలంటీర్లు, శంఖవరం ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు సేవలు అందించారు. శిబిరంలో వాలంటీర్లు భవాని, సక్కుబాయి, నానాజీ, రామలింగేశ్వర రావు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొండా రమేష్, ఉపాధ్యక్షుడు రంగా లక్ష్మీనారాయణ, కార్యదర్శి పి నారాయణ, గౌరవాధ్యక్షుడు కుసుమంచి క ృషా?రావు, లయన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షుడు బొండా జగదీష్, కుసుమంచి లక్ష్మణరావు, కంచర్ల రాయలగుప్త, జిరాక్స్ జగదీష్ తదితరులు పాల్గొని, సేవలందించారు.

# గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శిగా నాగమణి

### శుభాకాంక్షలు తెలిపిన సచివాలయ సిబ్బంది



**ప్రత్తిపాడు,డిసెంబరు13( ప్రభాతవార్త)** గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శి గా ప్రతిపాడు మండలం పెద్దిపాలెం పంచాయతీ కార్యదర్శి పి. నాగమణికి ప్రమోషన్ లభించింది. ఈ మేరకు శనివారం పంచాయతీ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు చిరుసత్కారం చేశారు. పంచాయతీలో ప్రజా సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు గ్రామస్తులతో మమేకమవుతూ విధులు నిర్వహించే కార్యదర్శి నాగమణికి ప్రమోషన్ రావడంపై సిబ్బంది హర్షం వ్యక్తం చేయడంతో పాటు అభినందనలు తెలిపారు. మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

# నియోజకవర్గ ప్రజా అభిప్రాయాన్ని ఏకీభవిస్తున్నాను ఎంపీ బోస్

- కాకినాడ జిల్లాలో విలీనం చేయాలి
- మండల పరిషత్ సభ్యుల డిమాండ్
- సమావేశంలో ఏకగ్రీవ తీర్మాణం




**రామచంద్రపురం,డిసెంబర్13(ప్రభాతవార్త):** నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో విలీనం చేయాలని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు.ఈమేరకు మండల పరిషత్ సర్వ సభ్య సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ అంబటి భవానీ అధ్యక్షతన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం జరిగింది.ఈ సందర్భంగా మండల పరిషత్ సభ్యులు మొత్తం కాకినాడ జిల్లాలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ సమావేశాన్ని కొద్ది సేపు వాకౌవుట్ చేశారు. అనంతరం ఈ సమావేశానికి ముఖ్యతిధిగా విచ్చేసిన ఎంపీ బోస్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల ఆకాంక్షల మేరకు రామచంద్రపురం రూరల్, కె.గంగవరం మండలం, రామచంద్రపురం మున్సిపాలిటీలను కాకినాడ జిల్లాలో విలీనం చేయాలని కోరారు.ప్రస్తుతం ఉన్న జిల్లా కేంద్రం అమలాపురం వెళ్లాలన్నా, లేదా పక్కన ఉన్న తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం వెళ్లాలన్నా సుమారుగా 60 కిలోమీటర్లు మేర ఇక్కడ ప్రజలు ప్రయాణం చేయాల్సి ఉందన్నారు. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురం డివిజన్ యధాతధంగా కొనసాగుతుందని చేసిన వాఖ్యలను కూడా పరిగణలోనికి తీసుకోవాలన్నారు.గత వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నామని, ప్రస్తుత ప్రభుత్వం రైతులను ఆదుకోవటంలో నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. క్రాప్ ఇన్సూరెన్సు,ఇన్‌పుట్ సబ్సిడీలను రైతులకు సమయానికి అందించిన ఘనత వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వానిదేనన్నారు.ఆర్‌బీకేల నుంచి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసి గిట్టుబాటు ధరను అందించామని కాని ప్రస్తుత ప్రభుత్వంలో ధాన్యాన్ని కొనేవారు లేకుండా పోయారని,ఖరీఫ్ మాసూళ్లు పూర్తి కావస్తున్నా ఇప్పటికీ రైతుల వద్దనే ధాన్యం ఉంటుందన్నారు. వ్యవసాయాధికారులు వెంటనే చర్యలు తీసుకుని రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇన్సూరెన్సు ఎందుకు క్లయిమ్ చేయటం లేదని తహసీల్దార్,మండల వ్యవసాయాధికారులను ఎంపీ బోస్ ప్రశ్నించారు.ఈ సందర్భంగా మండలంలోని వేగాయమ్మపేట,అన్నాయిపేట, జగన్నాయకులపాలెం,వెంకటాయపాలెం, ఆదివారంపుపేట, సర్పంచ్‌లు నూతనంగా ప్రతిపాదన చేస్తున్న ద్రాక్షారామ నగర పంచాయితీలో తమ గ్రామ పంచాయితీలను విలీనం చేయవద్దని కోరారు.కొంత మంది సర్పంచ్‌లు మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయంలో ఫ్యామిలీ సర్టిఫికెట్లు ఇవ్వటానికి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఎంపీబోస్ మాట్లాడుతూ దీనిపై తహసీల్దార్ వెంటనే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు.వైఎస్ ఎంపీపీ శాఖా బాబి, ఎంపీడీవో మంగా శివప్రసాద్, ఏఓ లాజర్ మండల పరిషత్ సిబ్బంది,అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు..

# రెవిన్యూ డివిజన్ పై వై.సి.పి పార్టీ చౌకబారు రాజకీయాలు

- ఉనికి కోసమే ప్రజల్లో అలజడి సృష్టిస్తున్నారు
- వై.సి.పి తీరుపై కూటమి నాయకుల ఫైర్




**రామచంద్రపురం,డిసెంబర్13(ప్రభాతవార్త):** రెవిన్యూ డివిజన్,సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం యధాతధంగా కొనసాగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చినా వైసీపీ నాయకులు చౌకబారు రాజకీయాలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో వాసంశెట్టి సత్యంతో పాటు,పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవిల్లి శివ,ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు,కంచుమర్తి బాబురావు,కాటే సుబ్రహ్మణ్యంలు మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ విషయమై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సీఎంను రెండుసార్లు కలిసి స్పష్టమైన హామీ తీసుకున్నప్పటికీ వైసీపీ శ్రేణులు ప్రజలను తప్పుదారి పట్టిస్తూ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. ఈ విషయమై ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని వివరించారు.వైసిపి వాళ్లు తమ ఉనికిని కాపాడుకునే ప్రయత్నంలో భాగంగానే ఈ తరహా క్రియలకు పాల్పడుతున్నారని విమర్శించారు.రామచంద్రపురం సబ్ డివిజన్ తరలిపోతుందని వైసిపి వాళ్లకు ఎవరు చెప్పారో చెప్పాలని సవాల్ విసిరారు.త్వరలో ముఖ్యమంత్రితో జరగనున్న జిల్లా కలెక్టర్ల సమావేశం తర్వాత డివిజన్ కు మరింత మేలు చేకూరనుందని ఆశాభావం వ్యక్తం ఆయన చేశారు.ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమాన్ని మంత్రి సుభాష్ నియోజకవర్గానికి చేస్తున్న ప్రగతి కోసం మాట్లాడలేక ఉనికిని కాపాడుకోవడానికి అబూత కల్పన ప్రచారం చేస్తున్నారని.మంత్రి సుభాష్ పాలన చూసి వైసీపీ నాయకులే టిడిపి పార్టీలోకి పెద్ద ఎత్తున జాయిన్ అవుతున్నారన్న విషయం మర్చిపోయారా అని కూటమి నాయకులు కంచుమర్తి బాబురావు ప్రశ్నించారు.జిల్లాల విభజన చేసింది వైసీపీ పార్టీ కాదా దీనికి సమాధానం చెప్పాలి అంటూ విమర్శించారు.ఈ పరిస్థితికి కారణం వైసిపి అని,రాజకీయ స్వలాభం కోసం ఈ డ్రామాలు చేస్తున్నారు ఉండవెల్లి శివ అన్నారు.వైసిపి అసత్య ప్రచారం మానుకోవాలని,లేకుంటే ప్రజలు తగువిధంగా బుద్ధి చెబుతారని సలాది నాయుడు మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ అభివ ృద్ధి,సంక్షేమం,మంత్రి సుభాష్ రాజకీయ ఎదుగుదల చూసి ఓర్వలేని వైసీపీ నాయకులు ఈ విధమైన ప్రచారం చేస్తున్నారని కాటే సుబ్రమణ్యం ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో పట్టణ మాజీ అధ్యక్షులు కడియాల రాఘవన్,కవల నానాజీ,శివాలయం చైర్మన్ గణేష్ శర్మ,గడి గోవిందు,చిల్లి నాగేశ్వరరావు,దోమలపాటి విజయలక్ష్మి,ఏసుదాసు, మురళి, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు..

# పెరిగిన చలికి జాగ్రత్తలు తీసుకోవాలి

**యు.కొత్తపల్లి, (ప్రభాతవార్త):** వాతావరణ మార్పులలో భాగంగా చలి విపరీతంగా పెరిగిపోయిందని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి సుష్మ అన్నారు. ముఖ్యంగా చంటి పిల్లలు, చిన్నారులు, వ ృద్ధులు పట్ల జాగ్రత్తగా ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. చలి, మంచు అధికంగా ఉండే ఉదయం, సాయంత్రం వేళల్లో అత్యవసరం అయితేనే బయటకు రావాలని సూచించారు. చలిని తట్టుకునే దుస్తులను ధరించాలన్నారు. ఎల్లవేళలా కాచి చల్లారిన, గోరువెచ్చని నీటిని తాగాలన్నారు. ఆరుబయట తినుబండారాలు తీసుకోకపోవడం ఉత్తమమన్నారు. అత్యవసరం అయితే వెంటనే అసుపత్రిని, వైద్యులను సంప్రదించాలని సూచించారు.

# గోవింద నామస్మరణతో మార్మోగిన వాడపల్లి క్షేత్రం.

### స్వామివారిని దర్శించుకున్న ఏపీ బీసీ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి
### స్వామివారి ఒక్కరోజు ఆదాయం, రూ, 57.40,లక్షలు.



**ఆత్రేయపురం, డిసెంబర్ 13,(ప్రభాత వార్త)** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం భక్తుల కోవెలగా మారింది.. కలియుగ ప్రత్యక్ష దైవంగా విరాజిళుతున్న వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ని దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రాలేనుండే కాక ఇతర రాష్ట్రాలనుండికూడా లక్షలాదిగా భక్తులు తరలి వచ్చిస్వామివారిని దర్శించుకున్నారు. శనివారం కావడంతో వేలాదిగా భక్తులు తరలిరావడంతో మాడ వీదులు గోవింద నామస్మరణతో మార్మోగాయి.దీంతో స్వామివారి ఒక్కరోజు రూ 57. 40 లక్షలు ఆదాయం సమాకూరినట్లు డిప్యూటీ కమీషనర్, ఈవో, నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెల్లవారుజామున 3గంటలకు మొదలైన స్వామివారి దర్శనం సాయంత్రం 9గంటల వరకు కొనసాగిందని 80 వేలకు పైగా భక్తులు స్వామివారిని దర్శించుకోగా, 35 వేల మంది అన్నప్రసాదాన్ని స్వీకరించారని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక వైద్య సదుపాయం 108,104 వాహనాలు 24/7అందుబాటులో ఉన్నాయని, కిమ్స్, బోల్లినేని, హాస్పటల్ వారు ప్రతి శనివారం మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఏపీ బీసీ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద ఆశీర్వచనం అందించి ప్రసాదాలను అందజేశారు. డిప్యూటీ కమీషనర్ నల్లం సూర్య చక్రధరరావు, చైర్మన్ ముదునూరి వెంకటరాజు, లతో పాటు సూపరింటెండెంట్ పులపర్తి. రాంబాబు, సీనియర్ అసిస్టెంట్ కుమార్, వర్మ, మనోజ్, జూనియర్ అసిస్టెంట్లు, ప్రసాద్, టెంపుల్ ఇన్స్పెక్టర్, వై శ్రీనివాస్, నందీశ్వరుడు, ఏపుగంటి వెంకటేష్ ,ఏపుగంటి సుబ్బారావు, తూము కాశి విశ్వనాథం, వెంకన్న,గ్రామస్తులు రావులపాలెం రూరల్ సీఐ, సి హెచ్, విద్యా సాగర్, ఎస్సై, ఎస్ రాము, సిబ్బంది, వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.సాయంత్రం జరిగిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## ప్రధాన రహదారి పనులు పరిశీలించిన మంత్రి దుర్గేష్



**నిడదవోలు,డిసెంబర్13 (ప్రభాతవార్త):** నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలం ఎన్ హెచ్ 5 నుండి చివటం వెళ్లే ప్రధాన రహదారి సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంత్రి కందుల దుర్గేష్ పరిశీలించారు. రూ.50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ రహదారి నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని, నాణ్యత విషయంలో రాజీ పడవద్దన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు, వాహనదారులకు అందుబాటులో తీసుకురావాలని అధికారులకు సూచించారు. రోజురోజుకు ట్రాఫిక్ పెరుగుతున్న నేపథ్యంలో ఈ రహదారిని 6 మీటర్ల వెడల్పు చేయాలని, అడ్డుగా ఉన్న కరెంటు స్తంభాలను తొలగించాలని ప్రజల విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకొని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని మంత్రి దుర్గేష్ అధికారులకు సూచించారు. ఇప్పటివరకు ఎన్ హెచ్ 5 నుండి చివటంలోని గమని టెక్స్ టైల్ వరకు పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. గత ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసి వెళ్ళిందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉన్నప్పటికీ కూడా అభివ ృద్ధి విషయంలో కూటమి ప్రభుత్వం వెనకడుగు వేయదన్నారు.త్వరలోనే నిడదవోలు నుండి పెరవలి వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణ పనులు చేపట్టి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే చెప్పే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తమ విధానమని,దాని ప్రకారం అభివ ృద్ధి పనులు వేగవంతం చేస్తామన్నారు.

## గ్రామాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగవంతం....

### ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట, డిసెంబర్ 13,(ప్రభాతవార్త )** ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత లభిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. గ్రామాలను ఆదర్శంగా తీర్చి దిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ్ యోజన (పీఎంఏజీవై) పథకంలో భాగంగా ఆత్రేయపురం మండలం వద్దిపర్రు పులిదిండి గ్రామాలలో పనుల నిమిత్తం రూ40 లక్షలు మంజూరు కావడం ఇందుకు నిదర్శనమన్నారు. ఆయా గ్రామాల్లో పలుచోట్ల సీసీ డ్రైనేజీల నిర్మాణానికి ఈ నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు నిధులు మంజూరు చేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆదిత్యలో అటల్ ఫాకల్టీ డెవలప్మెంట్ శిక్షణ



**గండేపల్లి, డిసెంబర్ 13,(ప్రభాతవార్త )** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ,ఇ సి ఇ విభాగం ఆధ్వర్యంలో అఖిల భారత సాంకేతిక విద్యా మండలి ఏఐసీటీఈ సౌజన్యంతో నిర్వహించిన అటల్ ఫాకల్టీ డెవలప్మెంట్ శిక్షణ ఆఫ్ లైన్ శిక్షణ కార్యక్రమం "6జి వైర్లెస్ కమ్యూనికేషన్స్ కోసం బహుళ క్యారియర్ మాడ్యులేషన్ టెక్నిక్‌లు" విజయవంతంగా ముగిసిందని ఇంజనీరింగ్ సైన్స్ ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ ఎ.రమేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఐదో రోజున బి.ఎస్.ఎన్.ఎల్. రాజమహేంద్రవరం పారిశ్రామిక సందర్శన జరిగింది.ఈ కార్యక్రమం ముగింపు రోజు ముఖ్య అతిధిగా పాల్గొన్న జె.ఎన్.టి.యు. నర్సాపురం ప్రిన్సిపాల్ డా. సి.హెచ్ శ్రీనివాస రావు పాల్గొని ఉపాధ్యాయులకు చక్కటి దిశా నిర్దేశం చేసారు. ఆయన సుదీర్ఘ ప్రసంగం ఆద్యంతం విజ్ఞానదాయకంగా సాగింది.ప్రో వైస్ చాన్సలర్ రమేష్ మాట్లాడుతూ, దేశంలో ప్రముఖ ఎన్.ఐ.టి లు, ట్రిపుల్ ఐ.టి లు, విశ్వవిద్యాలయాల అధ్యాపకులు మరియు పారిశ్రామిక నిపుణులు వక్తలుగా పాల్గొని 6జీ వైర్లెస్ కమ్యూనికేషన్‌లో తాజా సాంకేతిక పరిణామాలు, మల్టీ క్యారియర్ మాడ్యులేషన్ టెక్నిక్స్, పరిశోధన అవకాశాలపై విశదీకరించారన్నారు.కార్యక్రమం కోఆర్డినేటర్ డా. ఆర్.వి.వి. క ృష్ణ అటల్ ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం లో పాల్గొన్న ఉపాధ్యాయులకు డీన్ అడ్మినిస్ట్రేషన్ డా. వై.కె.ఎస్. సుబ్బారావు, డీన్ అకడమిక్ డా. పి.ఎస్.వి.వి.ఎస్. రవికుమార్ సర్టిఫికెట్లు పంపిణీ చేసి అటల్ ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంను ఘనంగా ముగించారు.

## విద్యార్థులు వినయ, విధేయతలు కలిగి ఉండాలి : డిఎస్పీ



**మామిడికుదురు.డిసెంబర్ 13 ప్రభాతవార్త** విద్యార్థులు తల్లి తండ్రులు,గురువులు,పెద్దల పట్ల వినయ విధేయతలు కలిగి ఉండాలని కొత్తపేట డిఎస్పి సుంకర మురళీ మోహన్ సూచించారు. మామిడికుదురు దీప్తి డిగ్రీ కళాశాల 20వ.వార్షికోత్సవం కళాశాల కరస్పాండెంట్ డివిడి సత్యనారాయణ అధ్యక్షతన శనివారం జరిగింది.ఈ వార్షికోత్సవంలో డిఎస్పి మురళీ మోహన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తల్లి తండ్రులు ఎంతో కష్టపడి తమ పిల్లలు ప్రయోజకులు కావాలని ఆశించి కళాశాలలకు పంపిస్తున్నారన్నారు.కానీ కొంతమంది విద్యార్థులు చెడు వ్యసనాలు,చెడ్డవారితో స్నేహం చేస్తూ తమ జీవితాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మాయిలో అమ్మను చూడండని విద్యార్థులకు,తప్పటడుగు వేసేముందు ఒకసారి తల్లిని గుర్తు తెచ్చుకోవాలని విద్యార్థినిలకు హితబోధ చేశారు. ఈవ్ టీజింగ్, డ్రగ్స్,గంజాయి వంటి వాటికి అలవాటు పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. చెడు వ్యసనాలకు బానిసలై కేసుల్లో చిక్కుకోకుండా సక్రమమైన మార్గంలో ముందుకు సాగాలన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమం లో సీఐ రుద్రరాజు భీమరాజు,ఎస్ఐ ఎ.చైతన్యకుమార్, నగరం ఎంపిటిసి వైస్‌పర్సన్ పెనుమాల లక్ష్మి, సొసైటీ చైర్మన్ ఈలి శ్రీనివాస్, ఎంపీటీసీలు నయినాల సీతామహాలక్ష్మి, వర్గపల్లి రాము కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఇన్ సర్వీస్ ఉద్యోగులకు టెట్ రద్దు చేయాలి : ఎమ్మెల్సీ బొర్రా



**మామిడికుదురు.డిసెంబర్ 13 ప్రభాతవార్త** ఇన్ సర్వీస్‌లోఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష ప్రయాదాన్ని రద్దు చేయాలని ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి డిమాండ్ చేశారు. మామిడికుదురు ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం రాత్రి యుటిఎఫ్ నూతన కౌన్సిల్ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ మాట్లాడుతూ బోధనేతర పనులు, ఆన్లైన్ వర్కులను విపరీతంగా పెంచుతూ ప్రభుత్వం ఉపాధ్యాయులను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అసంబద్ధ నిర్ణయాలను ఉపసంహరించు కోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఎంటివి సుబ్బారావు,జిల్లా కార్యదర్శి ఎ.కాశీ విశ్వేశ్వరరావు,రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు టి.విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు బి.చిరంజీవి, సోమేశ్వరరావు, నాగప్రసాద్, హరినాథ్, మండలశాఖ అధ్యక్షులు జి.నాగేంద్ర ప్రసాద్, జిల్లా కోశాధికారి సిహెచ్ కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీసత్యదేవుని తిరుచ్చి సేవ

### కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఈఓ త్రినాధరావు



**అన్నవరం, డిసెంబర్ 13,(ప్రభాత వార్త).** కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శనివారం శ్రీ సత్యదేవుని తిరుచ్చి సేవ వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు శ్రీస్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వివిధ రకముల సుగంధభరితమైన పుష్పములు, ఆభరణములతో అలంకరించి తిరుచ్చి వాహనంపై ఆశీనుల గావించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేండ్ర త్రినాధరావు కొబ్బరికాయ కొట్టి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణ, మంగళవాయిద్యాల నడుమ ఆలయ ప్రాకారం చుట్టూ ముమ్మార్లు ప్రదక్షిణ గావించారు.తిరుచ్చిసేవ వెంట సత్యదేవుని నామస్మరణతో భక్తులు అనుసరించారు.ఈ కార్యక్రమంలో ,ఆస్థాన వేద పండితులు,వ్రత పురోహితులు,ఆలయ అర్చకులు ,దేవస్థానం అధికారులు,సిబ్బంది,అధిక సంఖ్యలో భక్తులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పులమయంగా ఆంధ్రప్రదేశ్ - అభివృద్ధి పేరుతో రాష్ట్రం తాకట్టు

### : ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు



**కాకినాడ రూరల్, డిసెంబర్ 13 (ప్రభాతవార్త):** అభివృద్ధి పేరుతో రాష్ట్రాన్ని తాకట్టు పెడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ ను అప్పుల మయంగా మారుస్తున్నారని వైకాపా రీజనల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి కన్నబాబు అన్నారు. శనివారం రమణయ్యపేట మాజీ ఎమ్మెల్యే కన్నబాబు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో విలేకరులతో మాట్లాడుతూ2019 నుండి 2024 వరకు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అప్పు చేస్తే రాష్ట్రాన్ని మరో శ్రీలంక చేస్తున్నారని పచ్చ మీడియా ద్వారా దుష్ప్రచారం చేశారు కానీ ఇప్పుడు రాష్ట్రంలో ఏ అభివృద్ధి చేయకుండా 26 వేల కోట్లు అప్పు తెచ్చి అమరావతి అభివ ృద్ధి పేరుతో కట్టుకథలు చెబుతున్నారని విమర్శించారు. కేవలం తమ స్వలాభాల కోసం, పబ్లిసిటీ కోసం చంద్రబాబు చేసే అప్పులకు రాష్ట్రం సౌత్ సుడాన్ లా మారుతుందని ఇప్పటికే నిపుణులు చెబుతున్నారన్నారు. చంద్రబాబు లేకపోతే రాష్ట్రం అధోగతి అయిపోతుందని ఒక కుట్ర పూరితమైన ప్రచారం జరుగుతుందని, కూటమి ప్రభుత్వంలో చేస్తున్న అన్యాయాలపై ఎవరైనా ప్రశ్నిస్తే రెడ్ బుక్ ద్వారా కేసులు పెడుతున్నారని ఆవేదన చెందారు. కూటమి ప్రభుత్వం అంకెల గారడీతో ప్రజలను మభ్యపెట్టడం మానుకోవాలని మాజీ మంత్రి కన్నబాబు హితవు పలికారు. సమావేశంలో తిమ్మాపురం సర్పంచ్ బెజవాడ వీర వెంకట సత్యనారాయణ, వైసీపీ నాయకులు గోపిశెట్టి బాబ్జి, దవులూరి వెంకటరమణ, తోటకూర శ్రీను, అనసూయ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తరగతి గదిలో విద్యార్థిని మృతి



**రామచంద్రపురం,డిసెంబర్13(ప్రభాతవార్త):** స్థానిక వివేకానంద ఇంగ్లీష్ మీడియం ప్రయివేట్ స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న బాలిక తరగతి గదిలో ఆకస్మిక మ ృతి చెందింది.పసలపూడి గ్రామానికి చెందిన నల్లమిల్లి సిరి (14) స్థానిక వివేకానంద స్కూల్లో పదవ తరగతి చదువుతోంది.స్కూల్ వివరాల ప్రకారం అకస్మాత్తుగా స ృహ తప్పి బెంచ్‌పై నుంచి నేలపై పడిపోవడంతో గమనించిన ఉపాధ్యాయుడు అప్రమత్తం చేశారు.అనంతరం పాఠశాల యాజమాన్యం హుటా హుటిన ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారని తెలిపారు.పోస్టుమార్టం నిమిత్తం మ ృతదేహాన్ని రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.గుండె పోటు తో మరణించినట్లు భావిస్తున్న వైద్యులు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పూర్తి కాని బీటీ రోడ్డుతో ఇబ్బందులు



**యు.కొత్తపల్లి, (ప్రభాతవార్త):** గత సంవత్సరంన్నర కాలంగా బీటీ వేయకపోవడంతో మూడు గ్రామాల ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రం కొత్తపల్లి నుండి ఉప్పాడ శివారు సుబ్బంపేట, కొత్త మాయాపట్నం గ్రామస్తులతో పాటు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. బీటీ రోడ్డు నిర్మాణానికి అధికారులు చర్యలు తీసుకున్నారు. రోడ్డును తవ్వి వెడల్పు కూడా చేసారు. అయితే ఈ 18నెలలుగా ఈ రోడ్డు నిర్మాణం పురోగతి లేదు. ఇప్పటికైనా ఈ రోడ్డు నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేయాలని గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు.

## తగ్గిపోయిన ధాన్యం ధర




**యు.కొత్తపల్లి, (ప్రభాతవార్త):** ధాన్యం ధర తగ్గిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట నుంచి హార్వెస్టర్లతో కోసిన ధాన్యం రూ.1500 ధర కొంటుండగా ఆరుదల ధాన్యం రూ. 1750కి కొనుగోలు చేస్తున్నారు. దీంతో బోలెడు పెట్టుబడి పెట్టి పండించిన పంట తక్కువ ధర పలుకుతుండడంతో రైతులు వాపోతున్నారు. ఆరుదల ధాన్యం రు. 2వేల వరకూ ఉండవచ్చని అంచనా వేసుకున్న రైతులు ధర తక్కువగా ఉండడంతో చేసేదేమీలేక అమ్ముకోవలసిన తప్పని పరిస్థితంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయిన కాడికి అమ్ముకోక తప్పని పరిస్థితిలో తక్కువ ధరకే ధాన్యం అమ్ముకుంటున్నారు.

## యాజమాన్యాలకు కార్మికుల భద్రత పట్టదా..? : జిల్లా సిఐటియూ




**గోపాలపురం డిసెంబర్ 13, (ప్రభాతవార్త):** గోపాలపురం మండలంలోని గోపవరం నుండి సగ్గొండ ఫ్యాక్టరీ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని సిఐటియు తూ.గో జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. తాళ్లపూడి, గోపాలపురం మండలాల్లో పరిశ్రమల కార్మికుల సమస్యలను సిఐటియూ బృందం శనివారం పరిశీలించింది. ఈ సందరరేగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్ మాట్లాడుతూ.. గోపవరం నుండి సగ్గొండ ఫ్యాక్టరీ వరకు ఉన్న 3 కి.మీ రోడ్డు చాలా అధ్వానంగా ఉందని, అనేక మంది కార్మికులు జనరల్ షిఫ్ట్, రాత్రి షిఫ్ట్‌లో పనిచేసే వారు ప్రమాదాలకు గురై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమ యాజమాన్యానికి లాభాలే తప్ప కార్మికుల సంక్షేమం పట్టదా అని ప్రశ్నించారు. అధికారులు ప్రజాప్రతినిధులు తక్షణం జోక్యం చేసుకొని రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ ప్రతినిధి బ ృందంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందర్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు మూర్తి, కోశాధికారి రామచంద్రరావు, జిల్లా సహాయ కార్యదర్శి భగత్ తదితరులు ఉన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీలో"ఉస్తాద్ భగత్ సింగ్" సాంగ్ రిలీజ్



**గండేపల్లి డిసెంబర్ 13 (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో జనసేన పార్టీ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా"ఉస్తాద్ భగత్ సింగ్" రూపొందుతున్న విషయం విదితమే . ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యేర్నేని, వై. రవి శంకర్, చేకూరి మోహన్ నిర్మించిన ఈ సినిమాకు హరీష్ శంకర్ దర్శకత్వం వహించాడు. పవన్ కళ్యాణ్ కు జంటగా శ్రీలీల నటిస్తున్న ఈ సినిమాలో సాక్షి వైద్య, అశుతోష్ రాణా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా ఫస్ట్‌గ్లింప్స్‌ను పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పోస్టర్‌ను సెప్టెంబర్ 2న విడుదల చేశారు. ఈ రోజు ఆదిత్య యూనివర్సిటీ లో సాంగ్ ను విడుదల చేయడం జరిగింది. ఆదిత్య యూనివర్సిటీ ప్రో. ఛాన్సలర్ డాక్టర్. నల్లమిల్లి సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పాటను విడుదల చేసి చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. సినిమా దర్శకుడు హరీష్ శంకర్, సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య సినీ విశేషాలను పంచుకున్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఈ చిత్రంలో తన డైలాగ్‌లతోనే కాకుండా స్టెప్ లతో సైతం ఆకట్టు కుంటారని అభిమానుల అంచనాలకు మించి ఈ చిత్రం ఉంటుందని తెలిపారు. నిర్మాత నవీన్ మాట్లాడుతూ యువతకు నచ్చే అన్ని అంశాలు ఈ చిత్రంలో పొందుపర్చారని చిత్రాన్ని అఖండ విజయం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పాటల రచయిత భాస్కర భట్ల,డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి, ప్రో.వైస్ ఛాన్సలర్ డా. ఏ. రమేష్ డీన్. డా. డి. కిషోర్, పాల్గొన్నారు. దేవి శ్రీ ప్రసాద్ తన దైన శైలిలో విద్యార్థులను ఉర్రుతలూగించారు.

## మెగా లోక్ అదాలత్ లో 733 కేసులు పరిష్కారం




**ప్రత్తిపాడు,డిసెంబరు13( ప్రభాతవార్త)** ప్రత్తిపాడు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం నిర్వహించిన మెగా లోక్ అదాలతో 733 కేసులు పరిష్కారం చేసినట్టు జడ్జి ఎల్. గోపీనాథ్ తెలిపారు. ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం గ్రామానికి చెందిన భూ వివాదానికి శనివారం జరిగిన మెగా లోక్ అదాలత్ లో పరిష్కారం జరిగింది. పెద్దిపాలెం గ్రామానికి చెందిన చింతాకుల భాస్కరరావు, ప్రతివాది కొప్పిశెట్టి నూకరాజుపై ప్రత్తిపాడు కోర్టులో దావా వేశారు. గత 15 సంవత్సరాలు కోర్టులో నడిచిన కేసు వాది, ప్రతివాది న్యాయవాదులు బుగత శివ, ఆడారి సుగుణ మధ్యవర్తిత్వంతో ఇరువురు రాజీ పడ్డారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ చైర్మన్ జడ్జి ఎల్. గోపీనాథ్ మాట్లాడుతూ లోక్ అదాలత్ లో పరిష్కారమైన కేసులకు అప్పీలు ఉండవని ఇరువర్గాలు రాజీ పడడంతో కాలంతో పాటు డబ్బు కలిసొస్తుందన్నారు.

## వృత్తి విద్యలో విద్యార్థులకు లీజర్ మెమోరియల్ ఆసుపత్రిలో శిక్షణ..



**అంబాజీపేట,డిసెంబర్ 13, (ప్రభాతవార్త):** అంబాజీపేట ఎస్.ఎన్.ఎం కళాశాలకు చెందిన విద్యార్థులకు వ ృత్తి విద్యా శిక్షణలో భాగంగా లీజర్ మెమోరియల్(స్త్రీల) ఆసుపత్రిలో శిక్షణ ఇచ్చినట్లు జనరల్ ఫిజీషియన్,మెడికల్ ఎడ్యుకే షన్ ఇంచార్జి డాక్టర్ ప్రణాత్ తెలిపారు.అంబాజీపేట లీజర్ మెమోరియల్ ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సాధారణ,సూపర్ స్పెషాలిటీ సేవలపై 15 మంది విద్యార్థులకు నాలుగు వారాల శిక్షణ ఇచ్చామన్నారు. మల్టీపర్పస్ హెల్త్ వర్కర్( ఎం.పి.హెచ్.డబ్ల్యు), డిప్లమో ఇన్ మెడికల్ లాబ్ టెక్నీషియన్( డి.ఎం.ఎల్.టి) కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులకు శిక్షణ ఇచ్చామని డాక్టర్ ప్రణాత్ వివరించారు. శిక్షణలో భాగంగా గైనకాలజీ, పీడియాట్రిక్స్,జనరల్ మెడిసిన్,జనరల్ సర్జరీ స్పెషలిస్టులు తమ తమ సబ్జెక్టులలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చారని తెలిపారు.ఆసుపత్రి సీఈఓ,జనరల్ సూపరెండెంట్ ఎన్.ఆర్.కె.హెవార్డ్ రాజ్ మాట్లాడుతూ తరగతి నాలుగు గోడల మధ్య అభ్యసించిన విద్య,క్షేత్ర స్థాయిలో పరిశీలించిన విషయాలు విద్యార్థులకు ఎన్నో సందేహాలను తీర్చి అంతరాలను తగ్గిస్తుందన్నారు. స్థానిక విద్యా సంస్థలకు, విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం, నైపుణ్యం కలిగిన వైద్యులచే ప్రజల ఆరోగ్య అభివ ృద్ధికి దోహదపడటంలో తాము కట్టుబడి ఉన్నామని హెవార్డు రాజ్ స్పష్టం చేసారు.ఇలాంటి శిక్షణల వలన విద్యార్థులు ఆత్మవిశ్వాసం, ఆచరణాత్మక జ్ఞానం పెంపొందించుకుంటారని హెవార్డు రాజ్ పేర్కొన్నారు.


# కోడిపందాలపై దాడి

### 10 మంది అరెస్టు.. రూ.6 వేల నగదు, 40 కోడిపుంజులు స్వాధీనం...



**ఆత్రేయపురం,డిసెంబర్, 13,(ప్రభాత వార్త)** మండలంలోని ఉచ్చిలి గ్రామ శివారులో ఏటి గట్టు నందు. పెద్దాపురం,నెల్లూరు, చిత్తూరు, కోనసీమ జిల్లాల నుండి అక్రమంగా కోడిపందాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారని రాబడిన సమాచారంపై శనివారం రావులపాలెం సి ఐ సిహెచ్ విద్యాసాగర్, ఎస్సై ఎస్ రాము, సిబ్బందితోకలసి శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో దాడులు నిర్వహించారు. సంక్రాంతి మూడు రోజులు కోట్లలో కోడిపందాలు నిర్వహించేందుకు ఒప్పందం కుదుర్చుకునేందుకు ఉచ్చిలి గ్రామ శివారు ప్రాంతం గోదావరి ఏటుగట్టు దిగువున ఏర్పాట్లు చేశారు.ఈ దాడిలో కోడిపందాలకు ఏర్పాట్లు చేస్తున్న పది మందిని పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.6 వేల నగదు, 40 కోడిపుంజులను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్.రాము తెలిపారు. ఈ ప్రాంతంలో అక్రమ జూదాలు, చట్టవిరుద్ధ కార్యకలాపాలను సహించబోమని పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు.రాజకీయ ఒత్తుడులతో 40 మందిని పైనే అరెస్టు చేయవలసి ఉండగా ఇక్కడ పదిమందిపై కేసు నమోదు చేయడం గమనార్హం. పోలీసులు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం 40 కోడిపుంజులను స్వాధీనం చేసుకున్నామని తెలిపిన పోలీసులు ఒక్క కోడిపుంజు కూడా పోలీస్ స్టేషన్ కు తీసుకురాకపోవడం విశేషం.

## మందేశ్వర(శనీశ్వర) స్వామికి తైలాభిషేకములు



**కొత్తపేట, డిసెంబర్ 13, (ప్రభాతవార్త)** పురాణ ప్రసిద్ధి చెందిన శని దోష నివారణ క్షేత్రం మండల పరిధిలోని మందపల్లి గ్రామంలో వేంచేసి యున్న శ్రీ ఉమా మందేశ్వర (శనీశ్వర )స్వామి వారికి శనివారం తైలాభిషేకములు దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ అలాగే ఆలయ కార్యనిర్వాహణాధికారి దారపురెడ్డి సురేష్ బాబు ఆధ్వర్యంలో స్వామివారికి ఘనంగా నిర్వహించారు వేద పండితులు ప్రాతఃకాల పూజలు సర్వదర్శనములు తైలాభిషేకములు ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామి వారికి శనివారం ముఖ మండపం వద్ద రూ13,300 ఏకాదశరుద్రాభిషేకముల ద్వారా రూ 47,250 మహన్యాస పూర్వక తైలాభిషేకం ద్వారా రూ43,575 స్వయం హోమం ద్వారా రూ2,400 ఆయిల్ పోసే దర్శనం ద్వారా రూ 14,960 తిలధానం ద్వారా రూ 500 స్వయం జపం (దేవస్థానం ద్వారా) ద్వారారూ 8,000 స్వయం జపం ద్వారా రూ 2,500 కేశఖండన ద్వారా రూ 80 అన్నప్రసాదానికి విరాళాల ద్వారా రూ 21,012 పరోక్ష పూజల మనీ ఆర్డర్లు రూ 14,050 ద్వారా రూ 79,000 మొత్తం స్వామి వారికి రూ2,47,027 ఆదాయం వచ్చినట్లు ఈవో సురేష్ బాబు తెలిపారు తైలాభిషేకం ద్వారా రూ43,575 స్వయం హోమం ద్వారా రూ2,400 ఆయిల్ పోసే దర్శనం ద్వారా రూ 14,960 తిలధానం ద్వారా రూ 500 స్వయం జపం (దేవస్థానం ద్వారా) ద్వారా 8,000 స్వయం జపం 2,500 కేశఖండన ద్వారా రూ 80 వ్యక్తిగత రసీదుల ద్వారారూ 400 అన్నప్రసాదానికి విరాళాల ద్వారా రూ 21,012 పరోక్ష పూజల మనీ ఆర్డర్లు 14,050 ద్వారా రూ 79,000మొత్తం స్వామి వారికి రూ2,47,027 ఆదాయం వచ్చినట్లు ఈవో సురేష్ బాబు తెలిపారు

## అంగన్వాడివాడి కార్యకర్తలుకు స్మార్ట్ ఫోన్లు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ:



**జగ్గంపేట డిసెంబర్ 13(ప్రభాత వార్త )** అంగన్వాడివాడి కార్యకర్తలు స్మార్ట్ ఫోన్స్ ద్వారా మెరుగైన సర్వీసులు అందించాలి అని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు. స్థానిక షాదీ ఖానాలోజగ్గంపేట సిడిపిఓ ఎం.పూర్ణిమ ఆధ్వర్యంలో అంగన్వాడి సూపర్వైజర్, మానిటరింగ్ సిబ్బందికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా 190 స్మార్ట్ ఫోన్స్ ను శనివారం జగ్గంపేటలో అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడివాడి సిబ్బంది స్మార్ట్ ఫోన్స్ ద్వారా మేలైన సర్వీసులు అందించాలని, డిజిటలైజేషన్ కోసమే స్మార్ట్ ఫోన్స్ అందజేయడంజరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, అత్తులూరి నాగబాబు, కొత్త కొండబాబు, బుర్రి సత్తిబాబు, సూపర్వైజర్స్, అంగన్వాడి కార్యకర్తలు, పాల్గొన్నారు.

## సిఫార్సు మేరకే రసాయన ఎరువులు వాడాలి

**యు.కొత్తపల్లి, (ప్రభాతవార్త):** వ్యవసాయ శాఖ అధికారులు సిఫార్సు చేసిన మేరకే రసాయన ఎరువులు, పురుగుమందులు వాడాలని మండల వ్యవసాయ అధికారి జోగిరాజు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల రైతులు ఇప్పటికే వరి పంటకు సమాయత్తమయ్యారు. వరి పంటకు నారుమడులు సిద్ధం చేశారు. వెదజల్లు పద్ధతిలో కూడా సాగు చేస్తున్నారు. రైతులు ఏ పద్ధతిని అనుసరించిన వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన మోతాదులో మాత్రమే ఎరువులు పురుగు మందులు వినియోగించాలని కోరారు. అవసరానికి మించి అదనంగా వినియోగించిన రైతులకు అదనపు ఖర్చు మాత్రమేనని తెలియజేశారు. రైతులకు కావలసిన ఎరువులు రైతు సేవా కేంద్రాలు, పీఏసీఎస్ సహకార సంఘాలు, ప్రైవేటు డీలర్ల వద్ద కూడా తగినన్ని అందుబాటులో ఉన్నాయన్నారు.

## ఓబిసి రిజర్వేషన్ పై చంద్రబాబు దృష్టికి తీసుకు వెళతా..

### ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ



**ప్రత్తిపాడు,డిసెంబరు13(ప్రభాతవార్త)** తూర్పు కాపులకు ఓబిసి రిజర్వేషన్ కల్పించడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తానని ఎమ్మెల్యే సత్య ప్రభ అన్నారు. ఓబిసి రిజర్వేషన్ కల్పించాలంటూ రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మూది నారాయణస్వామి,టీడీపీ నాయకులు బొదిరెడ్డి గోపి ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో పెదశంకర్లపూడి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభను మర్యాదపూర్వకంగా కలిశారు. ఏలేశ్వరం మండలంలోని తూర్పు కాపులకు ఓబీసీ రిజర్వేషన్‌పై ఉన్న సమస్యలను పట్టణ తూర్పు సంఘ నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే సత్యప్రభకు వినతి పత్రాన్ని అందజేసారు.తూర్పు కాపు సంక్షేమ కమ్యూనిటీ భవనాన్ని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమస్యలపై ఎమ్మెల్యే సత్యప్రభ సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ తూర్పు కాపులకు ఓబీసీ రిజర్వేషన్ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్లడంతో పాటు రానున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చిస్తానన్నారు. అలాగే రాజ్యసభ ఎంపీ సానా సతీష్‌కు తెలియజేసి కేంద్ర పెద్దలకు ఓబీసీ రిజర్వేషన్ సమస్యపై పరిష్కారం చేయాల్సిందిగా మనవి చేయడం జరుగుతుందన్నారు. ఏలేశ్వరం పట్టణలో తూర్పుకాపు సంక్షేమ భవన నిర్మాణానికి చేపట్టే విధంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సామంతుల గోపీ, రెడ్డి నాగేశ్వరరావు, బోడకుడి సత్యనారాయణ, సామంతుల నీలాభరిరావు,కోరాడ రాము, పతివాడ రామకృష్ణ,శంఖాని బాబ్జి, కర్రోతు గాంధీ, కిలారి రామచంద్ర రావు, జొన్నాడ వీరబాబు, శిడగం బాలు, పంద్రకి శ్రీను, మామిడి లలిత, బుగత శ్రీను, తదితర తూర్పు కాపు సభ్యులు పాల్గొన్నారు.

## అపోహలు వద్దు: రవ్వా భూషణం

**కె.గంగవరం,డిసెంబర్ 13, (ప్రభాతవార్త):** గత వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉండి జిల్లాలని విడగొట్టేటప్పుడు రామచంద్రపుర,కె గంగవరం మండలాలని డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కలిపినప్పుడు నోరు మెదపలేనటువంటి ఇప్పటి ప్రతిపక్ష పార్టీ,ప్రజలను తప్పుదారి పెట్టించి, మభ్య పెట్టె కార్యక్రమం చేస్తుందని టిడిపి నాయకులు రవ్వా భూషణం అన్నారు. ఆర్డీవో,సబ్ డివిజనల్ కార్యాలయాలు యధాతథంగా ఉంటాయని మంత్రి సుభాష్ కు సీఎం నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని తెలిపారు. అలాగే టిడిపి ప్రచార కార్యదర్శి చిల్లె నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆరోజు అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కలిపింది వైసీపీ ప్రభుత్వంమే అని,ఈరోజు కాకినాడ జిల్లాలో కలపమంటుంది కూడా వైసీపీ ప్రభుత్వమే అని, ఇది విడ్డూరం అని అన్నారు. ఈ పోస్ట్ కార్డు ఉద్యమం హాస్యాస్పదంగా ఉందని వీరు పాత్రికేయులు సమావేశంలో తెలిపారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps